ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
21-7-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 172 పేజీలు: 10+4 వెల: 8.00

## 22న పార్లమెంటుకు ఆర్థిక సర్వే

5లో

## చైనాలో ఆకస్మిక వరదలు:
### వంతెన కూలి 11మంది మృతి

# రేపటి నుంచి అసెంబ్లీ




### మూడు శ్వేతపత్రాలు విడుదల

**విజయవాడ,జూలై20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 22 సోమవారం నుంచి జరుగుతాయి. ఈ సమావేశాలు అయిదు రోజులపాటు జరుగుతాయి.ఆ మేరకు ఇటీవల సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు. సమావేశాల సన్నాహాలపై ఇప్పటికే శాసనసభా స్పీకరు అయ్యన్నపాత్రుడు,మండలి చైర్మన్ మోషేన్‌రాజు మీడియాకు స్పష్టతను ఇచ్చారు. ఈ నేపథ్యంలో సమావేశాల నిర్వహణపై ఏపీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సూర్యదేవర ప్రసన్నకుమార్ పలు విషయాలు ఈ రోజు వెల్లడించారు.తొలి రోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ప్రసంగించే అవకాశం ఉంది. ఇక రాష్ట్ర పరిస్థితులపై ఏడు శ్వేత పత్రాలు విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.వీటిలో నాలుగింటిని సీఎం చంద్రబాబు ఇప్పటికే విడుదల చేసారు. మిగిలిన మూడింటిలో >>2

# తెగిన రోడ్లు..కూలిన ఇళ్లు



ఏజెన్సీలో కొట్టుకొని పోయిన ఎన్.హెచ్.326



ఏజెన్సీలో జాతీయ రహదారిపై మునిగిపోయిన వంతెన

## రాష్ట్రమంతా వర్షబీభత్సం

### చింతూరు- కల్లేరు గ్రామాల నడుమ తెగిన 316వ జాతీయరహదారి

- ఎపి, ఒడిశా నడుమ రాకపోకలు బంద్
- ధవళేశ్వరం వద్ద పెరుగుతున్న వరద
- ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ఉధృతి
- ఉత్తర, కోస్తాంధ్రలో స్తంభించిన రవాణా

**విజయవాడ,జూలై20,ప్రభాతవార్తప్రతినిధి:**బంగాళా ఖాతంలో వాయుగుండం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు పలు జిల్లాల్లో భయానక,బీభత్స పరిస్థితులను సృష్టిస్తున్నాయి.ప్రస్తుతం వాయుగుండం పూరీ తీరానికి 40 కిలో మీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది.గోపాల్‌పూర్‌కు ఈశాన్యంగా 70 కిలో మీటరు దూరంలో ఉంది.ఒడిశా నుంచి చిలక సరస్సు దగ్గరగా ఉన్న వాయుగుండం గంటకు మూడు కిలో మీటర్ల వేగంతో కదులుతుంది. వాయవ్యంగా కొనసాగుతూ ఒడిశా- చత్తీస్‌గడ్ మధ్య తీరం దాటే అవకాశం ఉంది. దీని ప్రభావంతో వాతావరణ శాఖ చెప్పినట్లుగా ఉత్తర కోస్తాంధ్ర,ఒడిశా తీర ప్రాంతాల్లోని జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్నాయి.ఉత్తరాంధ్ర,కోస్తాంధ్ర ప్రాంతాల్లో భారీ వానలకు రోడ్లు తెగిపోయి రవాణా వ్యవస్థ స్తంభించింది.ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగుతున్న నేపథ్యంలో గోదావరి ఉపనది శబరి వరద నీరు పోటెత్తింది.,భారీ వరద ప్రవాహంతో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని చింతూరు- కల్లేరు గ్రామాల మధ్య గండిపడి 316వ నెంబరు జాతీయ రహదారి కోతకు గురైంది.దీంతో ఎపీ- ఒడిశా రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోవేలాది ఎకరాల పంట భూములు నీట మునిగాయి.,చెట్లు,విద్యుత్తు స్తంభాలు నెలకు ఒరిగాయి.పలు గ్రామాలో కాల్వలు కట్టలు తెంచుకుని ప్రవహి స్తున్నాయి. చెరువులు అలుగుబారి పంట చేలు నీట మునిగాయి. లోతట్టునున్న గ్రామాలకు,గ్రామాలు నీటి మునిగాయి.వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు రెవెన్యూ.ప్రకృత్తి విపత్తులు నిర్వాహణ యంత్రాంగం సహాయక చర్యలు ప్రారంభించారు.జిల్లాల్లో ఏర్పాటు చేసిన కంట్రోలు రూమ్‌ల ద్వారా వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.సీఎం చంద్రబాబు, హోం, వ్యవసాయం. విద్యుత్తుశాఖల మంత్రులు వంగలపూడి అనిత, కింజరపు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్ ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నారు.తూర్పుగోదావరిజిల్లాలోని గండిపోచమ్మ వరద >>2

# కేంద్రం నుంచి పోలవరం నిధులు తెండి



### ఎపి అభివృద్ధే అజెండాగా కేంద్రంతో చర్చలు జరపాలి
### పోలీసులు రాజీపడక్కరలేదు.. లా అండ్ ఆర్డర్ నాకు ముఖ్యం
### టిడిపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ.జూలై20,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణం పూర్తికి అవసరమైన నిధుల విడుదలకు కేంద్రాన్ని ఒప్పించే దిశలో ఏపీ పార్లమెంటు సభ్యులంతా కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.ఏపీ అభివృద్దే ప్రధాన అజెండాగా ఎంపీలు,మన రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు పోటీపడి పని చేయాలన్నారు. శనివారం సీఎం చంద్రబాబు కార్యాలయంలో ఆయన అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. అందుబాటులో ఉన్న ఎంపీలు, రాష్ట్రమంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వారికి మంత్రుల నుంచి వివిధశాఖలకు చెందిన సమాచారాన్ని తీసుకుని కేంద్రంతో సంప్రదింపులు జరపాలని సీఎం చంద్రబాబు సూచించారు.అవసరతను బట్టి రాష్ట్ర మంత్రులను వెంటపెట్టుకుని ఆయా శాఖలకు చెందిన కేంద్రమంత్రులను కలవాలని ఆదేశించారు. అమరావతి,పోలవ ప్రాజెక్టులకు రావాల్సిన నిధులపై బేటీలో చంద్రబాబుకీలకంగా ప్రస్తావించారు.ఏపీ అంటేనే అమరావతి,పోలవరం అన్న దిశలో మనం >>2

## ఒకేసారి 62 మంది ఐఎఎస్‌ల బదలీ

2లో

## కట్టతెంచుకొన్న పెదవాగు కొట్టుకుపోయిన జీవితాలు

7లో




శనివారం విజయవాడలో జోరు వానదృశ్యం


శనివారం విశాఖ జిల్లాలో కూలిన ఇళ్లు


శనివారం విశాఖ నగరంలో రోడ్లన్నీ జలమయం

# తెగిన రోడ్లు..కూలిన ఇళ్లు

>> ప్రవాహం ఉధృతంగా ఉంది.అమ్మవారి ఆలయం గోపురం వరకు వరద నీలరు చేరింది.అమ్మవారి ఆలయం వద్ద ఇళ్ళు పూర్తిగా నీట మునిగిపోయాయి.వరద పెరుగుతున్న నేపథ్యంలో అమ్మవారి దర్శనాలు నిలిపివేశారు.ఈ ఆలయ ప్రాంతం నుంచి పాపికొండలు విహారయాత్ర నిలిపివేసింది. రాజమహేంద్రవరం వద్ద గోదావరిలో వరద ప్రవాహం నిలకడగా ఉంది.ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద 7.8 అడుగుల నీటి మట్టం కొనసాగుతుంది.సముద్రంలోకి 3.09 లక్షల కూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు.తూర్పు,మధ్య, పశ్చిమ డెల్టా కాల్వలకు 1800ల కూసెక్కుల నీటిఇ విడుదల చేస్తున్నారు.ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి.ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు ప్రకాశం బ్యారేజ్‌కు భారీగా వరద పోటెత్తింది. బ్యారేజ్ నుంచి కాల్వల ద్వారా 3వేల కూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. పులిచింతలకు ప్రాజెక్టుకు క్రమంగా వరద పెరుగుతుంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 175 అడుగులుగా ఉంది.ఇప్పటికే 100 అడుగులకు పైగా నీటి మట్టం చేరింది.అనకాపల్లి జిల్లాలో కల్యాణపులోవ రిజర్వాయర్ నీటి మట్టం గరిష్ట స్థాయికి చేరింది. దింతో రెండు గేట్లు ఎత్తివేసి,నీటిని దిగువకు విడుదల చేశారు.లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు.తాండవ జలాశయం ప్రస్తుత నీటి మట్టం 365 అడుగులుగా ఉంది.,తాడిగిరి వంతెనపై నుంచి ప్రమాదకరమైన స్థితిలో వరద ప్రవహిస్తోంది.దాంతో వంతెనపై నుంచి రాకపోకలు లేకుండా పోయాయి,10గ్రామాలకు రవాణా సౌకర్యం లేకుండా పోయింది,భారీ వనాలకు అనకాపల్లిజిల్లా ప్రాంతాల్లో ఆకుమడులు కొట్టుకుని పోయాయి,ఈ పరిస్థితితో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.విజయనగరం,శ్రీకాకుళం జిల్లాల్లో వాన ప్రభావంతో పంట చేలకు తీరని ఇబ్బంది.పలు ప్రాంతాల్లో గడ్డలు పొంగి ప్రవహిస్తున్నాయి.,వ్యవసాయ శాఖా మంత్రి వర్షాలపై జిల్లా కలెక్టర్లు స్వప్నిల్ దినకర్‌తో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.సహాయక చర్యలకు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని వినియోగించు కోవాలని మంత్రి ఆదేశించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం రామరాజు పాలెం వద్ద వంతెనపై వరద ప్రవహిస్తోంది.కేడీపేట- చింతపల్లి మధ్య ఈ పరిస్థితి కారణంగా వాహనాల రాకపోకలు నిలిపోయాయి.రామవోమ్మంగి మండలం ఎర్రంపాడు వద్ద వరద ఉధృతి పెరిగింది. పట్టిగెడ్డ జలాశయం పోర్లు కాలువ ఉధృతంగా ప్రవహిస్తుంది.గుంటూరు,ప్రకాశం, ఏలూరు, విశాఖ, విజయవాడ నగరాలపై వర్షం ప్రభావం తీవ్రంగానే ఉంది. విశాఖ నగరంపై వర్షం ప్రభావం జనజీవనాన్ని అతాకుతలం చేసింది. విజయవాడ నగరంలో ఎడతెరిపిలేని వానలకు జనజీవనం స్తంభించింది.

రాష్ట్రంలో భారీగా వరి,శనగ,వేరుశనగ,మిర్చి,పత్తి చేలకు భారీ నష్టం వాటిల్లింది.అరటి తదితర ఉద్యానవంటలు అనుహ్య నష్టం వాటిల్లింది.కూరగాయల పంటలు భారీగా దెబ్బతిన్నాయి.

# ఏజెన్సీలో వారంరోజులుగా కుండపోత

## గోదావరి-శబరి నదులకు వరదపోటు

### జలదిగ్భంధంలో ముంపు మండలాల రహదారులు

**చింతూరు జూలై 20 ప్రభాతవార్త:** తుపాను ప్రభావంతో ఏజెన్సీలో గత వారం రోజులుగా వానలు దంచికొడుతున్నాయి.దాంతో గోదావరి-శబరి నదుల్లో వరద పోటెత్తింది.భారీ వర్షాలతో ఏపీ-ఒరిస్సాలను కలిపే జాతీయ రహదారి (యన్.హెచ్) 326పై ఉన్న కల్వర్టు కొట్టుకొనిపోయి ,రోడ్డు కోతకు గురైంది. దాంతో రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.భారీ వర్షాలతో వాగులు,వంకలు ఉప్పొంగి ముంపు మండలాలను కలిపే రహదారులు అన్ని నీటమునిగాయి.దాంతో వందలాది గ్రామాలకు రహదారి సౌకర్యం లేకుండా పోయింది.చింతూరు నుండి వి.ఆర్.పురం రహదారిలో చీకటివాగు వరదతో రోడ్డు మునిగిపోయింది.సోకిలేరు ఉగ్రరూపంతో వంతెన మునిగిపోయింది. ఆత్రేకళ్ళవాగు ఉద్ధృతికి వరద ఉరకలేస్తుంది.రామవరం కాలువ పొంగి ప్రవహిస్తుంది.అనవరం వాగు భయపెడుతుంది.ఇలా చింతూరు నుండి వి.ఆర్.పురంకు ఉన్న 34 కిలోమీటర్ల మధ్యలో అన్ని చోట్ల రహదారులు నీట మునిగాయి.దాంతో వందలాది గ్రామాలకు రహదారి సౌకర్యం లేకుండా పోయింది.ఇక చింతూరు నుండి ఒరిస్సాను కలిపే జాతీయ రహదారి యన్.హెచ్. 326 ఇప్పటికే నీట మునిగింది.ఈ రహదారిపై కుయుగూరు వద్ద ఉన్న వంతెన నీట మునిగిపోయింది.2006లో ఈ వంతెన పై నుండి వరదనీరు సుమారు 12అడుగులు పారగా అది 2022కు 20 అడుగులు దాటింది.ఇప్పుడు ఇక్కడో మరో కొత్త వంతెన మంజూరైంది.డిపిఆర్‌లో ఈ పాత సర్వేలను పరిగణలోకి తీసుకున్నారో లేదో తెలియదుకాని.వనోస్తె వరదొస్తె వరదొస్తె.వరదొస్తె వంతెన మునుగుతాది అనేలా డిపిఆర్ అంచనావేశారో వేచి చూడాలి.ఇక కుయుగూరు-కల్లేరు మధ్య అధికారుల అవగాహన రాహిత్యంతో,గతంలో రహదారి నిర్మించినప్పుడు ఉన్న చిన్న వంతెన(దీనిని సరిహద్దు వంతెన అంటారు) రహదారి నిర్మాణం పేరుతో కల్వర్టుగా మార్చివేశారు.దాంతో కుంభ వృష్టికి వరదనీరు రోడ్డు ప్రక్కనే నిలిచిపోయి తన బలాన్ని కూడగట్టి రోడ్డును ఎత్తివేసేసింది.దాంతో రోడ్డు కోతకు గురై కొట్టుకొని పోయింది.కొత్త రోడ్డు సైతం కొన్ని మీటర్ల పొడవు కొట్టుకొని పోయింది.రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.ఇది తాజా పరిస్థితి కాగా శబరి,గోదావరి ఎగువ ప్రాంతాల్లో సైతం భారీ వర్షాలు దంచికొడుతుండటంతో భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం సాయంత్రానికి 40అడుగులకు చేరవచ్చని అంచనా,శబరి నది నీటి మట్టం సైతం క్రమ క్రమంగా పెరు గు తుంది.తాజాగా వాతావరణశాఖ ఆదివారం సాయంత్రం వరకు తెలం గాణాలోని ఆసిఫాబాద్,మంచిర్యాల, జగిత్యాల,భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం,మహబూబాబాద్ ,హన్మకొండ జిల్లలకు ఇప్పటికే ఆరెంజ్ అలర్ట్ జారిచేసింది.ఇదే విధంగా ఒరిస్సా,ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్ ,మహా రాష్ట్రలకు సైతం భారీ వర్ష సూచన ఉన్నట్లు సూచించారు.వీటి ప్రభావంతో మరింత వరద ఉదృతి పెరిగే పరిస్థితి ఉంది.అధికారులు సైతం కంట్రోల్ రూములు ఏర్పాటుచేసుకోని ఎటవంటి విపత్తు ఎదురైనా ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలకు శ్రీకారం చుడుతున్నారు.ఇది తాజా పరిస్థితి.ప్రస్తు తానికి ముంపు మండలాలకు వరద ముంపు లేకున్నా ఈ వర్షాలు ఇలానే కొనసాగితె మళ్ళి 2022 పరిస్థితి పునరావృతం అవుతుందేమో అనే భయం మాత్రం ముంపు మండలాల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండాచేస్తుంది.

# ఒకే సారి 62 మంది ఐఎఎస్‌ల బదలీ

**విజయవాడ,జూలై20,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో భారీగా ఐఎఎస్ అధికారులు బదిలీ అయ్యారు. 62మంది ఐఎఎస్‌లను బదిలీ చేసారు.ఈ మేరకు శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇంత పెద్ద ఎత్తున ఒకే సారి బదిలీ చేయడం ఇదే మొదటి సారి. ఈ 62మందిలో అత్యధికులకు జాయింట్ కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లుగా నియమించారు. పరిపాలన సౌలభ్యం కోసం ఈ అధికారులందరిని సీఎం చంద్రబాబు పర్యవేక్షణలో అధికారులు తీవ్ర కసరత్తు అనంతరం బదిలీ చేసి పోస్టింగులు ఇచ్చారం టున్నారు. సీహెచ్ శ్రీధర్‌ను మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్(మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ అదనపు బాధ్యతలు), ఎంవీ శేషగిరి రావు స్టాంపులు,రిజిస్ట్రేషన్లు శాఖ ఐజీ కమిషనర్‌గా, రేఖారాణికి హ్యాండ్‌లూమ్స్ టెక్స్‌టైల్స్‌శాఖ కమిషనర్‌గా, మల్లిఖార్జునకు బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్(బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు) నియమించారు.వేమూరి హరికిరణ్‌ను ప్రజారోగ్యం,కుటుంబసంక్షేమ శాఖ డైరెక్టర్‌గా, ప్రసన్న వెంకటేష్‌ను సాంఘిక ,సంక్షేమశాఖ కార్యదర్శిగా, శ్రీకేష్ బాలాజీరావును భూసర్వే సెటిల్‌మెంట్లు సంచాలకునిగా, గిరిజాపం పౌరసరఫరాల కార్పొరేషన్ ఎండీగా, నారాయణ్ భరత్‌గుప్తా తిరుపతి మున్సిపల్ కమిషనర్‌గా, గుంటూరు మున్సిపల్ కమిషనర్‌గా .ఎం.వేణుగోపాల్‌రెడ్డిని మహిళా శిశుసంక్షేమశాఖ సంచాలకునిగా,నిషాంత్‌కుమార్‌ను ఎక్సైజ్‌శాఖ ప్రొహిబిషన్ సంచాలకునిగా,. నిషా సూరజ్ ధనుంజయ్‌ను పల్నాడు జేసీగా, జేసీ కిశోర్‌కుమార్‌ను క్లీన్ కృష్ణా,గోదావరి కెనాల్ మిషన్ ఎండీగా,రామసుందర్‌రెడ్డిని ఆరీఅండ్ఆర్ కమిషనర్‌గా నియమించారు.శ్రీధర్ చేకూరిని ట్రాన్స్‌కో జాయింట్ ఎండీగా, విజయసునీతను వ్యవసాయ,మార్కెటింగ్ శాఖ సంచాలకునిగా,సంపత్ కుమార్‌ను విశాఖ మున్సిపల్ కమిషనర్‌గా, ధాన్యచంద్రను విజయవాడ మున్సిపల్ కమిషనర్‌గా, కేతన్ గార్గ్‌ను రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్‌గా,అమిలినేని భార్గవతేజను గుంటూరు జిల్లా జేసీగా, హిమన్షు కోహ్లీని తూర్పుగోదావరి జేసీగా, నిశాంతిని కోనసీమ జిల్లా జేసీగా, ఎస్.తేజ్‌భరత్‌ను కడప మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు. సెకండరీ హెల్త్ డైరెక్టర్ సిరిని,సీఆర్డీఏ కమీషనర్‌గా రమా సుందర్‌రెడ్డిని,స్కిల్ డెవలప్‌మెంట్ ఎండీ గుమ్మల గణేష్‌కుమార్‌ను,జీవీఎస్ కమీషనర్‌గా సంపత్‌కుమార్‌ను నియమించారు.

# రేపటి నుంచి అసెంబ్లీ

>> ఆర్థిక, శాంతి భద్రతలు,రెవెన్యూ అంశాలకకు సంబంధించిన వైట్ పేపర్స్ ఉన్నాయి.వీటిని అసెంబ్లీలో ప్రతి పక్షాల ఎదుటనే చర్చించాలనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు ఆ దిశలో మొగ్గ చూపారు.కాబట్టి మూడు శ్వేత పత్రాలు అసెంబ్లీలో ప్రవేశపెడతారు.ఆ దిశలో తీర్మానం చేస్తారు.ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెడతారు, శాంతి భద్రతలపై పరిస్థితిపై చర్చిస్తారు.శాసనసభకు 11మంది వైకాంగ్రెస్‌పార్టీ సభ్యులు హజరయ్యే అవకాశం ఉంది.ఆ పార్టీ శాసనసభలో ప్రతిపక్ష హోదాను ఈ సభలో అడిగే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ అంశంపై ఆ పార్టీ నాయకుడు వైఎస్ జగన్ స్పీకరు అచ్చెన్నాయుడికి లేఖ రాసారు.ఈ అంశంపై నిర్ణయం జరగలేదు.అయితే శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ ఇప్పటికే వైకాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా రాదని స్పష్టం చేసారు.వైకాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడరు షిప్పుకే పరిమితం కావాల్సి ఉందని తెలిపారు.ఇక ఈ నెల 22వ తేది ఉదయం 10గంటలకు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతాయి.శాసనసభలో టీడీపీ,జనసేన,బిజెపి కూటమికి 164 స్థానాలు, వైకాంగ్రెస్‌పార్టీకి 11 స్థానాలు ఉన్నాయి.

# విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి గొట్టిపాటి

**విజయవాడ,జూలై20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భారీ వర్షాలు,వరదల ప్రభావం ఉన్న జిల్లాల్లో విద్యుత్తు శాఖాధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఏపీ ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదేశించారు.ఆయన తన కార్యాలయం నుంచి ఏపీఈపీడీసీఎల్ అధికారులతో శనివారం వరదలు,భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్తు సరఫరా పరిస్థితులపై ఏపీఈపీడీసీఎల్ అధికారులతో వర్చువల్‌గా సమీక్షను నిర్వహించారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వర్ష ప్రభావిత జిల్లాల అధికారులతో మంత్రి గొట్టిపాటి ప్రత్యేకంగా మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు.విద్యుత్తు సరఫరా, ఇతర సమస్యల పరిష్కారానికి సమాయత్తం కావాలని సూచించారు. విద్యుత్తు స్తంభాలు,వృక్షాలు నేలకోరిగిన చోట వెంటనే సహాయకచర్యలు ఉండాలన్నారు.

# అట్టడుగు వ్యక్తి జీవితాన్ని మార్చేట్లుగా ప్రభుత్వ విజన్: సిఎం చంద్రబాబు

**విజయవాడ, జూలై20,ప్రభాతవార్తప్రతినిధి:** పేదరికం లేని సమాజం,జనాభా సమతుల్యతపై కసరత్తు చేసి ప్రణాళికలు రూపొందిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు.అన్ని రంగాల్లో కృతిమమేధ(ఎఐ)నిను అనుసంధాం చేసామన్నారు.రాష్ట్రంలో ఏఐ విశ్వవిద్యాలయం ఏర్పాటుపై ఆలోచన చేస్తున్నామన్నారు.వ్యవసాయరంగంలో కొత్త ఆవిష్కరణలు తీసుకొస్తామన్నారు, అట్టడగు స్థాయి వ్యక్తి జీవితాన్ని మార్చే విధంగా ప్రభుత్వ దార్శినిక ఉండాలన్నారు.మంచి విజన్ ఉండటంతో పాటు ప్రణాళికయుతంగా కార్యచరణ ఉండాలన్నారు.వృద్ధి రేటును 15శాతం సాధించడం తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు గ్రోత్‌రేటు సాధిస్తే తలసరి ఆదాయం పెరుగుతుంది,పేదల జీవనం మెరుగవుతుందన్నారు.సంపద సృష్టి పాలసీ 2047 విజన్ డాక్యుమెంట్ ఉండాలన్నారు. వికసిత ఆంధ్రప్రదేశ్-2947 కోసం విజన్ డాక్యుమెంటర రూపకల్పనను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.ఈ క్రమంలో సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం.సంస్థ ప్రతినిధు లు కలిసారు.ఈ విషయాన్ని ఆయన ఎక్స్(పూర్వపు ట్విటరు)వేదిక వెల్లడించారు. వికసిత భారత్-2027 ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లుగానే వికసిత ఆంధ్రప్రదేశ్-2047కు విజన్ డాక్యుమెంట్ తయారు చేయడంపై నీతి ఆయోగ్ బృందంతో చంద్రబాబు చర్చించారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చేట్టాల్సిన కార్యక్రమాలు,ప్రాజెక్టులపై సమావేశంలో ప్రస్తావించారు.రాష్ట్ర స్థాయి నుంచి మండల,కుటుంబస్థాయిల వరకు అభివృద్ధి స్పష్టంగా ఉండాలన్నారు.కీలక ఆదాయ వనరులు వ్యవసాయం,ఉద్యానం, విద్యుత్తురంగాల్లో భవిష్యత్తులో అనుహ్యం మార్పులుండాలన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు తన గత అనుభవాలు, నిర్ణయాలు,వాటి ఫలితాలు, భవిష్యత్తు ఆలోచనలను నీతి ఆయోగ్‌తో పంచుకున్నారు.దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించేందుకు ప్రత్యేకమైన ప్రణాళికతో ఏపీ పనిచేస్తోందని అన్నారు.

సంపద సృష్టికి దోహదపడే పాలసీలను వినియోగించుకో వాలన్నారు.మానవ వనరుల సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఐఐటి, ఐఐఎం,ఐఎస్‌బీ వంటి సంస్థలు,మేధావులు, ఇతర నిపుణులతో చర్చించి డాక్యుమెంట్ రూపొందించాలన్నారు, దేశంలో ఒక శక్తివంతమైన రాష్ట్రంగా ఏపీ ఎదగాలన్నారు.

ఈ సమా వేశంలో మంత్రులు నారా లోకేష్,పయ్యావుల కేశవ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కేంద్రం నుంచి పోలవరం నిధులు తెండి

>> అడుగులు ముందుకు వేస్తున్నాం,ఈ రెండు బృహత్తర పథకాలను మనం అన్ని అడ్డంకులను తొలిగించుకుని పూర్తి చేసుకోవాలన్నారు. అమరావతి, పోలవరం,జలజీవన్ మిషన్ వంటి పథకాలకు మనం కేంద్రం నుంచి నిధులు రాబట్టాలి. విభజన చట్టంలోని హామీలు అమలయ్యేవిధంగా చూడాలన్నారు.విభజన చట్టంలోని షెడ్యూల్ 9,10లో ఉన్న ఆస్తుల పంపకాన్ని పూర్తి చేయాలి, ఇప్పటికే ఈ విషయం గురించి తెలంగాణ ప్రభుత్వంతో చర్చలు చేపట్టామన్నారు. పెట్రోలియం విశ్వవిద్యాలయాన్ని విశాఖలో ఏర్పాటు చేయాలన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో తప్పుడు ప్రచారాలకు చెక్‌పెట్టాలన్నారు. రాజధానితో పాటు వెనుక బడిన జిలల్లాకు నిధులు తీసుకుని రావాలన్నారు.విశాఖ రైల్వే జోన్‌కు అవసరమైన భూకేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.నేషనల్ హైవేస్‌పైనా అమరావతి- అనంతపురం,రాజధాని ఔటర్‌రింగ్ రోడ్డు ప్రాజె క్టులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇందుకు ఎంపీలంతా తమ వంతు కృషిగా కేంద్ర సహకారం మనకు అందే విధంగా కృషి చేయాలన్నారు. కొత్తవలసలోనే గిరిజన విశ్వవిద్యాల యం ఏర్పాటవుతుందన్నారు.క్రిమినల్ రాజకీయా లను సహించమని ప్రజలకు మాట ఇచ్చామన్నారు. నేరాలు చేసిన వారిని తప్పించేందుకు మనం లేం,వ్యక్తిగత అంశాలకు రాజకీయాలను ఆపాదించడం సరికాదు, జగన్‌ది నకిలీ రాజకీయం. పోలీసులు లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీపడనవసరం లేదు.ఢిల్లీలో జగన్ ధర్నా చేస్తే మనకెంటీ,ఇందువలన ఎవ్వరికి ఇబ్బందిలేదు.మీరు జగన్ గురించి,అతని పార్టీ గురించి ఆలోచించాల్సిన పనేలేదని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.జగన్ గురించి ఒక్క క్షణం కుడా ఆలోచించకండి,ఆ సమయాన్ని రాష్ట్రాభివృద్ధి కోసం వెచ్చించాలని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానిం చారు. ఇందుకు ఒక మంత్రి సీఎం చంద్రబాబును సమర్ధిస్తూ మాట్లాడారంటున్నారు. మళ్ళీ చెబుతున్నా, మహిళలపై అఘాయిత్యాల విష యంలో తీసుకునే చర్యలు చూసి,.నేరం చేయా లంటేనే భయపడాలన్నారు.మరో విషయం స్పష్టంగా చెబుతున్నా,


టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చంద్రబాబు, వేదికపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా, పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు

చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారికి కఠిన చర్యలు తప్పవు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కేంద్రానికి వివరించండి.వీలైనంత వరకు మనకు రావాల్సిన నిధులను తీసుకుని రండి.ప్రతి అంశాన్ని మన ఎంపీలే కాకుండా రాష్ట్రంలో మన కూటమి పక్ష సభ్యులతో సమన్వయ పర్చుకుంటూ ముందుకు వెళ్ళాలని సీఎం చంద్రబాబు సూచిం చారు. ఎంపీలు కేశినేని శివనాథ్,లావు కృష్ణదేవరా యలు తదితరులు వైకాంగ్రెస్ పార్టీ హయంలో టీడీపీ కార్యకర్తలపై దారుణమైన దాడులు జరిగాయని,వాటిని ఢిల్లీ తాము వివరి స్తామని ముఖ్యమంత్రికి తెలిపారు.జగన్ ఎటువంటి కుట్రపూరిత వైఖరిని ప్రదర్శించినా,అతని వాస్తవ రూపాన్ని ఢిల్లీ పెద్దలకు వివరిస్తామని తెలిపారు.పార్లమెంటరీ పార్టీ సమావేశంలో సీఎం చంద్ర బాబుతో పాటు టీడీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు,ఏపీ టీడీపీ అధ్య క్షుడు పల్లా రాజేశ్వరరావు వేదికపై ఉన్నారు.మరో వైపు జనసేన అధినేత,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు తమ పార్టీకి చెందిన ఎంపీలకు పార్లమెంటులో రాష్ట్రాభివృద్ధి దిశలోనే వాణి విన్పించాలని సూచించారంటున్నారు. కూటమి సభ్యులతో సమన్వయంగా ఉంటూ రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ఇతర ప్రాజెక్టుల విషయంలో కేంద్రంతో సంప్రదిం పులు జరపాలని సూచించినట్లు సమాచారం,

## వారం - వర్జ్యం

తేది : 21-07-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
పౌర్ణమి మ.3.47
ఉత్తరాషాఢ రా.12.13
వర్జ్యం ఉ.9.16-10.46, 2) రా.3.55-5.24
దు.సా.5.04-5.56
శుభసమయం : ఉ.6.00-7.00
సా.6.50-7.40
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** కొత్త విషయాలు తెలుస్తాయి. మీలోని ప్రతిభా పాటవాలు వెలుగులోకి వస్తాయి.

**వృషభం :** నూతన వ్యక్తుల పరిచయాలు పెరుగుతాయి. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**మిథునం:** పనులు నిదానంగా సాగుతాయి. గృహనిర్మాణ ఆలోచనలు కలిసిరావు.

**కర్కాటకం :** పనుల్లో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

**సింహం:** పనుల్లో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు.ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు.

**కన్య :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**తుల :** నూతన ఉద్యోగ ప్రాప్తి కలుగుతుంది. సంఘంలో గౌరవం పొందుతారు.

**వృశ్చికం:** రుణాలు తీరి ఊరట చెందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**ధనుస్సు:** చేపట్టిన పనులు ముందుకు సాగవు. ఇంటి బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**మకరం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. విద్య, ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

**కుంభం:** సన్నిహితులను కలిసి ఆనందంగా గడుపుతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**మీనం:** శ్రమకు తగిన ఫలితం. పనులు సాఫీగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## THE GOVERNMENT OF BODOLAND
Results of 20/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 881890
2nd Prize Rs.7000/- 77859
3rd Prize Rs.3500/-
26635 37377 54393 59110 60761
67296 71605 82497 84990 99796
4th Prize Rs.200/-
1379 3001 4766 5066 5120
6043 6208 7856 7909 8803
5th Prize Rs.100/-
0311 1766 2133 2693 3240
4441 6627 7096 7523 8220
6th Prize Rs.50/-
0003 1608 2678 4492 6955 8477
0146 1686 2732 4519 6972 8508
0548 1714 2900 4765 7072 8518
0681 1724 2903 4966 7094 8539
0905 1886 3118 5138 7175 9020
0922 1912 3147 5419 7320 9183
0931 1961 3173 5685 7341 9241
0982 2030 3261 5835 7482 9262
1055 2140 3478 6074 7520 9421
1114 2166 3661 6111 7647 9457
1218 2343 3836 6127 7793 9495
1298 2346 3962 6203 7819 9573
1471 2424 4144 6278 7967 9625
1477 2432 4251 6543 8016 9815
1498 2440 4420 6742 8166 9937
1528 2578 4426 6793 8176
1551 2610 4480 6884 8203

KUIL SERIES Dr No:3
1st Prize Rs.100000/- 540551
2nd Prize Rs.7000/- 37735
3rd Prize Rs.3500/-
16064 17830 23312 40930 45582
51834 52861 62687 90538 93443
4th Prize Rs.200/-
2699 3253 3410 4259 5500
5803 6614 8199 9380 9833
5th Prize Rs.100/-
0523 0955 1906 2891 3621
5010 7109 7317 7995 9624
6th Prize Rs.50/-
0026 1762 3399 5204 7341 8790
0058 1806 3552 5410 7362 8849
0078 1822 3659 5432 7605 8910
0336 1872 4037 5489 7805 8915
0448 1882 4049 5532 7814 9032
0456 1923 4150 5537 7958 9124
0503 2081 4330 5709 7977 9158
0509 2370 4421 5713 7985 9201
0694 2710 4735 5868 8003 9363
0744 2785 4765 5875 8028 9426
1008 2881 4839 6121 8198 9461
1296 2917 4888 6182 8214 9597
1436 3023 4940 6224 8312 9621
1466 3074 5003 6643 8366 9749
1520 3127 5124 6661 8416 9848
1558 3272 5159 6726 8548
1660 3382 5198 6992 8660

ROSA SERIES Dr No:3
1st Prize Rs.100000/- 527333
2nd Prize Rs.7000/- 80419
3rd Prize Rs.3500/-
08366 15246 15693 17078 32427
40593 48419 48533 51742 60885
4th Prize Rs.200/-
0305 1120 1294 1326 2672
3926 4374 6744 8628 9899
5th Prize Rs.100/-
0220 0800 1880 2648 2986
4136 4232 6870 7635 8323
6th Prize Rs.50/-
0008 1914 3348 4898 6595 7891
0062 2072 3409 5098 6600 7977
0120 2123 3468 5125 6768 8202
0227 2279 3725 5153 6783 8263
0550 2347 3776 5291 6852 8356
0559 2458 3843 5397 6866 8364
0784 2520 3895 5515 7066 8546
0883 2601 3960 5811 7134 8698
1034 2775 4075 5953 7229 8841
1171 2867 4169 6109 7348 9303
1246 2891 4210 6123 7377 9413
1263 2914 4213 6221 7451 9581
1497 2927 4294 6326 7553 9661
1553 3070 4398 6346 7566 9766
1843 3107 4496 6391 7571 9780
1863 3203 4544 6421 7655
1887 3344 4778 6555 7773

DEAR SERIES Dr No:3
1st Prize Rs.100000/- 442125
2nd Prize Rs.7000/- 31443
3rd Prize Rs.3500/-
07933 14573 16323 39744 48095
53457 55065 60997 98020 98428
4th Prize Rs.200/-
1132 1724 2795 2941 3425
4021 5017 5136 5362 9814
5th Prize Rs.100/-
1344 3080 6092 6727 7060
7864 7951 8167 9083 9502
6th Prize Rs.50/-
0231 2233 3838 5413 6838 8199
0243 2334 3869 5549 6869 8394
0333 2735 4007 5735 6938 8463
0470 2763 4216 5786 7005 8560
0541 2875 4217 5848 7079 8604
0973 2897 4350 5861 7240 8683
1265 2988 4426 5909 7247 8808
1434 2992 4478 6113 7268 8850
1679 3153 4528 6145 7364 8912
1704 3168 4537 6173 7474 8961
1708 3175 4538 6260 7678 8966
1919 3213 4649 6261 7813 9226
1939 3249 4672 6297 7935 9521
1977 3354 4948 6506 7937 9951
2081 3524 5188 6595 7946 9961
2089 3616 5195 6775 8034
2187 3703 5200 6785 8197

THANGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 397841
2nd Prize Rs.7000/- 56221
3rd Prize Rs.3500/-
06346 10231 12752 21485 64187
69866 76341 77314 84592 86754
4th Prize Rs.200/-
0839 1522 1926 2191 2905
5235 7740 8163 8846 8936
5th Prize Rs.100/-
1574 2321 5817 6411 7129
7209 7376 8026 9602 9679
6th Prize Rs.50/-
0056 1865 3030 4607 6824 8837
0185 1882 3107 4759 7056 8882
0276 1905 3161 4805 7188 8895
0299 1919 3182 4831 7189 9039
0378 1947 3254 5132 7225 9041
0382 2040 3296 5310 7367 9103
0437 2049 3316 5343 7408 9206
0565 2207 3369 5385 7433 9243
0641 2391 3395 5476 7772 9416
0701 2460 3454 5515 7794 9531
0780 2520 3643 5593 7891 9610
0820 2565 3657 5698 8063 9667
1506 2599 3668 5907 8080 9678
1583 2613 3709 6160 8172 9752
1710 2625 3752 6181 8470 9897
1748 2760 3925 6594 8475
1840 2784 3946 6653 8701

NALLANERAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 144494
2nd Prize Rs.7000/- 64559
3rd Prize Rs.3500/-
09708 13522 16626 52983 57403
73683 88751 89255 93293 96089
4th Prize Rs.200/-
0857 2194 2302 2460 4248
4770 4867 6172 7781 8618
5th Prize Rs.100/-
0214 1495 1757 2103 2330
5530 8573 8814 9729 9939
6th Prize Rs.50/-
0096 1909 3351 4834 6203 8137
0422 1957 3401 4880 6285 8188
0460 2012 3414 5016 6598 8322
0575 2242 3501 5137 6641 8698
0581 2348 3558 5209 6732 8725
0607 2514 3684 5264 6757 8763
0652 2636 3695 5266 7106 8846
0705 2662 3765 5373 7108 8908
0906 2798 3857 5563 7152 9319
1049 2913 4256 5565 7329 9444
1051 2925 4348 5693 7340 9446
1077 2987 4452 5723 7364 9674
1140 2999 4628 5782 7446 9721
1409 3028 4680 5833 7657 9754
1541 3162 4691 6030 7878 9901
1651 3211 4737 6033 7904
1906 3320 4759 6192 7960

## THE GOVERNMENT OF BODOLAND
Results of 20/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:3
1st Prize Rs.100000/- 423543
2nd Prize Rs.7000/- 52672
3rd Prize Rs.3500/-
01205 13923 35832 38218 54987
64305 67128 71031 89699 92562
4th Prize Rs.200/-
3510 4389 5062 5482 6023
6328 7353 8427 8437 8751
5th Prize Rs.100/-
0105 0626 0856 1867 1978
2256 2683 4063 4507 7431
6th Prize Rs.50/-
0049 1712 4098 5795 7280 8670
0219 1850 4169 5835 7515 8787
0291 2537 4197 5884 7643 8880
0491 2582 4334 6037 7667 9027
0702 2698 4372 6044 7696 9137
0749 2967 4404 6179 7697 9186
1101 3122 4553 6278 7891 9190
1197 3170 4598 6286 7895 9222
1254 3382 4628 6407 8047 9268
1301 3397 4886 6444 8053 9384
1419 3403 5017 6642 8076 9430
1437 3505 5020 6648 8112 9514
1475 3700 5021 6669 8287 9676
1508 3739 5344 6780 8318 9723
1588 3869 5521 6834 8445 9749
1615 4045 5525 7075 8446
1702 4082 5567 7190 8546

VISHNU SERIES Dr No:3
1st Prize Rs.100000/- 147541
2nd Prize Rs.7000/- 72276
3rd Prize Rs.3500/-
17707 21535 31518 31715 37038
37653 42377 80293 86286 98554
4th Prize Rs.200/-
0177 0220 1269 1532 3544
4021 4539 6148 6442 8624
5th Prize Rs.100/-
0464 1688 2374 3262 4371
5582 7252 8443 8563 9671
6th Prize Rs.50/-
0068 1869 3321 4720 6925 8170
0310 1980 3325 4832 7163 8264
0532 1992 3330 4922 7259 8275
0795 2030 3352 4966 7269 8936
0819 2033 3600 5256 7385 9014
0902 2081 3620 5289 7471 9102
1119 2256 3711 5592 7489 9105
1172 2290 3883 5656 7495 9107
1199 2376 3994 5705 7584 9289
1237 2538 4110 5755 7765 9472
1501 2563 4156 6018 7768 9521
1539 2757 4190 6049 7962 9689
1604 2853 4199 6076 8023 9787
1617 2882 4239 6170 8044 9825
1728 3080 4254 6365 8048 9899
1852 3083 4515 6398 8135
1855 3227 4667 6426 8159

SWARNALAXMI SERIES Dr No:3
1st Prize Rs.100000/- 546447
2nd Prize Rs.7000/- 68766
3rd Prize Rs.3500/-
13897 24808 35494 46819 57322
68100 79152 79477 81494 92231
4th Prize Rs.200/-
1079 1479 1956 3409 4727
5225 7146 7159 9664 9876
5th Prize Rs.100/-
0202 1041 1534 2216 2342
3556 3570 3690 5376 7308
6th Prize Rs.50/-
0094 1610 3567 5698 6746 8710
0132 1615 3850 5829 7000 8767
0150 1672 4045 5830 7119 8844
0211 1761 4312 5847 7160 8853
0224 1826 4313 5862 7217 8911
0306 2170 4320 5878 7384 8925
0432 2603 4348 5912 7492 9046
0531 2969 4413 5946 7551 9208
0562 3121 4508 6100 7647 9279
0719 3151 4796 6105 8218 9281
0777 3206 5061 6134 8284 9558
1241 3209 5103 6268 8304 9785
1324 3224 5348 6456 8369 9961
1375 3277 5387 6506 8411 9964
1419 3280 5498 6536 8415 9967
1514 3511 5596 6595 8469
1531 3534 5610 6731 8580

LION SERIES Dr No:3
1st Prize Rs.100000/- 745411
2nd Prize Rs.7000/- 23991
3rd Prize Rs.3500/-
12571 23429 34351 34921 45922
56420 67736 78336 89224 91914
4th Prize Rs.200/-
0053 1600 1641 2254 2363
2374 3828 7449 8248 9012
5th Prize Rs.100/-
0976 2356 3985 4277 4282
4677 5776 6988 7485 7834
6th Prize Rs.50/-
0148 2834 4476 5744 7229 8830
0275 2900 4620 5798 7261 8837
0698 3036 4670 6009 7269 8849
0774 3142 4682 6176 7314 8928
0988 3201 4796 6263 7594 8949
1061 3474 4818 6337 7662 9000
1548 3620 4893 6400 7778 9020
1559 3674 5099 6528 7824 9152
1621 3740 5130 6752 7826 9258
1670 3947 5250 6823 7963 9365
1687 4013 5262 6843 8077 9509
1714 4062 5318 7009 8623 9605
1724 4080 5390 7074 8668 9664
2049 4156 5420 7098 8697 9748
2563 4171 5504 7171 8710 9950
2629 4267 5530 7190 8788
2734 4398 5666 7208 8819

## THE GOVERNMENT OF BODOLAND
Results of 20/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:20/07/24

NAGARAJA SERIES Dr No:3
1st Prize Rs.5000/- N 917153
2nd Prize Rs.1000000/- 465725
3rd Prize Rs.7000/- 15126
4th Prize Rs.3500/-
13499 15254 22443 27717 44701
51408 66601 72999 80420 86649
5th Prize Rs.200/-
0140 0628 0983 1420 5287
6695 6891 7538 7984 9299
6th Prize Rs.100/-
0589 1398 2692 3075 3115
4809 4860 5394 9203 9953
7th Prize Rs.50/-
043 162 294 350 465
539 618 750 803 904
8st Prize Rs.100000/- 917153
9st Prize Rs. 50000/- 17153
10st Prize Rs. 30000/- 7153
11st Prize Rs. 1000/- 153
12st Prize Rs. 100/- 53
13st Prize Rs. 10/- 3

FUTURE SERIES Dr No:3
1st Prize Rs.5000/- F 741234
2nd Prize Rs.1000000/- 176520
3rd Prize Rs.7000/- 26317
4th Prize Rs.3500/-
06815 21529 42325 47577 53483
62996 71157 75784 76276 98412
5th Prize Rs.200/-
1170 1564 1782 2876 5587
5748 6715 8080 9183 9360
6th Prize Rs.100/-
0560 3788 3799 4696 5201
5205 5921 7763 9392 9449
7th Prize Rs.50/-
011 103 251 312 425
555 621 711 820 914
8st Prize Rs.100000/- 741234
9st Prize Rs. 50000/- 41234
10st Prize Rs. 30000/- 1234
11st Prize Rs. 1000/- 234
12st Prize Rs. 100/- 34
13st Prize Rs. 10/- 4



# క్షేత్రస్థాయిలో లోపాలను గుర్తించా

**- భక్తుల సమస్యల మానిటరింగ్‌కు వ్యవస్థ అవసరం**
**- మెరుగైన సౌకర్యాల కల్పనలో రాజీపడను**
**- ఆన్‌లైన్ టిక్కెట్ల జారీలో లోపాలు సరిదిద్దుతా**
**- నెలరోజుల పాలనపై టిటిడి ఇఒ శ్యామలరావు**

**తిరుమల, జులై 20 ప్రభాత వార్త ప్రతినిధి:** ఐఏఎస్ అధికారిగా ప్రభుత్వశాఖల్లో పనిచేయడం ఒక ఎత్తయితే....ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ....నిత్యం లక్షలాదిమంది భక్తుల భక్తివిశ్వాసాలు....మనోభిప్రాయాలతో కూడుకున్న తిరుమల తిరుపతి దేవస్థానమ్‌లో భక్తుల్లో భగవంతుడిని చూసేలా పనిచేయడం మరో ఎత్తని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. నెలరోజుల పాలనలో తిరుమలలో సామాన్యభక్తులకు అందుతున్న సౌకర్యాలు, సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించానని, భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో ,నాణ్యతా ప్రమాణాలతో అన్నప్రసాదాలు, స్వామివారికి నైవేద్యప్రసాదాలు తయారీలో రాజీలేని ధోరణితో పనిచేస్తున్నానని వెల్లడించారు. సామాన్యభక్తులు వెలుపల క్యూలైన్లలో నిరీక్షించే సమయంలో కనీసం తాగునీరు, పాలు, అన్నప్రసాదాలు కూడా అందని పరిస్థితి నుండి నిరంతరాయంగా భక్తులకు అందించేలా చూడటం తనకు ఆత్మతృప్తికలిగించిందన్నారు. పారిశుధ్యంపై ప్రధానంగా దృష్టి సారించానని, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లు, వెలుపల క్యూలైన్లలో పారిశుధ్యం మెరుగుపడేలా పర్యవేక్షణ జరిగిందన్నారు. ప్రభుత్వ ఉన్నతవిద్య ప్రిన్సిపల్ కార్యదర్శి నుండి జూన్ 16వతేదీ టిటిడి ఇఒగా బాధ్యతలు చేపట్టిన జె.శ్యామలరావు తననెలరోజుల పాలనపై, భక్తులకు సౌకర్యాల మెరుగుపరచడంపై శనివారం గోకులం విశ్రాంతి భవనంలోని కార్యాలయంలో మీడియాప్రతినిధులతో సుదీర్ఘంగా సమావేశమయ్యారు. ఆయన పనితీరుపై అభిప్రాయాలతో బాటు మీడియానుండి సూచనలు తీసుకున్నారు.ఇఒగా బాధ్యతలు చేపట్టిన తొలిరోజే ఆలయం వెలుపల క్యూలైన్లు తనిఖీచేసి, సామాన్యభక్తులకు అందుతున్న సౌకర్యాలు, సేవలపై ఆరా తీయడంతో లోపాలు గుర్తించానన్నారు. అంతేగాక అన్నప్రసాద భవనంలో అన్నప్రసాదాల నాణ్యత, దేవునికి సమర్పించే నైవేద్య ప్రసాదాల తయారీలో మరింత నాణ్యత తీసుకు రావడం జరిగిందన్నారు. భక్తులు ఎంతో ఇష్టంతో తీసుకెళ్ళే లడ్డూప్రసాదాల తయారీలో నెయ్యి నాణ్యత, ముడిసరుకులు నాణ్యతగా ఉండటం వాడుతున్నామన్నారు. తిరుమల పవిత్ర తను కాపాడటంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ప్రక్షాళన చేపట్టానన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో రాజీలేని పనితీరు సాగిస్తున్నానని, దళారులను గుర్తించి సాగనంపడంలో పోలీసులు, విజిలెన్స్ పనితీరు మెరుగుపరిచానని ఆత్మతృప్తి వ్యక్తం చేశారు. ఆన్‌లైన్‌లో టిక్కెట్ల జారీ వ్యవస్థలో కూడా లోపాలను గుర్తించానని, త్వరలోనే ఈ వ్యవస్థలో కూడా పారదర్శకత ఉండేలా మార్పులుచేస్తానని ఉద్ఘాటించారు. తిరుమలలో భక్తుల సమస్యలు మానిటరింగ్ చేసేందుకు ఇప్పటివరకు ఓ వ్యవస్థ లేదని, దాన్ని నూతనంగా ఏర్పాటుకు కసరత్తుచేస్తున్నానన్నారు. నిపుణుల సూచనలతో అన్నప్రసాదాల తయారీ నాణ్యతను పెంపొందించామన్నారు. ప్రతి ఏటా దాదాపు 500కోట్ల రూపాయలు విలువైన ముడిసరుకులు లడ్డూతయారీకోసం కొనుగోలుచేస్తున్నట్లు ఇఒ తెలిపారు. ఈ నాణ్యతను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా ఆహారపర్యవేక్షణ నిఫుణులతో ల్యాబ్‌ను ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. తిరుమలలో భక్తుల సౌలభ్యంకోసం నడుస్తున్న హోటళ్ళు, జనతాక్యాంటీన్లు లీజుకు ఇచ్చే విధానంలో మార్పులు తీసుకువస్తామని, జనతా,పెద్ద క్యాంటీన్లు టెండర్‌విధానంలో నూతన విధానం అమలుచేస్తామన్నారు. టిటిడి ఐటి వ్యవస్థలో లోపాలు ఉన్నాయని, అర్హత లేని వ్యక్తిని ఐటి జిఎంగా నియమించారని అసహనం వ్యక్తం చేశారు. లక్కీడిప్‌ద్వారా పదేపదే టిక్కెట్లు పొందే భక్తులను గుర్తించామని, అలాంటి వారిపై ఇక చర్యలు తీసుకుంటామన్నారు. ఐటి వ్యవస్థను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేస్తానని అన్నారు. సామాన్యభక్తులకు మరింత సౌకర్యవంతంగా దర్శనం, వసతి, అన్నప్రసాదాలు అందించేందుకు చర్యలు చేపట్టానని ఇఒ శ్యామలరావు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం నారాయణగిరి ఉద్యానవనం క్యూలైన్లలో ఆరువేలమంది భక్తులు వేచివుండేలా నూతన షెడ్లు ఏర్పాటుచేసినట్లు ఇఒ చెప్పారు. నాణ్యతా ప్రమాణాల ప్రకారం నెయ్యి, ముడిసరుకులు కొనుగోలుచేయాలని మార్కెటింగ్ విభాగం అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చానన్నారు. రానున్న రోజుల్లో తిరుమలలో మరిన్ని మార్పులు దిశగా అడుగులేస్తానని, సామాన్యభక్తులకు సంతోషకర దర్శనమ్ కల్పించేందుకు అందరి సహకారం అవసరమని ఇఒ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## భగవన్నామస్మరణతోనే ముక్తి

**- అడ్మార్‌మఠం పీఠాధిపతి విశ్వప్రియతీర్థస్వామి**

**తిరుమల,జులై 20ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు భగవంతుని నామస్మరణతోనే మోక్షం లభిస్తుందని ఉడిపి అడ్మార్‌మఠం పీఠాధిపతి విశ్వప్రియతీర్థస్వామి తెలిపారు. చాతుర్మాసదీక్షలో భాగంగా శనివారం ఉదయం ఆలయం వద్దకు చేరుకున్న విశ్వప్రియతీర్థస్వామికి టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు స్వాగతం పలికారు. విఐపి బ్రేక్ దర్శనంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు



వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## టిటిడిలో పనితీరు మెరుగుతో ప్రతి భక్తునిలో సంతోషం చూస్తున్నా

**-ప్రజలకు మరింత సేవచేసే భాగ్యం కల్పించాలని వేడుకున్నా:హోంమంత్రి అనిత**



**తిరుమల,జులై 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వస్తున్న ప్రతి భక్తుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకుని సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ఇప్పటికే తనకు పలువురు భక్తులు సౌకర్యాల మెరుగుపై ఆనందం చెందారని రాష్ట్రహోమ్‌శాఖామంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. భక్తులకు అన్నప్రసాదాలు, లడ్డూప్రసాదం నాణ్యత ఎంతో పెంపొందిందని, దర్శనమ్ కూడా సంతోషంగా చేసుకునేలా చూస్తున్నారని భక్తులు తనతో అనుభూతి పంచుకున్నారన్నారు. రాష్ట్రంలో టిడిపి కూటమిప్రభుత్వం నెలరోజుల పాలనలో తిరుమలలో పూర్తిప్రక్షాళన చేయడం సంతోషంగా ఉందన్నారు.

ఈ ప్రభుత్వం ప్రజలకు మరిన్ని మంచి పనులు చేసే శక్తిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ప్రసాదించాలని వేడుకున్నానన్నారు. శనివారం ఉదయం ఆమె హోమ్ మంత్రి హోదాలో రెండవసారి కుటుంబంతో కలసి తిరుమలకు చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల పలువురు భక్తులు ఆమెతో సౌకర్యాలపై సంతోషం వ్యక్తం చేశారు.

## స్వామివారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి :ప్రముఖులు





**తిరుమల,జులై 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు.

శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుధ, ఎంఎల్‌సి కల్యాణి, తెలంగాణా ఎమ్మెల్సీ రగోతం రెడ్డి, సినీనటుడు శ్రీకాంత్ కుటుంబంతో కలసి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సిఎం కార్యాలయంలో నలుగురు అధికారులకు శాఖల కేటాయింపు

**విజయవాడ.జూలై20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యాలయంలోని నలుగురు అధికారులకు శాఖలను ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య కార్యదర్శి రవిచంద్ర ముద్దాడకు కార్యాలయం సాధారణ పరిపాలన శాఖ,హోం,ఆర్థిక,ఎక్సైజ్,రెవెన్యూ,దేవాదాయ శాఖలు కేటాయించారు,కార్యదర్శి ఏవీ రాజమౌళికి జలవనరులు, విద్యుత్తు,గనులు, వ్యవసాయం,సీఎంఆర్ఎఫ్,ఫిర్యాదులు తదితర శాఖలు కేటాయించారు.వీరి ఆయా శాఖలను పర్యవేక్షిస్తారు, ప్రద్యుమ్నకు రవాణా,పురపాలక, పంచాయతీరాజ్, ఆర్టీజీఎస్,అటవీ,పౌరసరఫరా శాఖలు కేటాయించారు.కార్తికేయ మిశ్రాకు ఆర్థిక, ఐటీ,ఎన్ఆర్ఐ వ్యవహారాలు,సమాచార పౌరసంబంధాలు, పరిశ్రమలు,సీఎం ఢిల్లీ, విదేశీ పర్యటలన సమన్వయం విభాగాలు చూడనున్నారు. ఈ నలుగురు అధికారులు కేటాయించిన శాఖలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు.

# పేదలకు మేలు చేయడమే లక్ష్యం

**-కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్**



శనివారం గుంటూరులో మీడియాతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

**అమరావతి, జూలై 20, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని అని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఫిర్యాదుల బాక్సులు ఉండాలని, బాక్సులు ఓపెన్ కంట్రోల్ యాక్సెస్ కలెక్టర్ చేతిలో ఉండాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఆర్అండ్‌బి, రైల్వే, జిజిహెచ్ అధికారులతో శనివారం కేంద్ర మంత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గుంటూరు కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో డాక్టర్ పెమ్మసాని మాట్లాడారు. చాలా ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని ఆర్ఒబి, ఆర్‌యుబి ప్రతిపాదనలతో పాటు, పలు రైల్వేగేట్ల సమస్యలపై పెమ్మసాని సమీక్షించారు. కార్యక్రమంలో భాగంగా ఇతర విభాగాల అంశాలపై చర్చిస్తూ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో సగంలో ఆగిన భవన నిర్మాణం ఖర్చుల లెక్కలపైన అసహనం వ్యక్తం చేశారు. భవన నిర్మాణానికి ఎపి నిధులతోపాటు సేవా ట్రస్టు అందించిన యావత్ నిధులోన్ల ఖర్చుల లెక్కలు చూపాల్సిందేనని మంత్రి పెమ్మసాని స్పష్టం చేశారు. అలాగే ఆసుపత్రిలో వైద్యులు ఏఏ సమయాల్లో విధులకు హాజరవుతున్నారని అంశంపై పారదర్శకతతో వ్యవహరించాలని వివరించారు. అలాగే ప్రభుత్వాసుపత్రుల్లో వలంటీర్‌గా పనిచేస్తామని ముందుకొచ్చే వైద్యుల సేవలను కూడా ఉపయోగించుకోవాలని సూచించారు. అలాగే ఆర్‌యుబి, ఆర్వోబి ప్రతిపాదనల్లో భాగంగా ఇంకా ముందుకు సాగని మూడు అంశాలపై త్వరితగతిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు వివరించారు. నగరంలో ఇబ్బందికరంగా ఉన్న పలు ప్రధాన రహదారుల పునర్నిర్మాణాలకు, ప్యాచ్ వర్క్‌లకు సంబంధించిన అంశాలపై ఆర్అండ్‌బి అధికారులతోనూ పెమ్మసాని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మొహమ్మద్ నశీర్, బూర్ల రామాంజనేయులు, తెనాలి శ్రావణ్‌కుమార్ కలెక్టర్ నాగలక్ష్మితోపాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని పండుగలా మారుస్తాం

**- గతపాలకుల నిర్లక్ష్యంతోనే జిల్లాలో మురుగు సమస్య**
**- సాగునీటి రంగ సమస్యలపై కలెక్టర్‌తో మాట్లాడిన మంత్రి కొల్లు రవీంద్ర**



**అమరావతి, జూలై 20, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎడతెరపి లేని వర్షాల కారణంగా తలెత్తిన వరదలపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర గనులు, భూగర్భ, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అధికారులను ఆదేశించారు. ఈమేరకు జిల్లా కలెక్టర్, వైద్యాధికారులు, మునిసిపల్ సిబ్బందితో శనివారం ఫోన్‌లో మాట్లాడారు.గత పాలకుల నిర్లక్ష్యం, చేతకానితనం కారణంగానే ప్రస్తుతం జిల్లాలో వర్షాల కారణంగా ముంపు తలెత్తిందని అన్నారు. వర్షాలకు నీరు పారే అవకాశాలు లేకుండా పోయాయని తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో ఏ రోజు కూడా ప్రజల సమస్యలపై దృష్టి సారించకుండా దోచుకున్నారని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రోజు నుంచి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని అన్నారు. గట్టు బలోపేతం చేయాలని, కాలువల్లో తూడు తొలగించాలని అన్నారు. ఎంత వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. గత రెండు రోజుల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 21.4 మి.మీ వర్షపాతం నమోదైందని తెలిపారు. మరో రెండు రోజులపాటు వర్షాలుకురిసే అవకాశం ఉందని అన్నారు. ఇదే సమయంలో సాగుకు రైతులు సిద్ధమయ్యారని తెలిపారు. వారికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే ప్రకాశం బ్యారేజ్‌కి ఇన్‌ఫ్లో పెరిగిందని, గేట్లు తెరిచిన తర్వాత దిగువ ప్రాం తాల్లో ఇబ్బం దు లు రా కుండా ప్ర జలను అప్రమత్తం చేయాలని సూచించారు. అదే సమయంలో వర్షాల కారణంగా వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, అధికారులు తగు ఏర్పాటు చేయాలని మంత్రి కొల్లు రవీంద్రసూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని మురుగు కాల్వలను తక్షణమే శుభ్రం చేయాలని ఆదేశించారు. బ్లీచింగ్ చల్లి వ్యాధుల వ్యాప్తి జరగకుండా చూడాలని అన్నారు. మంచినీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాటి పరిష్కారంపై దృష్టి పెట్టాలని కలెక్టర్, మునిసిపల్ అధికారులను మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు.

# విద్యార్థులకు ఇబ్బంది కలిగితే క్షమించేది లేదు

**వ్యాధులు వ్యాపించకుండా మెరుగైన చర్యలు తీసుకోవాలి**

**బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**సచివాలయం. జూలై 20. ప్రభాతవార్త:** బీసీ సంక్షేమ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకుంటామని బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత హెచ్చరించారు. వర్షాలు పడుతుండటం, వ్యాధులు వ్యాపించే అవకాశం ఉండటంతో తక్షణమే హాస్టళ్లల్లో మెరుగైన సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. విద్యార్థులకు అందించే తాగునీరు, భోజనం, వసతుల విషయంలో రాజీ పడకుండా చూసుకోవాలన్నారు. మన ఇంట్లో పిల్లల్ని ఏ విధంగా చూసుకుంటామో, ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటామో హాస్టళ్లలోని పిల్లల విషయంలోనూ అదే విధమైన శ్రద్ధ చూపాలన్నారు. ఇప్పటికే హాస్టళ్లలో పరిశీలన చేయగా చాలా చోట్ల వసతులు సరిగా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రధానంగా డయేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగు నీరు, మరుగుదొడ్ల నిర్వహణపై చాలా చోట్ల ఫిర్యాదులు అందాయన్నారు. వసతుల విషయంలో రాజీపడే అధికారులపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయాన్నరు. అన్ని హాస్టళ్లలో కూడా విధగా నిర్వహణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరిశుభ్రమైన వాతావరణం కల్పించినప్పుడే విద్యార్థులు మరింత మెరుగ్గా చదువుకునే అవకాశం ఉంటుందని మంత్రి అన్నారు.

# మా కుమారుడిని మా వద్దకు చేర్చండి!

**- గల్ఫ్ దేశంలో చిక్కుకున్న కుమారుడి ఆరోగ్య పరిస్థితిపై తల్లిదండ్రుల ఆందోళన**
**- ఎంపి, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లిన స్థానిక ప్రజాప్రతినిధులు**



సాదీ వెళ్లిన వీరేంద్రకుమార్

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో , జూలై 20, (ప్రభాతవార్త) :** పది రోజుల క్రితం ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశం వెళ్లి ఎడారిలో చిక్కు కున్న తమ కుమారుడిని మా వద్దకు చేర్చాలని ఆ యువకుడి తల్లిదండ్రులు ప్రజా ప్రతినిధులు, అధికారులను వేడుకుంటున్నారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం ఇసుకపూడి మెరకపేటకు చెందిన సరెళ్ళ వీరేంద్రకుమార్ ఈనెల 9న మధ్యవర్తులు, ఏజెంటు సహాయంతో ఖత్తార్ దేశం వెళ్లాడు. 10న ఖత్తార్‌లో దిగిన వీరేంద్రకుమార్‌ను అక్కడ నుండి సౌదీ అరేబియా పంపించారు. ఇంటిలో వంట మనిషి (కుక్)గా పనిచేసేందుకు వెళ్లిన వీరేంద్ర కుమార్‌ను సౌదీ అరేబియా ఎడారిలో ఒంటెలు కాపరి నియమించారని అతని తల్లిదండ్రులు చెప్పారు. భగభగ మండే ఎడారి ఎండలో ఒంటెల కాపరిగా ఉండలేకపోతున్నానని, అధిక ఉష్ణోగ్రతల కారణంగా రక్తపు వాంతులు అవుతున్నాయని, తాగేందుకు నీరు, తినేందుకు ఆహారం దొరకక ఆరోగ్యం క్షీణిస్తుందని తనను స్వగ్రామం తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని కన్నీళ్ళ పర్యంతం అవుతూ ఆవేదనతో వాట్సాఫ్ మేసేజ్ ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం పంపించాడు. దీంతో ఆ తల్లిదండ్రులు సరెళ్ళ సత్తిరాజు, మరియమ్మ అతని సోదరుడు రవికుమార్‌లు ఆందోళనలకు గురయ్యారు. దీంతో గ్రామ సర్పంచి తరపట్ల మోహన్ సింగ్ బాబురావు, ఎంపిటిసి సభ్యుడు ముత్తాబత్తుల ప్రశాంత్‌లు ఈనెల 19న అమరావతిలోని ఏపి ఎన్ఆర్‌టీఎస్ విభాగం (తెలుగు సొసైటీ ) అధికారులకు వీరేంద్ర కుమార్ గల్ఫ్ దేశంలో పడుతున్న ఇబ్బందులను తెలియజేశారని తెలిపారు. అలాగే అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్, పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ దృష్టికి తీసుకువెళ్లి వీరేంద్రకుమార్‌ను స్వదేశం రప్పించేందుకు సహకరించాలని కోరామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు నుండి బయట పడేందుకు పరాయి దేశం వెళ్లిన తమ కుమారుడికి ఇన్ని కష్టాలు రావడంతో ఆ తల్లిదండ్రులు తట్టుకోలేకపోతున్నారు. తమ కుమారుడిని గల్ఫ్ దేశం పంపించేందుకు సుమారు రూ.1.70 లక్షలు ఖర్చు అయ్యిందన్నారు. బంధువులు, స్థానికుల నుండి అప్పులు చేసి పంపించామని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులను ఎలాగైనా తీర్చుకుంటామని, తమ కుమారుడు తమ వద్దకు వస్తే చాలని ఆ తల్లిదండ్రుల రోదన కంటతడి పెట్టిస్తుంది. వీరేంద్రకుమార్ స్నేహితులతో పాటు గ్రామస్థులు ఆ తల్లిదండ్రులకు, సోదరుడికి ధైర్యంగా ఉండాలని చెబుతున్నారు.

సౌదీ అరేబియా ఎడారిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సరెళ్ళ వీరేంద్రకుమార్‌ను సురక్షితంగా స్వదేశానికి తీసుకొస్తామని ఏపీ మంత్రి లోకేష్ చెప్పి నట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రసారం జరుగుతోంది.

# హత్యలు చేసే సంస్కృతి జగన్‌రెడ్డిదే

**- ఏ ముఖం పెట్టుకుని ఢిల్లీ వెళ్లి ధర్నా చేస్తారు?: మంత్రి 'అనగాని' ఎద్దేవా**

**అమరావతి, జూలై 20, ప్రభాతవార్త ప్రతినిధి:** హత్యలు చేసే సంస్కృతి జగన్‌రెడ్డి, ఆయన పార్టీ వైఎస్సార్సీదేనని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. శనివారం సిఎం నివాసం వద్ద మంత్రి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో వ్యక్తిగత కారణాలతో జరిగిన హత్యలన్నింటినీ 'కూటమి' ప్రభుత్వానికి జగన్‌రెడ్డి అంటగడుతున్నారని మండిపడ్డారు. పార్టీ మారనందుకు తమ నేత తోట చంద్రయ్యను హత్యచేసిన సంస్కృతి వైఎస్సార్సీదే అని అన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం హత్య రాజకీయాలను అసలు ప్రోత్సహించదని అన్నారు. తోట చంద్రయ్య లాగా ఎంతో మంది టిడిపి నేతలను జగన్‌రెడ్డి హత్యలు చేయించారని, ఏ ముఖం పెట్టుకుని జగన్‌రెడ్డి ఢిల్లీ వెళ్లి ధర్నాచేస్తారని ఎద్దేవా చేశారు. గత ఐదేళ్లలో టిడిపి అనేక ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తే, జగన్‌రెడినడ హేళన చేశారని, నిండు సభలో మాజీ సిఎం అని కూడా చూడకుండా తమ పార్టీ అధినేతను అవమానించారని అన్నారు. తమ దళిత ఎమ్మెల్యేపై దాడిచేశారని పేర్కొన్నారు. దీన్ని గమనించే ప్రజలు 11 సీట్లే గెలిపించారని అన్నారు. అయినా జగన్‌రరెడ్డికి బుద్ధిరాలేదని అన్నారు. జగన్‌రెడ్డి బెదిరింపులకు బెదిరేవారు ఎవరూ లేరన్నారు. ఇప్పటికైనా జగన్‌రెడ్డి శవరాజకీయాలను మానేసి అసెంబ్లీకి వచ్చి ప్రజలకు ఉపయోగపడే చర్చల్లో పాల్గొంటే మంచిదని మంత్రి అనగాని హితవు పలికారు.



# ఉత్తర గోగ్రహణం: కన్నుల పండువగా ఉత్సవం

**శ్రీకాళహస్తి,జూలై 20 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉత్తర గోగ్రహణం కార్యక్రమాలు జరిగాయి.ఆలయంలో అర్జున తపస్సు తరువాత అలుగు కుంభాగ్రాన నిలుపు పవిత్ర కార్యక్రమాల్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కుండపై కత్తిని నిలబెట్టడం అనేది అరుదైన కార్యక్రమాలు. రాత్రి పట్టణంలో ఊరేగింపు జరిపిన తరువాత స్థానిక పూజారులు మహిమాన్వితమైన ఈ కార్యక్రమాల్ని చేపట్టారు. రఘు,పురుషోత్తం పూజారుల సారథ్యంలో అలుగు కుంభాగ్రాన నిలబెట్టు ఉత్సవాన్ని జరిపారు. శనివారం ఉదయం ఉత్తర గోగ్రహణం సందర్భంగా అర్జునుడు బృహన్నల వేషంలో పట్టణంలో ఊరేగించారు. ఉత్సవంతో పాటు టెంపుల్ ఇన్స్పెక్టర్ ఉత్సవాల ఇన్‌చార్జి లక్ష్మయ్య, దఫేదార్ వెంటరాగా ఉత్సవం జయరామారావు వీధి, బజారు వీధి,తేరువీధి, నెహ్రూవీధి, నగరి వీధుల మీదుగా సాగింది.పురాతన కాలం నుంచి ఇక్కడి ద్రౌపదీసమేత ధర్మరాజుల ఉత్సవాల సందర్భంగా భారత పఠనంలో ఉత్తర గోగ్రహణం రోజు వైష్ణవ కోనేరు నుంచి నీటిని కలశాల్లో తీసుకొని ఆలయం వద్దకు చేరి అక్కడి మూల విరాట్టులకు అభిషేకం చేయటం ఆనవాయితిగా వస్తుందని పెద్దలు చెబుతారు.

# రాష్ట్రంలో 650 మంది తహసీల్దార్లు పునఃబదలీ

**విజయవాడ.జూలై20,ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల సమయంలో ట్రాన్స్‌ఫరైన 650మంది తహసీల్దార్లను తిరిగి వారి పూర్వస్థానాలకు బదిలీ చేస్తూ రెవెన్యూశాఖ ప్రధాన కార్యదర్శి సిసోడియా ఉత్తర్వులు జారీ చేసారు. రాష్ట్రవ్యాప్తంగా మేలో జరిగిన సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో 650 మంది మండల తహసీల్దార్లను నిబంధనలు అనుసరించి ఇతర జిల్లాలకు బదిలీ చేసారు. ఎన్నికల నియమావళి జూన్ 6వ తేదితో ముగిసింది.నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 45రోజులు దాటింది.అయినప్పటికి వీరి పున:బదిలీలు ఒక కొలిక్కిరాలేదు.ఈ క్రమంలో ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోషియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి రమేష్‌లు ఇటీవల రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కలిసి తహసీల్దార్లను గతంలో పనిచేసిన స్థానాలకు తిరిగి పంపాలని విజ్ఞప్తి చేసారు.ఇందుకు మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పందించారు.ఆ దిశలో తక్షణ చర్యలు తీసుకుంటామని వాగ్దానం చేసారు.ఈ నేపథ్యంలో బదిలీలైన తహసీల్దార్లను తిరిగి వారి పూర్వస్థానాలకు బదిలీ చేస్తూ రెవెన్యూశాఖ ప్రధాన కార్యదర్శి సిసోడియా ఉత్తర్వులు జారీ చేసారు.వారందరిని తక్షణం రిలీవ్ చేయాలని ఆదేశించారు.పునఃబదిలీ అయిన తహసీల్దార్లు వెంటనే విధుల్లో రిపోర్టు చేయాల్సి ఉంటుంది.

నైరుతి రుతుపవనాలు పూర్తిస్థాయిలో విస్తరించడంతో దేశ వ్యాప్తంగా విస్తృతంగా వర్షాలు పడుతున్నాయి.దీంతో దేశంలో ప్రస్తుత ఖరీఫ్ సీజను వేగం పుంజుకుంది.వర్షాలతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. గత పక్షం రోజులుగా మెరుగైన రుతుపవనవర్షాల కారణంగా 57.5 మిలియన్ హెక్టార్లకు చేరుకుంది. వరి సాగు విస్తీర్ణం గత ఏడాది కంటే 20.75శాతం పెరిగి 11.50మిలియన్ హెక్టార్లకు చేరుకుంది. అదేవిధంగా నూనె గింజల సాగు విస్తీర్ణం 22 శాతం మేర గణనీయమైన వృద్ధిని నమోదుచేసింది. అయితే వృద్ధి రేటు అన్నిపంటల్లోనూ లేకపోవడం విశేషం.ముతక ధాన్యాల సాగు విస్తీర్ణం మాత్రం అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే 7శాతం క్షీణించింది. ఇక ఇప్పటి వరకూ వర్షాల కోసం ఎదురుచూసిన అన్నదాతలకు గత పదిరోజుల నుండి భారీ వానలు కురుస్తుండటంతో ఖరీఫ్ సీజను పనులు ప్రారంభించారు. ఫలితంగా దేశంలో గత ఏడాది కంటే ఇప్పుడు ఖరీఫ్ పంటల సాగు విస్తీర్ణంలో భారీగా పెరుగుదల చోటు చేసుకుంది. అయితే గత పది రోజుల వరకూ కొన్ని రాష్ట్రాల్లో అక్కడక్కడా ఒక మోస్తరు వర్షాలు, ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురిసినా మొత్తంగా మోజార్టీ రాష్ట్రాల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. జూన్ నెలలో దేశవ్యాప్తంగా సగటువర్షపాతంఐఎండీ అంచనాల కంటే 19 శాతం తగ్గింది. అలాగే జూలై నెల మొదటి వారం వరకూ దేశంలో రుతుపవనాల మందగమనం కారణంగా వర్షపాతం లోటు కన్పించింది. అయితే ఇప్పుడు దేశవ్యాప్తంగా పెద్దఎత్తున వర్షాలు కురుస్తున్నాయి. కర్ణాటక,గోవా, అరుణాచల్‌ప్రదేశ్,మాహారాష్ట్రల్లో భారీవర్షాల కోసం ఇప్పటికే వాతావరణశాఖ రెడ్ అలెర్ట్ జారీచేసింది. అస్సాం, మేఘాలయ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు ఆరెంజ్ అలెర్ట్ అమల్లోఉంది. ఇటీవల ముంబాయిలో భారీవర్షాలతో విధ్వంసం జరిగింది. అలాగే పశ్చిమ బెంగాల్, సిక్కిం, బీహార్, అరుణాచల్‌ప్రదేశ్, అస్సాం, మేఘాలయలలో విస్తృతంగా వర్షాలు కురిశాయి.

# జోరుగా పంటల సాగు

**సిహెచ్ వి వి రఘుబాబు**

నైరుతి రుతు పవనాలు, అల్పపీడన ప్రభావంతో దేశ వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో ఖరీఫ్ సీజనులో పంటల సాగు జోరుగా సాగుతోంది. దీంతో 2024-25 ఖరీఫ్ సీజనులో సాగు విస్తీర్ణం 10.3 శాతం పెరిగింది. ఖరీఫ్ సీజనులో దేశవ్యాప్తంగా ఇప్పటి వరకూ 14కోట్ల 37లక్షల 50 వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. గత ఏడాది ఇదే సమయానికి 1 కోటి 23 లక్షల 75 వేల ఎకరాలున్న పప్పు ధాన్యాల సాగు, ఈ ఏడాది 1 కోటి 55 లక్షల 80 వేల ఎకరాలకు చేరింది. అలాగే గత ఏడాది ఇదే సమయానికి 2 కోట్ల 87 లక్షల ఎకరాలు ఉన్న నూనె గింజల సాగు, ఈ ఏడాది ఇప్పటికి 3 కోట్ల 51 లక్షల 07 వేల ఎకరాలకు చేరింది. ఇక దేశ వ్యాప్తంగా ఇంత వరకూ వరి 115.64 లక్షల హెక్టార్లలోను (గత ఏడాది ఇదే సమయానికి 95.78 లక్షల హెక్టార్లు), పప్పు ధాన్యాలు 62.32 హైక్టార్లు (49.50 లక్షల హెక్టార్లు),కంది 28.14 హెక్టార్లు (9.66లక్షలహెక్టార్లు), మినుములు 13.90 లక్షల హెక్టార్లు (12.75లక్షల హెక్టార్లు), పెసలు 15.79 లక్షల హెక్టార్లు (19.57 లక్షల హెక్టార్లు), ఇక శ్రీ అన్న, ఇతర ముడి ధాన్యాలు 97.64 లక్షల హెక్టార్లు, నూనె గింజలు 140.43 లక్షల హెక్టార్లు (115.08 లక్షల హెక్టర్లు), వేరుశెనగ 29.20 లక్షల హెక్టార్లు (28.27 లక్షల హెక్టార్లు), సోయాచిక్కుడు 108.10 లక్షల హెక్టార్లు (82.47 లక్షల హెక్టార్లు),నువ్వులు 3.21 లక్షల హెక్టార్లు (3.59లక్షల హెక్టార్లు), చెరకు 57.68 లక్షల హెక్టార్లు (56.86 లక్షల హెక్టార్లు), దేశవ్యాప్తంగా పత్తి ఈ ఖరీఫ్ సీజనులో ఇప్పటి వరకూ 95.79 లక్షల హెక్టార్లలో సాగు చేయగా, గత ఏడాది ఇదే సమయానికి 93.02 లక్షల హెక్టార్లలో వేశారు. కాగా తెలంగాణ వ్యాప్తంగా ఈ సీజనులో అంటే జూన్ 1 నుండి ఈ నెల 18వ తేదీవరకూ సాధారణం కంటే మించి వర్షపాతం నమోదైంది. ఈ కాలానికి రాష్ట్ర వ్యాప్తంగా సగటున 251.4 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతానికి 285.5 మిల్లీ మీటర్లు నమోదైంది. గద్వాల జిల్లా (170 శాతం), వనపర్తి (181 శాతం), నారాయణ్‌పేట్ (156శాతం), ఖమ్మం (129 శాతం)జిల్లాల్లో అత్యంత అత్యధిక వర్షపాతం చోటు చేసుకుంది. అలాగే కరీంనగర్, ములుగు, కొత్తగూడెం, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నల్లగొండ జిల్లాలో అత్యధిక వర్షపాతం, మరో 21 జిల్లాలోనసాధారణ వర్షపాతం రికార్డయింది. అయితే కామారెడ్డి జిల్లా (-24 శాతం), మెదక్ (-25 శాతం) జిల్లాలో మాత్రం లోటు వర్షపాతం చోటు చేసుకుంది. దీంతో రాష్ట్రంలో ఖరీఫ్ (వానాకాలం) సాగు జోరుగా సాగుతోంది. రాష్ట్రం మొత్తం మీద 1 కోటి 29 లక్షల 32



వేల 310 ఎకరాల సాధారణ విస్తీర్ణం కాగా, ఈ నెల 18వ తేదీ వరకూ 46.73 శాతం మేర 60 లక్షల 42 వేల 669 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి.గతఏడాది ఇదే కాలానికి 60 లక్షల 69 వేల 912 ఎకరాల్లో సాగైంది. వీటిలో వరి, జొన్న, మొక్కజొన్న, రాగి, కంది, మినుము, పెసర, శనగ తదితర ఆహార ధన్యాల సాగు 19.84 శాతం చొప్పున 14 లక్షల 39 వేల 611 ఎకరాల్లో సాగయ్యాయి. అలాగే సన్‌ప్లవర్, సోయాబీన్ తదిర ఆయిల్ పంటల సాగు 73.82 శాతం మేర 3 లక్షల 54 వేల 187 ఎకరాల్లో, పత్తి, చెరకు తదితర వాణిజ్య పంటలు 450.29 శాతంమేర 3లక్షల 90 వేల 288 ఎకరాల్లో వేయడం జరిగింది. ఇక రాష్ట్రవ్యాప్తంగా 12.21 శాతం మేర 6 లక్షల 98 వేల 005 ఎకరాల్లో వరి నాట్లు వేశారు. మొక్కజొన్న 50.88 శాతంగా 3 లక్షల 10 వేల 063 ఎకరాల్లో, కంది 47.70శాతం మేర 3లక్షల 39 వేల 200ఎకరాల్లోను, సోయాబీన్ 80.71 శాతంగా 3లక్షల 46 వేల 632 ఎకరాల్లోను, పత్తి 76.11 శాతం చొప్పున 38 లక్షల 42 వేల 676 ఎకరాల్లో సాగైంది. రాష్ట్రంలో అత్యధికంగా ఆదిలాబాద్ జిల్లాలో 100 శాతం సాగు కాగా, 75శాతం నుండి 90 శాతం మధ్యలో ఆసిఫాబాద్ (3 లక్షల 60 వేల 055 ఎకరాలు), నిజామాబాద్ (3 లక్షల 99 వేల 013 ఎకరాలు) జిల్లాలు ఉన్నాయి. 50 శాతం నుండి 74 శాతం వరకూ సాగు జరిగిన జిల్లాల్లో మంచిర్యాల, నిర్మల్, సంగారెడ్డి, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, వికారాబాద్, నారాయణ్‌పేట్ జిల్లాలు ఉన్నాయి. అయితే అత్యల్పంగా వనపర్తి జిల్లాలో 11.08 శాతం, సూర్యాపేటలో 16.78 శాతం, మల్కాజిగిరిలో 17.56 శాతం, ములుగు 16.48 శాతం, కరీంనగర్ జిల్లాలు 19.84 శాతం మేర మాత్రమే వివిధ పంటలు సాగయ్యాయి. కాగా ఆంధ్రప్రదేశ్‌లో పోయిన ఏడాదితో పోలిస్తే ఈఖరీఫ్ సీజనులో సాగు దిగుబడితోపాటు, సాగు విస్తీర్ణం కూడా పెరిగే అవకాశం ఉన్నట్లు వ్యవసాయ శాఖ చెబుతోంది. గతఏడాది కంటే ఈసీజనులో మరో 4 లక్షల ఎకరాల్లో అదనంగా సాగవుతుందని అంచనా. ఈ నేపథ్యంలో ఈఖరీఫ్ సీజనులో మొత్తం 85.65 లక్షల ఎకరాల్లో పంటలు వేస్తారని, తద్వారా 167.15 లక్షల టన్నుల ఆహారఉత్పత్తి జరుగుతుందని వ్యవసాయశాఖ ఖరీఫ్ ప్రణాళికలో పేర్కొంది.కాగా రాష్ట్రంలో వారంరోజుల వరకూ సాధారణ వర్షపాతం 134.1 మిల్లీ మీటర్లకు గాను 189.5మిల్లీ మీటర్లు నమోదైంది. 41.3 శాతం ఎక్కువకాగా, తాజాగా అది70 శాతానికి చేరింది. రాష్ట్రంలోని పశ్చిమగోదావరి, ఏలూరు, నెల్లూరు, నంద్యాల, అమలాపురం, సత్యసాయి అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, తూర్పుగోదావరి జిల్లాల్లో 60 శాతం పైగా వర్షపాతం రికార్డు కాగా, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, కర్నూల్, వైఎస్సార్ కడప జిల్లాట్ల 20 నుండి 59 శాతం పైగా వర్షపాతం చోటు చేసుకుంది. మిగిలిన జిల్లాల్లో ఒకటి రెండు మినహా మిగిలిన జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది.రాష్ట్రం మొత్తంమీద గతవారం వరకూ 68శాతం మేర వివిధ పంటలు సాగయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా సాధారణ విస్తీర్ణం 85 లక్షల 65 వేల ఎకరాలు కాగా, 11లక్షల 27వేల 500ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయడం జరిగింది. వీటిలో ఆహార ధాన్యాలు 92 శాతం మేర 6లక్షల 50 వేల ఎకరాలు, ఆయిల్ పంటలు 2 లక్షల 17వేల 500ఎకరాల్లో సాగు చేశారు. ఈ పంటల్లో వరి 4 లక్షల 12వేల 500 ఎకరాల్లోను, పత్తి 2 లక్షల 37 వేల 500 ఎకరాలు, కంది 1లక్షా 10వేల ఎకరాల్లో సాగయ్యాయి. మరోవైపు ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో ఖరీఫ్ సాగుమరింత జోరుగా సాగుతోంది. వచ్చే పది పదిహేను రోజుల్లో ఖరీఫ్‌నాట్లు పూర్తవుతాయనే అంచనాలతో రెండు ప్రభుత్వాలు ఉన్నాయి. ●

---

ఉత్తరప్రదేశ్

# ఎదురు గాలి!

**ఎ.వి.వి ప్రసాద్**

ఒక ఒరలో రెండు కత్తులు ఇమడవంటారు. పార్టీల్లో కూడా అంతే. సమానస్థాయి కలిగిన ఇద్దరు నేతలు పక్కపక్కన ఇమడలేరు. వారిద్దరు ఎంతో సయోధ్యతో ఉన్నట్లు పైకి కనిపించినా, కాళ్ల కింద తేళ్లు కదులుతూనే ఉంటాయి. ఉత్తరప్రదేశ్‌లో రాజకీయ పరిణామాలను చూస్తేఅదే అభిప్రాయం కలుగుతుంది. యోగి ఆదిత్యనాథ్ సారథ్యంలో యుపి రాజకీయంపైకి అంతా సవ్యంగానే కనిపించినా, చాపకింద నీరు చాలాకాలం నుంచే ప్రవహిస్తోంది. తాజా లోక్‌సభ ఎన్నికల తర్వాత అది ఇప్పుడు పెల్లుబుకుతోంది. పార్టీలోను, ప్రభుత్వంలోను తనకు వ్యతిరేకంగా పెరుగుతున్న అసమ్మతిని యోగి ఏమీ పట్టించుకోనట్లు కనిపించినా, ఆయన వ్యవహరిస్తున్న తీరు అందుకు విరుద్ధంగా కనిపిస్తోంది. డిప్యూటీ సిఎంగా ఉన్న కేశవ్ ప్రసాద్ మౌర్యతో చాలాకాలం నుంచి విభేదాలు ఉన్నా అధిష్టానం 'చల్లని చూపు' తనపైనే ఉన్నట్లు యోగి అనుకొని తనస్థానం పదిలమే అని భావిస్తూ వచ్చారు. అయితే ఇప్పుడు అధిష్టానం చూపు మౌర్యపై కూడా పడుతున్నదని తెలియడంతో కాలికింద నేల కదులుతున్నట్లు వణుకుతున్నారు. రాష్ట్రంలో గత మూడు, నాలుగు రోజులుగా సంభవిస్తున్న రాజకీయ పరిణామాలు ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. దానికితోడు ప్రతిపక్ష ఎస్‌పి అధినేత అయిన అఖిలేష్ యాదవ్ 'వర్షాకాల ఆఫర్లు' ప్రకటిస్తుండడం యోగిని మరింత వణికిస్తున్నట్లుగా కనిపిస్తోంది. ఇటీవలి లోక్‌సభ ఫలితాలలో యుపిలో బిజెపి వెనుకడుగులు చాలా వేసింది. ఒకప్పటి కాంగ్రెస్ కంచుకోట కొన్ని సంవత్సరాలుగా బిజెపికి అంకపేటిలా ఉన్నా, లోక్‌సభ ఎన్నికల్లో వచ్చిన ప్రతికూల ఫలితాలు సమీకరణాలు మారిపోయేట్లు చేస్తోంది.దేశంలో అత్యధికంగా 80లోక్‌సభ స్థానాలున్న యుపిలో బిజెపి కొంతకాలం నుంచి ఎదురులేని విజయకేతనం ఎగురవేస్తోంది. 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో అనూహ్యంగా 62 స్థానాలు గెలుచుకొన్న బిజెపి ఈసారి 33 స్థానాలకే పరిమితమైంది. బిజెపి కంటే సమాజ్‌వాది పార్టీకి ఎక్కువ సీట్లు రావడం 'కమల నాథు'లను కలచివేస్తోంది.యుపిలో బిజెపి ప్రతికూలత ఎంతవరకు వెళ్లిందంటే వారణాసిలో ప్రధాని మోడీ గెలిచినా ఆయనకు లభించిన ఓట్ల ఆధిక్యత కూడా బాగా పడిపోయింది. 2014లో ఇదే నియోజకవర్గం నుండి 3.71 లక్షల ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించిన ప్రధాని 2019ఎన్నికల్లో ఆ ఆధిక్యతను 4.77 లక్షల ఓట్లకు పెంచుకున్నారు. నిజానికి ఈసారి అంతకంటె ఆధిక్యత లభించగలదనే అనుకున్నారు. కానీ ప్రధాని ఆధిక్యత కూడా అనూహ్యంగా 1.52లక్షల ఓట్లకు పడిపోయింది. ఇదే పరిస్థితి రాష్ట్రమంతా కనిపించింది. సీట్లు గణనీయంగా తగ్గిపోవడమేగాక, గెలిచిన అభ్యర్థుల ఆధిక్యత కూడా చాలా తక్కువగా కనిపించింది. ఆ కారణంగా ఎన్నికల ఫలితాల తరువాత నుంచి యోగి వ్యతిరేక పవనాలు కూడా బలంగా వీస్తున్నాయి. ముఖ్యమంత్రిఅనుసరించిన ఒంటెద్దు పోకడ వల్లనే రాష్ట్రంలో పార్టీ పరిస్థితి క్షీణించిందనీ, తనకు అవకాశమిస్తే పార్టీని తిరిగి బలోపేతం చేస్తాననీమౌర్య అధిష్టానం వద్ద విన్నవించుకున్నారనీ,ఆమాటలు నమ్మిన బిజెపి అగ్రనేతలు రాష్ట్రంలో యోగి సారథ్యాన్ని తప్పించడానికి పావులు కదుపుతున్నారనీ విశ్వసనీయంగా తెలుస్తోంది. రాష్ట్రంలో బిజెపికి 29 సీట్లు తగ్గడానికి కారణం ఏమిటని 'మథనం' ప్రారంభించిన అధిష్టానానికి యోగి ఎదురుగా కనిపిస్తుండడంతో ఆయన లక్ష్యంగానే ఇప్పుడు ప్రతి అడుగు వేస్తున్నట్లు కూడా కనిపిస్తోంది. పది అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు సమీపిస్తుండడంతో నాయకత్వం మార్పు తప్పదనే పరిస్థితి తలెత్తుతోంది. రాష్ట్రబిజెపి అధ్యక్షుడుగా ఉన్న భూపేందర్ చౌదరిని కూడా మార్చుతారనే ఊహాగానాలు అధికమవడంతో యోగి మార్పు కూడా అనివార్యమనే అనిపిస్తోంది. ఎనిమిదిశాతం ఓట్లను కూడా కోల్పోవడం పార్టీ అధిష్టానాన్ని మరింత కలవరపెడుతున్నట్లుగా ఉంది. యోగి ఆధ్వర్యంలో ఇంతకుముందు జరిగిన నాలుగు ఎన్నికలలో మంచి ఫలితాలే వచ్చాయి. ప్రధాని మోడీకి యోగి చాలా ఆత్మీయుడనే ప్రచారం కూడా జరిగింది. బహుశా అదే ఇప్పుడు యోగికి ప్రతిబంధకమవుతున్నట్లుగా భావిస్తున్నారు. మోడీ అండ చూసుకొని యోగి రాష్ట్రంలో పార్టీ భవిష్యత్తును పట్టించుకోలేదనీ, అందుకే సమాజ్‌వాది పార్టీ మళ్లీ బలపడిందనీ అంటున్నారు. యోగికి వ్యతిరేకంగా విమర్శలు ఎక్కువవడం తో ఆయనకు ఊపిరి సలపని పరిస్థితి ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో మౌర్య తన స్థానాన్ని పెంచు కోవడానికి పావులు కదుపుతూండడంతో అది యోగికి కొత్త తలనొప్పిగా మారింది. నాలుగు రోజుల క్రితం మౌర్య ఢిల్లీ వెళ్లి అధిష్టాన వర్గాలతో చర్చలు జరిపిన తర్వాత 'ప్రభుత్వం కంటె పార్టీయే గొప్ప' అంటూ వ్యాఖ్యానించడం కూడా సంచలనం సృష్టిస్తోంది. యోగి ఆదిత్యనాథ్‌ను ఉద్దేశించే ఆయన ఆ వ్యాఖ్యలు చేశారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కేబినెట్ సమావేశాలకు హాజరు కాకుండా ఢిల్లీ వెళ్లి పెద్దలను కలవడానికే మౌర్య ప్రాధాన్యమివ్వడం కూడా అనేక అనుమానాలు కలిగిస్తోంది. అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా రెండేళ్లపైగా వ్యవధి ఉన్నా, ఇప్పటినుంచే తగిన చర్యలు తీసుకోవాలనీ, భూపేంద్ర చౌదరి స్థానంలో మరొకసారి పార్టీ అధ్యక్షుని చేయాలనీ పార్టీ అధిష్టానం భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. జాట్ సామాజిక వర్గానికి చెందిన భూపేంద్ర చౌదరి స్థానంలో ఒక ఒబిసి నేతకు పార్టీపగ్గాలు అప్పగించే విషయం ఆలోచిస్తున్నట్లుగా కూడా తెలుస్తోంది. 2017లో పార్టీ సారధిగా ఉన్న మౌర్యకే తిరిగిపార్టీ పగ్గాలు అప్పగించవచ్చని కూడా కొందరు భావిస్తున్నారు. ఈ సమయంలో అఖిలేష్ 'బిజెపి నుంచి 100మంది బయటకు రండి, కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేద్దాం' అని పిలుపు నివ్వడం కూడా కలకలం సృష్టిస్తోంది. ఎస్పీకిప్రస్తుతం 111 మంది సభ్యుల బలం ఉంది. అఖిలేష్ ఈ ఆఫర్ మౌర్యకు ఉద్దేశించి చేసినట్లుగానే చెబుతున్నారు. యోగిపట్ల వ్యతిరేకతతో ఉన్న మౌర్య పార్టీలో అటువంటి చీలికకు సిద్ధపడతారా? అన్నది సందేహమే అయినా, ఏమో! ఒక ఒరలో ఇమడలేనప్పుడు ఎవరు ఎంతకైనా సిద్ధపడవచ్చు. లేక బిజెపి అధిష్టానమే రాష్ట్ర నాయకత్వంలో మార్పులు చేయవచ్చు. చెప్పలేం. ●



యోగి ఆదిత్యనాథ్

---

ప్రపంచం

యూరోపియన్ యూనియన్

# ఇసి నాయకత్వం ఆమెకే!

**గన్ని మోహన్**

ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన యూరోపియన్ కమిషన్‌కు అధ్యక్షురాలిగా ఉర్సులా వాన్ డెర్‌లేయన్ రెండోసారి ఎన్నికయ్యారు. ఖండాంతర రక్షణ కూటమిని సృష్టించి యూరోప్ హరిత పరివర్తనం కోసం కృషిచేస్తానన్న హామీలతో ఆమె ఈ వారాంతంలో రెండోసారి ఎన్నికయ్యారు. ఐరోపా కూటమి శక్తివంతమైన కార్యనిర్వాహక సంఘంలో ఐదేళ్లకాలానికి వాన్‌డెర్‌లేయన్ దాఖలుచేసిన బిడ్‌కు ఐరోపా పార్లమెంటు సభ్యులు మద్దతు లభించింది. 720మంది సభ్యులున్న ఛాంబర్‌లో నిర్వహించిన రహస్య బ్యాలెట్‌లో ఆమెకు అనుకూలంగా 401ఓట్లు రావడం గమనార్హం. వ్యతిరేకత కూడా గణనీయంగానే వ్యక్తమైంది ఆమెకు వ్యతిరేకంగా 284 ఓట్లు వచ్చాయంటే గణనీయంగా వ్యతిరేకత ఉన్నదని ఒప్పుకోవాల్సిందే. అప్పటి ఐరోపా కమిషన్ అధ్యక్షుడు జీన్‌క్లాడ్ జంకర్‌నుంచి 2019 డిసెంబరు ఒకటవ తేదీ ఆమె యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టారు. జర్మనీ రక్షణమంత్రిగా ఏంజెల్లా మెర్కెల్ ప్రభుత్వంలోపనిచేసిన ఆమె అంతకుముందు కార్మిక, సాంఘికసంక్షేమ వ్యవహారాల మంత్రిగాను, కుటుంబ వ్యవహారాలు, సీనియర్ సిటిజన్లు, మహిళలు యువజన వ్యవహారాల మంత్రిగాకూడా సమర్థవంతంగా పనిచేసారు. బెల్జియంలోని లెక్సెల్లెస్‌లో 1958 అక్టోబరు 8న జన్మించిన ఆమె స్వతహాగా జర్మన్. 1990వరకూ క్రిస్టియన్ డెమొక్రటిక్ యూనియన్ పార్టీలోపే కొనసాగారు. ఇతరత్రా యూరోపియన్ పీపుల్స్ పార్టీలో కూడా ఆమె ప్రాతినిధ్యం ఉంది. ఉన్నత విద్యావంతురాలైన ఆమె రాజకీయాల్లో విభిన్న కేడర్లలో రాణించారు. గొట్టిన్‌జెన్ యూనివర్సిటీ, మున్‌స్టర్ యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ఎకనామిక్స్ వంటి ఉన్నత సంస్థల్లో అభ్యసించిన ఆమె రాజకీయ నేతగాను, మంచి ఫిజిషియన్‌గాను, పరిశోధక ప్రముఖురాలిగా పేరుపొందారు.రాజకీయనేపథ్యంఉన్న కుటుంబం నుంచే వచ్చిన ఆమె ప్రజాజీవితంలో కొత్తగా అడుగులు వేయాల్సిన అవసరం లేకపోయింది. ఆమె తండ్రి సహాయ ప్రధానిగా కూడా పనిచేసారు. ఈ రాజకీయ నేపథ్యంతోనే ఇప్పుడు వాండర్‌లేయన్ కూడా ఐరోపాకమిషన్‌లో రాణిస్తున్నారు. 1990 లోనే జర్మనీలోని అతిపెద్ద పార్టీ క్రిస్టియన్ డెమొక్రటిక్ యూనియన్‌లో చేరిన ఆమె అంచలంచెలుగా ఎదిగారు. విదేశీ ఉద్యోగులకు ఎదురవుతున్న ఇమ్మిగ్రేషన్ అడ్డంకులను తొలగించేందుకు కూడా ఆమె విశేష కృషిచేసారు.జర్మనీ కొలువుల్లో నిపుణులు రావాలన్న లక్ష్యంతోనే ఆమె వలస విధానాల్లోని అడ్డంకులను సడలించేందుకు కృషిచేసారు. 2010 జర్మనీ అధ్యక్ష ఎన్నికల్లో వాండర్‌లేయన్ పేరును కూడా పరిశీలించారు. అయితే నాటి అధికారి సిడియు పార్టీలు జర్మనీ అధ్యక్షునిగా అనూహ్యంగా క్రిస్టియన్ వూల్ఫ్ పేరును తీసుకురావడంతో ఆమె వెనక్కితగ్గాల్సి వచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా ఎదురవుతున్న ఆర్థికసవాళ్లు, వాతావరణ మార్పులు, పర్యావరణ కాలుష్యం, ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రతో ఎదురవుతున్న సవాళ్ల వంటివాటిపై ఆమె ప్రకటించిన ధృఢసంకల్పానికి ఐరోపా కూటమి నేతలు సంఘీభావం ప్రదర్శించారు.వచ్చే ఐదుదశాబ్దాలపాటు ప్రపంచంమొత్తం ఐరోపాను తలుచు కునేవిధంగా వచ్చే ఐదేళ్లలోనే కూటమి ప్రగతికి కృషిచేస్తానని ప్రకటించారు. మనంతట మనమే మన భవిష్యత్తును అభివృద్ధి వైపు మలుచుకుందా మా లేక ఎవరో మరొకరికి మన భవిష్యత్తును మలిచే అవకాశం ఇస్తామా అంటూ ఆమె ఇచ్చిన సందేశానికి యూరోపియన్లు ఆకర్షితులయినట్లే భావించాలి. అన్నింటికంటే ముఖ్యంగా యూరోపియన్ యూనియన్ ఆర్థిక వ్యవస్థపై ప్రధానంగా చూపిస్తున్న వాతావరణ మార్పులపై విశేష కృషి చేయాల్సిన అవసరం ఉందని, వామపక్ష గ్రూపులు, లిబరల్‌గ్రూపుల్లోని ప్రజాప్రతినిధులు సైతం తనకు కలిసివస్తే సవాళ్ల సునాయాసంగా అధిగ మిస్తామంటూ వాండర్‌లేయన్ పిలుపునిచ్చారు. అక్కడితో ఆగకుండా రష్యాదండయాత్ర కొనసాగించినంత కాలం ఐరోపాకూటమి ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలుస్తుందని,యూరోప్ స్వేచ్ఛ,శాంతి సామరస్య వాతావరణం కోసం రక్షణరంగంలో మరింతగా పెట్టుబడులు పెంచాలనికూడా నిర్ణయించారు. జర్మనీ మాజీ రక్షణమంత్రి అయిన వాండర్‌లేయన్ ఒక కొత్త యూరోపియన్‌డిఫెన్స్ యూనియన్ సృష్టించాలన్న లక్ష్యంతో ఉన్నట్లు ఆమె ప్రసంగం స్ఫూరింపచేసింది. ఆమె లక్ష్యాలను అప్పటికప్పుడు పరిశీలించిన రష్యా ఇది కేవలం సైనికీకరణ మాత్రమేనని, ఘర్షణలకు ఆజ్యంపోస్తున్నారన్న విమర్శలు కూడాచేసింది.అయినా కూడా వాండర్‌లేయన్ లెక్కచేయలేదు.రష్యాపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్న వాండర్‌లేయన్ హంగరీ ప్రధాని విక్టర్ ఓర్బాన్ ఇటీవల రష్యా పర్యటనకు వెళ్లి ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను కలవడం కూడా ఆమెతీవ్రంగా వ్యతిరేకించారు.ఇది కేవలం రష్యా అధ్యక్షుడిని ప్రసన్నం చేసుకునే ధోరణి మాత్రమేనన్న ఆమె వ్యాఖ్యలకు ఐరోపా కమిషన్ ప్రజాప్రతినిధులు పెద్దపెట్టున మద్దతు ప్రకటించారు. యూరోప్‌లో రక్షణవిధానం జాతీయ ప్రభుత్వాల కూటమినాటో కేంద్రస్థావరంగా కొనసాగుతుంది. ఉక్రెయిన్‌పై రష్యా దాడిని పరిగణనలోనికి తీసుకుంటే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్‌ట్రంప్ గెలిస్తే యూరోప్ తన రక్షణకోసం అమెరికాపై ఎంతవరకూ ఆధారపడగలదనే అనిశ్చితి నెలకొంటున్నది. ఈ పరిస్థితిని అధిగమించేందుకే పటిష్టమైన యూరోపియన్ డిఫెన్స్‌రంగాన్ని ఏర్పాటు చేసేందుకు వాండర్‌లేయన్ కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలుస్తోంది.హరిత వాతావరణ ఏర్పాటు కోసం అవిరళ కృషిచేస్తామన్న వాండర్‌లేయన్‌కు మెజార్టీ రావాలంటే 361ఓట్లు అవసరమైతేఆమెకు 401సీట్లు వచ్చాయి. 27 దేశాల కూటమిలో తుదివిడత ఎన్నికలు కూడా జరగాల్సి ఉంది. చివరి విడత ఓటింగ్‌కు ముందు ఈ కమిషనర్ల టీమ్ నియామకం జరగాల్సి రావడంతో ఈ ఎన్నిక కూడా వాండర్‌లేయన్‌కు నల్లేరుమీద నడకేనని నిస్సంకోచంగా చెప్పుకోవచ్చు. ●



ఉర్సులా వాండర్‌లేయన్

---

# నైపుణ్యమే ఉపాధి అవకాశాలకు పునాది



సుంకవల్లి సత్తిరాజు

చిత్తశుద్ధితో లక్ష్యాన్ని ఛేధించగలిగే నైపుణ్యం అలవడితే క్లిష్టమైన కార్యాన్ని సైతం పట్టుదలతో సాధించగలం. అసాధ్యం అనుకున్న పనిని సైతం సుసాధ్యం చేయగల ప్రతిభను 'నైపుణ్యం' లేదా నేర్పరితనం అంటారు. ఇలాంటి నేర్పరితనాన్ని వర్తమాన విద్యావ్యవస్థకు అన్వయిస్తే, ఫలితాలు అద్భుతంగా ఉంటాయనడంలో సందేహం లేదు. చదువు లేకపోయినా గతంలో ఏదో విధంగా జీవించే పరిస్థితులుండేవి. ప్రస్తుత పరిస్థితుల్లో చదువులేకపోతే, బతుకుభారం మోయడం కష్టం. చదువుకు ఉపాధికి మధ్య అవినాభావ సంబంధం ఏర్పడిన వర్తమాన పరిస్థితుల నేపథ్యంలో నాణ్యమైన ప్రమాణాలతో విద్యనభ్యసించి నైపుణ్యాలను కలిగి ఉంటేనే ఉపాధి అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయి. విద్యార్థి దశ నుండే నైపుణ్యాలను అలవర్చుకోవాలి. ఉపాధికి అవసరమైన పాఠ్యాంశాలను క్రమశిక్షణతో కూడిన ప్రణాళికతో నేర్చుకోవాలి.ప్రతినిత్యం విద్యను వినూత్నంగా తీర్చిదిద్దాలి. వర్తమాన ప్రపంచంలో మారిన పరిస్థితులకు అనుగుణంగా విద్యారంగంలో మార్పులు తీసుకురావాలి. నవ ప్రపంచ నిర్మాణంలో యువత పాత్ర కీలకమైనది. ప్రతి వ్యవస్థ నైపుణ్యతతో కూడకుని ఉండాలి. మంచి ఉద్యోగాలు సంపాదించడానికి, తాము ఆర్థికంగా ఎదిగి, మరో పది మందికి ఉద్యోగాలు కల్పించడానికి నాణ్యతగల విద్యతోపాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి. ప్రపంచంలో అపర కుబేరులుగా ఎదిగిన అనేక మంది ప్రముఖులు సాధారణ ఉద్యోగాలు చేస్తూనే, తమలో ఉన్న నైపుణ్యాల ఆధారంగా సిఇఓలుగా రాణిస్తున్న సంగతి విదితమే. దీనికి కారణం వారిలోని నైపుణ్యాలే కాబట్టి. నేటి యువతలో స్కిల్స్ పెంపొందించడానికి ఉత్తమమైన శిక్షణ నివ్వాలి. విద్యావ్యవస్థలో ఎప్పటికప్పుడు సంస్కరణలు చేపడితేనే, నాణ్యమైన చదువులు అందుబాటులోకి వస్తాయి. భారతదేశంలో పూర్వకాలంలోనే క్రమశిక్షణతో కూడిన విద్య అందించబడింది. అయితే అప్పటి పరిస్థితుల్లో నీతి, ధర్మం, న్యాయం వంటి అంశాలతో విద్యాబోధన జరిగేది. తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించడం, క్రమశిక్షణతో మెలగడం, సత్ప్రవర్తన, మానవీయ విలువలు నాటి విద్యావ్యవస్థలో బోధించబడేవి. కులవృత్తుల మనుగడ సాగిన నాటి కాలంలో కుటుంబాల పోషణ పెద్ద ఇబ్బందిగా ఉండేదికాదు. దాతృత్వ లక్షణాలు మెండుగా ఉండడంతో ఆర్థిక లేమిగల వారికి వివిధ రూపాల్లో ఆర్థికసహాయం లభించేది. ఇప్పటి మాదిరిగా కరెన్సీలో కాకుండా వస్తురూపంలోప్రజల మధ్య ఆర్థిక లావాదేవీలు జరిగేవి. అయితే అప్పటి పరిస్థితులు ఇప్పుడు లేవు. నేటి శాస్త్రసాంకేతిక యుగంలో వెల్లువెత్తిన విప్లవాత్మక మార్పుల వలన ప్రపంచం ఎంతగానో మారిపోయింది. జనాభా విపరీతంగా పెరిగింది. అప్పట్లో ఉన్న కులవృత్తులు అంతరించిపోయాయి. పెరిగిన జనాభాకు విద్య, ఉపాధి సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వాలకు భారంగా మారింది. నేటి కాలంలో ఉపాధి అవకాశాలు పెరిగినప్పటికీ చదువుల్లో నాణ్యత కొరవడడంతో అవకాశాలు అందుకోవడంలో యువత విఫలమవుతున్నది. నాణ్యమైన విద్య కేవలం ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్నవారికి మాత్రమే లభ్యమవుతున్నది. ప్రభుత్వ విద్య అంతంత మాత్రంగానే ఉన్నట్టుగా విద్యారంగ నిపుణులు భావిస్తున్నారు. కేవలం ఆర్థిక స్తోమత లేనివారే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని, విద్యాప్రమాణాలు పడిపోతున్నాయని విశ్లేషకుల వాదన. ప్రభుత్వ ప్రోత్సాహాలు లేకపోతే దాదాపు ప్రభుత్వ విద్య అంతరించినట్టేనన్న భావన ఏర్పడింది. అయితే కొన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఉన్నత విద్యాప్రమాణాలు గల పాఠశాలవిద్య లభ్యంకావడం గమనార్హం.కేవలం కంఠస్థం చేయడం వలన ప్రతిభ అలవడదు. ఉత్తమ విద్యాబోధనతోపాటు పరిశీలన, పరిశోధన వంటి అంశాలు చదువుల్లో మిళితం చేస్తేనే నైపుణ్యం పెరుగుతుంది. ముఖ్యంగా హైస్కూల్ స్థాయి నుండి డిగ్రీ, పి.జిస్థాయి వరకు అత్యున్నత ప్రమాణాలతో గల విద్య బోధించాలి. నైపుణ్యాలు లేని చదువులు కేవలం పట్టాలను మాత్రమే



ప్రసాదించగలవు. ప్రతిభను అందించలేవు. అన్ని రంగాలు నైపుణ్యత గల యువతకోసం అన్వేషిస్తున్నాయి. ఈ దశలో యువతకు శిక్షణనిచ్చి నైపుణ్యాలను పెంపొందించాలి. ఈ సందర్భంగా మనదేశంలోను, విదేశాల్లోను విద్యాప్రమాణాల గురించి, విద్యావ్యవస్థల తీరుతెన్నుల గురించి విశ్లేషణ జరగాలి.ఎన్నో ఉన్నత ప్రమాణాలు గలవిద్యాసంస్థలు అమెరికాలో ఉన్నాయని అంతర్జాతీయ ప్రమాణాలు గల విశ్వవిద్యాలయాలున్నాయని పలు వార్తా కథనాలు సూచిస్తున్నాయి. అమెరికా ప్రభుత్వం తన స్థూల జాతీయోత్పత్తిలో ఆరు శాతం పైగా విద్యపై ఖర్చు చేస్తున్నది. కిండర్ గార్డెన్ నుండి ప్రాథమిక స్థాయి,ఆ పైస్థాయి వరకు ప్రతీ ఉపాధ్యాయుడు కేవలం 15 మందికి మాత్రమే ప్రభుత్వపాఠశాలల్లో విద్యాబోధన చేయడం జరుగుతున్నది. ప్రైవేట్ యాజమాన్యం నిర్వహించే పాఠశాలల్లో సుమారు 12 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడున్నాడు. మంది పెరిగితే మజ్జిగ పలచనబడుతుందన్న చందంగా విద్యార్థుల సంఖ్య పెరిగి, బోధనా సిబ్బంది తగ్గితే,విద్యార్థులపై శ్రద్ధపెట్టలేరు. కాబట్టి విద్యార్థుల, ఉపాధ్యాయుల నిష్పత్తి హేతుబద్ధంగా ఉండాలి. అమెరికాలో ప్రీస్కూల్, ప్రైమరీ, మాధ్యమిక,ఉన్నత విద్యతో కూడిన నాలుగంచెల విద్యావ్యవస్థ అమల్లో ఉంది. అమెరికా విద్యావ్యవస్థలో ప్రయోగాత్మకమైన పద్ధతికి ప్రాధాన్యతనిస్తారు. సైన్స్,గణితం, సోషల్ స్టడీస్ వంటి అంశాలతోపాటు ఆరోగ్యవంతమైన సమాజం కోసం పోషకాహారం గురించి,లైంగిక విజ్ఞానం గురించి తప్పనిసరిగా బోధిస్తారు. అమెరికాలో కిండర్ గార్డెన్ తప్పనిసరి. ప్రాథమిక విద్యకు సంసిద్ధం చేయడానికి కె.జి విద్యాభ్యాసం తప్పనిసరి. ఆరో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు మిడిల్ స్కూల్, ఏడు నుంచి తొమ్మిదవతరగతి వరకు జూనియర్ హైస్కూల్ ఉంటుంది. సెకండరీ విద్యలో చివరిస్థాయి సీనియర్ హైస్కూల్. విశ్వవిద్యాలయాల్లో ఉన్నతమైన ప్రమాణాలు పాటిస్తుండడంతో పలు దేశాలు ఉన్నత చదువుల కోసం అమెరికాను ఆశ్రయిస్తున్నారు. అమెరికా విద్యావ్యవస్థలో పఠనానికి, పరిశోధనలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తారు. ఉన్నత స్థాయిలో విద్యార్థుల మధ్య చర్చలకు వీలు కల్పిస్తారు. దీనివలన విద్యార్థుల్లో భయంలేకుండా మాట్లాడగలిగే సామర్థ్యం, నైపుణ్యం, నాయకత్వ లక్షణాలు అలవడతాయి.ఉద్యోగాలు పొందడానికే కాదు ఎంటర్ ప్రెన్యూర్స్‌గా ఎదగడానికి అమెరికా విద్యావ్యవస్థ దోహదపడుతున్నది. అమెరికాలో ఉన్నత విద్యనభ్యసించే వారికి యేటా 25 లక్షలనుండి 50లక్షలవరకు ఖర్చవుతుంది. అమెరికా, యు.కె, జర్మనీ, కెనడా, ఫ్రాన్స్ వంటి దేశాలు అత్యుత్తమ విద్యావ్యవస్థను కలిగి ఉన్నాయి.ప్రపంచంలోని 150 అత్యుత్తమ విద్యాసంస్థల్లో ముంబయి, ఢిల్లీ, ఐఐటిలు స్థానం సంపాదించుకున్నాయి. ఐర్లాండ్,సింగపూర్,దక్షిణ కొరియాల కంటే ఉత్తమ విద్యావ్యవస్థలో చైనా వెనుకబడి ఉంది. ఎడ్యుకేషన్ ర్యాంకింగ్స్‌లో చైనా 100వ స్థానంలో ఉన్నట్టు కొన్ని గణాంకాలు సూచిస్తున్నాయి.ఉత్తమ విద్యను ప్రదర్శించే దేశాల్లో భారత్ 33వ స్థానంలోఉన్నట్లు కొన్ని నివేదికల వలన తెలుస్తున్నది. ఈ విషయంలో చైనా 65వస్థానంలో ఉన్నదని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి.ఉత్తర ఐర్లాండ్‌లో 16 సంవత్సరాల వయస్సుగల వారందరికీ విద్యను తప్పనిసరి చేశారు. ఇంగ్లాండ్‌లో 18 సంవత్సరాలలోపు గల వారికి నిర్బంధ విద్య అమలులో ఉంటుంది. చైనాలో ప్రతి ఒక్కరికీ తొమ్మిది సంవత్సరాల పాటు నిర్బంధ విద్య అమలులో ఉంటుంది. భారతదేశం లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు 10:3 నిష్పత్తిలో ఉన్నాయి.2023-24 విద్యా సంవత్సరం నుండి భారతదేశంలో కొత్త విద్యావిధానం అమల్లోకి వచ్చింది.నూతన విద్యావిధానంలో 5+3+3+4 రూపంలో నాలుగుదశల నిర్మాణానికి రూపకల్పన జరిగింది. గతంలో ఐదోవతరగతి వరకు ప్రాథమిక విద్యకొనసాగింది. ప్రాథమిక విద్యలోని కొన్నితరగతులను హైస్కూల్ విద్యలో విలీనం చేయడంవలన చిన్నవయసు గల బాలలంతా తరగతి గదివరకు ఒకే వయసుగల బాలలతో విద్యాభ్యాసం చేస్తున్నప్పటికీ మిగిలిన సమయాల్లో హైస్కూల్ వాతావరణంలో తమకంటే పెద్ద వయసు గల బాలబాలికల మధ్య ఇమడగలరా?ఏదిఏమైనప్పటికీ భారతదేశంలో విద్యావ్యవస్థ మెరుగుదల కోసం మరిన్ని వినూత్న చర్యలుఅవసరం.ఇతర దేశాల విద్యావ్యవస్థలను అధ్యయనం చేసి, మనదేశంలో కూడా అత్యున్నత ప్రమాణాలు గల చదువులకు శ్రీకారం చుట్టాలి.యువతను నైపుణ్యాల దిశగా నడిపించాలి. ●

# ఘర్షణల కట్టడికి బంగ్లాదేశ్‌లో కర్ఫ్యూ

### 1000మందికి పైగా భారత్‌కు విద్యార్థులు రాక

### నేపాల్, భూటాన్ విద్యార్థులకూ భారత్ బాసట

### చిట్టగాంగ్, ఢాకా ఎయిర్‌పోర్టులు మీదుగా విద్యార్థుల ప్రయాణం

### అంతర్జాతీయ సరిహద్దు నుంచి కూడా భారత్‌లోకి ప్రవేశించే వెసులుబాటు



**ఢాకా, జులై 20:** యూనివర్సిటీల్లో రిజర్వేషన్లపై జరుగుతున్న ఘర్షణలు తీవ్రస్థాయికి చేరి హింసగా మారడంతో భారత్‌కు చెందిన సుమారు వెయ్యిమంది విద్యార్థులు వెనక్కి వచ్చేస్తున్నారు. మరో 200 మంది విద్యార్థులు ఇప్పటికే విమానసర్వీసుల్లో ఢాకా, చిట్టగాంగ్ ఎయిర్‌పోర్టుల మీదుగా ఢిల్లీకి చేరుకున్నారు. ఢాకాలోని భారత రాయబార కార్యాలయం సుమారు 4వేల మంది విద్యార్థులతో టచ్‌లో ఉంది. అలాగే బంగ్లాదేశ్ నుంచి భారత్‌లోకి వచ్చే అంతర్జాతీయ సరిహద్దు మీదుగా విద్యార్థులు వచ్చేందుకు ఇరుదేశాల ప్రభుత్వాలు స్వేఛ్ఛా వసతులు కల్పిస్తున్నాయి. విదేశాంగశాఖ ఇప్పటికే పౌరవిమానయానశాఖ, ఇమ్మిగ్రేషన్, ఓడరేవులు, బిఎస్ఎఫ్ వంటి విభాగాలతో సంప్రదింపులు జరుపుతూ విద్యార్థులు స్వేఛ్ఛగా భారత్‌లోకి వచ్చేందుకు వీలు కల్పిస్తోంది. ఇప్పటివరకూ 778మంది రాగా మరో 200 మంది విమానసర్వీసులద్వారా వచ్చేసారు. మరో 4వేల మంది విద్యార్థులు ఇప్పటికీ బంగ్లాదేశ్‌లోని వివిధ యూనివర్సిటీల్లో చదువుతున్నారు. నేపాల్, భూటాన్ నుంచి వెళ్లిన విద్యార్థులకు కూడా భారత్ సహాయ సహకారాలు అందిస్తోంది. అనేకమంది ముందుగానే ఎయిర్ టికెట్లు బుక్‌చేసుకున్నారు. అయితే కర్ఫ్యూ కారణంగా వారు ఎయిర్‌పోర్టులకు రాలేకపోయారు. అనేక విమానసర్వీసులు కూడా రద్దయ్యాయి. ఇప్పటికీ అనేకమంది విద్యార్థులు హాస్టళ్లకే పరిమితమై ఉన్నారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని ఎక్కడా శాంతిభద్రతలకు విఘాతం కలగలేదని ప్రభుత్వం ప్రకటించింది. ఢాకాలోని భారత హైకమిషన్ అధికారులు కూడా ఆదేశ పౌరవిమానయానశాఖ అధికారులతోను, వాణిజ్య ఎయిర్‌లైన్ సంస్థలతోను సంప్రదింపులు జరుపుతున్నారు. నిరంతరాయంగా విమానసర్వీసులు ఏర్పాటు చేయాలని కోరారు. ఢాకా, చిట్టగాంగ్ ఎయిర్‌పోర్టులనుంచి మరిన్ని సర్వీసులు నడిపించాలని విమానసంస్థలకు ఆదేశాలు వెళ్లాయి. ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటా వ్యవస్థపై విద్యార్థుల్లో ఆందోళన పెరిగింది. ప్రభుత్వ సానుకూల వర్గం వ్యతిరేకవర్గాలు బాహాబాహీకి దిగాయి. రానురాను హింసపేట్రేగిపోయి జాతీయ స్థాయిలో బంద్‌లు ప్రదర్శనలకు దారి తీసింది. యూనివర్సిటీల్లోనే ఈపరిస్థితి అత్యంత ఎక్కువగా ఉంది. అశాంతి కారణంగానే వర్సిటీలన్నింటినీ మూసివేసారు. బంగ్లాదేశ్ విముక్తిపోరాటంలో పాల్గొన్న యోధుల కుటుంబాలకు 30శాతం ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించారు.

అయితే ఈస్కీం కేవలం ప్రధాన మంత్రి షేక్ హసీనా ఆవామి లీగ్‌పార్టీకి మాత్రమే మేలు చేస్తుందని, మెరిట్ ఆధారిత వ్యవస్థను కల్పించాలని వారు డిమాండ్‌చేస్తున్నారు. రానురాను పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో చివరకు సైన్యం రంగంలోకి దిగింది. ప్రభుత్వ కర్ఫ్యూను ఉల్లంఘించినవారిపై పోలీసులు కాల్పులు జరిపారు. ఈ వారంలో జరిగిన అల్లర్లలో కనీసం 115 మంది చనిపోయినట్లు తేలింది. ఈ సమస్య ప్రధాని హసీనా ప్రభుత్వానికి సవాల్‌గా పరిణమించింది. దేశవ్యాప్తంగా సైన్యం రంగంలోకి దిగింది. ఆదివారం ఉదయం పది గంటల వరకూ కర్ఫ్యూ అమలులో ఉంటుందని ఆర్మీ ప్రతినిధి షాదత్ హుస్సేన్ వెల్లడించారు.



# 22న పార్లమెంటులో ఆర్థిక సర్వే

**న్యూఢిల్లీ,జులై 20:** పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆర్థిక సర్వేను ఈనెల 22వ తేదీనే లోక్‌సభలో ప్రవేశపెడతారు. ఆ మరుసటిరోజు 23వ తేదీ కేంద్ర సమగ్ర బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెడతారు. ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థ తీరుతెన్నులు, భవిష్యత్ సవాళ్లు వంటివి ఈ సర్వేలో పొందుపరుస్తారు. ప్రధాన ఆర్థికసలహాదారు వి అనంత నాగేశ్వరన్ అధ్యక్షతన ఒక ప్రత్యేక టీమ్ ఈఆర్థికసర్వేను రూపొందిస్తుంది. ఆర్థికసర్వే పూర్తి గణాంక సమాచారం అందుబాటులోకి తెస్తుంది. ఆర్థిక వ్యవస్థలో కీలకంగా ఉన్న అనేక రంగాలకు సంబంధించిన డేటా ఉంటుంది. అలాగే ఉపాధి కల్పన, జిడిపి వృద్ధి, ద్రవ్యోల్బణం, బడ్జెట్‌లోటు కూడా కనిపిస్తాయి. భారత్ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగుతోంది. ఐఎంఎఫ్ భారత్ ఆర్థికవృద్ధి అంచనాలను 2025లతో ఏడు శాతానికి పెంచిన తరుణంలో ఆర్థికసర్వే విడుదల వుతోంది. ఆర్థికవృద్ధి అంచనాలు రివైజ్ అయ్యాయి. ఏడుశాతంగా ఉన్నట్లు ఐఎంఎఫ్ వెల్లడించింది. ప్రైవేటు వినియోగం ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో మరింతగా ఉండటంతోనే ఆర్థికవృద్ధి పెరుగుతుందని అంచనావేసారు. జూన్‌లో రిజర్వు బ్యాంకు 7.2 నుంచి ఏడుశాతం వృద్ధి ఉంటుందని ప్రకటించిన సంగతి తెలిసిందే. క్రమేపీ ఈ వృద్ధి పెరిగి ఎనిమిదిశాతానికి చేరుతుందని అంచనావేసారు. జిఎస్టీ వంటి నిర్మాణాత్మక సంస్కరణలవల్లనే ఆర్థికవృద్ధిపెరుగుతుందని వెల్లడించింది. గడచిన మూడేళ్లుగా సగటు ఆర్థిక వృద్ధిని పరిశీలిస్తే 8.3శాతంగా ఉందని తేలింది. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో 7.2శాతం ఉంటుందని ఆర్బీఐ గవర్నర్‌శక్తికాంతదాస్ పేర్కొన్నారు. గత ఏడాదిలో భారత్ ఆర్థిక వనయవస్థ ప్రపంచ వృద్ధిలో 18.5శాతం వాటాతో ఉందని ఇదొక గొప్ప విజయమని ఆయన అన్నారు.

# రోజుకు రూ.66,903 కోట్ల యుపిఐ లావాదేవీలు

### ఏటికేడాది పెరుగుతున్న యుపిఐ చెల్లింపుల వ్యవస్థ



**న్యూఢిల్లీ,జులై 20:** యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) వచ్చిన తర్వాత దేశంలో డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ ఏటికేడాది పెరుగుతూ వస్తోంది. కొత్తగా ప్రతి నెలా 60 లక్షలమంది యూజర్లు యుపిఐ పరిధిలోకి వస్తున్నారు. రూపే క్రెడిట్‌కార్డుతో యుపిఐ చెల్లింపుల వ్యవస్థ ప్రారంభించడంతో విదేశీ చెల్లింపులు సైతం జరుగుతుండటంతో యూజర్ల సంఖ్య భారీఎత్తున పెరిగింది. నేషనల్ పేమెంట్స్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డేటా ప్రకారం యుపిఐ ప్లాట్‌ఫామ్‌పై చెల్లింపులు 49శాతం ఏటికేడాది పెరిగాయి. 13.9 బిలియన్‌లావాదేవీలు జరిగినట్లు తేలింది. లావాదేవీల విలువ కూడా 36 శాతంపెరిగి 20.1 లక్షలకోట్లరూపాయలుగా ఉన్నట్లు ఎన్పీసిఐ వెల్లడించింది. సగటున రోజువారి లావాదేవీలు 463 మిలియన్లుగా ఉన్నాయి. రోజువారి లావాదేవీల సగటు మొత్తం కూడా 66,903 కోట్లుగా ఉంది. ఎన్పీసిఐ చీఫ్ ఆపరేటింగ్ అధికారి ప్రవీణా రాయ్ గణాంకాలను చూస్తే రూపే క్రెడిట్‌కార్డులు పదిశాతం పెరిగాయి. మూడేళ్లక్రితం కేవలం ఒకటిశాతం మాత్రమే ఉంటే ఇపుడు ఆసంఖ్య పదిశాతానికి పెరిగింది. ప్రతినెలలోను యుపిఐ సగటున 3నుంచి ఆరు మిలియన్ల యూజర్లు వచ్చి చేరుతున్నారని రాయ్ వివరించారు. యుఎఇ కేంద్రంగా ఉన్న అల్‌మాయా సూపర్ మార్కెట కూడా యుపిఐ చెల్లింపులు అనుమతిస్తామని ప్రకటించింది. ఎన్పీసీఐ స్వతంత్ర డైరెక్టర్ అజయ్ కుమార్ చౌదరి మాట్లాడుతూ ఈఫిల్ టవర్ వద్దకూడా ఉందని, ప్యారిస్ ఒలింపిక్స్ జరుగుతున్నందున గలేరీస్ లాఫాయెట్టి ఫ్లాగ్‌షిప్ స్టోర్‌లో కూడాయుపిఐ చెల్లింపులు అనుమతిస్తున్నారని వెల్లడించారు. మధ్యప్రాచ్యంలోని మరికొన్ని దేశాల్లోకూడా యుపిఐ పట్ల మక్కువ చూపిస్తున్నారు. ఆయా దేశాల ప్రభుత్వాలతో భారత్‌సైతం ఒప్పందాలుచేసుకుంటోంది. రానున్న రోజుల్లో సగటున రోజుకు వందకోట్ల యుపిఐ లావాదేవీలు జరుగుతాయనిచౌదరి అంచనా వేసారు. డిజిటల్ ఆర్థికవ్యవస్థవైపు ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, యువత, టెక్‌రంగ జనాభా కూడా ఇపుడు ఫిన్‌టెక్ డిజిటల్ సెక్టార్‌వైపే అడుగులు వేస్తుండటంతో యుపిఐ చెల్లింపులు భారీ ఎత్తున పెరుగుతున్నాయి.

# డిఎంకే మంత్రులందరూ డిప్యూటీ సీఎంలే!

### ఉదయనిధి స్టాలిన్ జోకులు



**చెన్నై, జులై 20:** తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కుమారుడు కేబినెట్‌మంత్రి కూడా అయిన యువజన విభాగం కార్యదర్శి ఉదయనిధి స్టాలిన్ ఉపముఖ్యమంత్రిగా పదోన్నతి పొందుతున్నారన్న ఊహాగానాలపై ఆయన శనివారం విచిత్రంగా స్పందించారు. డిఎంకె ప్రభుత్వంలోని మంత్రులంతా డిప్యూటీ సిఎంలే అనినవ్వుతూ చెప్పారు. గతంలోకూడా తాను ఇదే చెప్పానని పోస్ట్ ఏది ఇచ్చినా తనకు అన్నింటికంటే యువజన విభాగం కార్యదర్శి పదవే చాలా ఇష్టమైన పదవి అని వివరించారు. డిఎంకె ప్రస్తుత టార్గెట్ 2026 ఎన్నికల్లో తిరిగి గెలవడమేనని ఉదయనిధి స్టాలిన్ చెప్పారు. గత ఎన్నికల తరహాలోనే తామంతా ఈ సారి కూడా కష్టపడి పనిచేస్తామని గెలిచి తీరుతామని ధీమా వ్యక్తంచేసారు. ఎవరితో పొత్తులు పెట్టుకున్నా తమ నేతలు గెలుస్తారని తమ ముఖ్యమంత్రి ఎంకెస్టాలిన్ తిరిగి తమిళనాడు సీఎం అవుతారని కచ్చితంగా 2026లో గెలుపు డిఎంకేదేనని ఉదయనిధి అన్నారు. సోషల్‌మీడియాలో యువజన కార్యకర్తలు ప్రతిరోజూ ఉదయం సాయంత్రం పదేసి నిమిషాల చొప్పున కేటాయించాలని కోరారు.

# ప్రధాని మోడీకి ఎలాన్ మస్క్ అభినందనలు

### 'ఎక్స్'లో పదికోట్ల ఫాలోవర్ల మార్కు దాటిన ప్రధాని మోడీ




**న్యూయార్క్, జులై 20:** ప్రపంచ వ్యాప్తంగా విశేష ప్రాచుర్యం పొందిన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో అత్యధిక ఫాలోవర్లుకలిగిన ప్రపంచ నేతగా రికార్డు సాధించిన ప్రధానిమోడీకి టెస్లా అధినేత, ఎక్స్ అధినేత ఎలాన్‌మస్క్ శుభాకాంక్షలు తెలిపారు. అత్యధిక ఫాలోవర్లతో ఉన్న ప్రధాని మోడీకి కంగ్రాట్స్ అంటూ ట్వీట్‌చేసారు. ఈనెల 14న ఎక్స్‌లో మోడీ ఫాలోవర్ల సంఖ్య పదికోట్లు దాటింది. ఈ విషయాన్ని ప్రధాని మోడీ స్వయంగా వెల్లడించారు. దీనితో ఎక్స్‌లో అత్యధిక ఫాలోవర్లు కలిగిన జాబితాల్లో అగ్రస్థానంలో నిలిచారు. గ్లోబల్ సెలబ్రిటీలైన టేలర్ స్విఫ్ట్‌కు 95.3 మిలియన్ ఫాలోవర్లు ఉండగా లేడీ గాగాకు 83.1 మిలియన్లు, కిమ్ కర్దాషియన్‌కు 75.2 మిలియన్లమంది ఫాలోవర్లు ఉన్నారు. ఇక రాజకీయ నేతల్లో అమెరికా అధ్యక్షుడు బైడెన్‌కు 38.1 మిలియన్లమంది ఫాలోవర్లు ఉండగా దుబాయ్‌కి చెందిన షేక్ మహ్మద్‌కు 11.2 మిలియన్ల మంది ఫాలోవర్లున్నారు. అలాగే పోప్ ఫ్రాన్సిస్‌కు 18.5మిలియన్ల మంది, క్రికెటర్ విరాట్‌కోహ్లీకి 64.1 మిలియన్లు, బ్రెజిల్ ఫుట్‌బాల్ స్టార్ నేమార్ జూనియర్‌కు 63.6 మిలియన్లు,బాస్కెట్ బాల్ దిగ్గజం లెబ్రాన్ జేమ్స్‌కు 52.9 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఢిల్లీముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు 2.75 కోట్లమంది, కాంగ్రెస్‌నేత రాహుల్ గాంధీకి 2.64 కోట్లమంది చొప్పున ఫాలోవర్లు ఉన్నట్లు ఎక్స్ తన సర్వేలో వెల్లడించింది.

# 'ఉగ్ర' కట్టడికి 500 మంది పారాకమాండోలు



**న్యూఢిల్లీ,జులై 20:** జమ్ముకాశ్మీర్‌లో జవాన్లపై జరుగుతున్న ఉగ్రదాడులు ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ దాడుల్లో సైనికులు ప్రాణాలు కోల్పోతున్నారు. జమ్ము, రాజౌరి, పూంఛ్, రియాసి, కథువా జిల్లాలు ఉగ్రవాదులకు కేంద్రాలుగా మారుతుండటంతో భద్రతా దళాలు గాలింపు చర్యలు ముమ్మరంచేసాయి. జమ్ములో శిక్షణపొందిన పాకిస్తానీ ఉగ్రవాదుల చొరబాటు దృష్ట్యా భారత సైన్యం ఆ ప్రాంతంలో భారీగా మొహరించి సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తోంది. ఉగ్రవాదులను వేటాడేందుకు దాదాపు 500 మంది పారా స్పెషల్‌ఫోర్సెస్ కమాండోలను ఆప్రాంతంలో మొహరించినట్లు రక్షణవర్గాలు తెలిపాయి. ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు కూడా తమ చర్యలను వేగవంతంచేసాయి. ఉగ్రవాదులకు మద్దతిచ్చేవారిపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లుగా అధికారులు వెల్లడించారు. పాకిస్థాన్ దురాక్రమణలను ఎదుర్కోవడానికి ఇప్పటికే నాలుగువేలమంది భద్రతా దళాలను మొహరించామని అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా ఉగ్రవ్యతిరేక ఆపరేషన్లలో భాగంగా భద్రతా దళాల సంసిద్ధతను సమీక్షిం చేందుకు ఆర్మీచీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది జమ్ముకశ్మీర్‌లో పర్యటిస్తున్నారు. జమ్ములో ఇటీవలజరిగిన దాడుల్లో ఉగ్రవాదులు గెరిల్లా యుద్ధ వ్యూహాలు వారివద్ద ఉన్న అత్యాధునిక ఆయుధాలను బట్టి వారు సాధారణ ఉగ్రవాదులు కాదని అధికారులు అన్నారు. వారిలో కచ్చితంగా కొందరు మాజీ పాక్ ఆర్మీ సైనికుల హస్తం ఉండొచ్చని ఇంటెలిజెన్స్ అధికారులు అనుమానిస్తున్నారు. మాజీ డిజిపి డాక్టర్‌ఎస్పీ వైద్‌మాట్లాడుతూ జమ్ములో ప్రస్తుతపరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయన్నారు. ఈ సమయంలో తక్షణం చర్యలు అవసరమనికొందరు పాకిస్థాన్ ఆర్మీ మాజీ సైనికులు స్థానిక ఉగ్రవాద గ్రూపులకు మార్గనిర్దేశం చేస్తున్నారని సమాచారం ఉందన్నారు. గతవారంలోనే జమ్ముకాశ్మీంలోని దోడా జిల్లాలో ఉగ్రవాదులు భద్రతా బల గాలకు మధ్య జరిగిన కాల్పుల్లో ఓ అధికారి సహా నలుగురు ఆర్మీసైనికులు అమరులయ్యారు. మరి కొందరు పోలీసులు గాయపడ్డారు.



# వీధికుక్కల నియంత్రణకు ఏడుగురు ఐఎఎస్‌లతో కమిటీ

**భోపాల్, జులై 20:** వీధికుక్కల బెడదను తగ్గించేందుకు మధ్యప్రదేశ్‌ప్రభుత్వం ఏడుగురు సీనియర్ ఐఎఎస్ అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. కుక్కల బెడద కేవలం వీధులు నివాసప్రాంతాల్లోనే కాకుండా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రదేశాల్లో ఎక్కువగా ఉండటంతో సాధారణ పరిపాలనాశాఖ ఈమేరకు ఉత్తర్వులు జారీచేసింది. ఈ కమిటీలో ఐఎఎస్ అధికారులతోపాటు మొత్తం 15మంది సభ్యులు ఉన్నారు. రాష్ట్రంలో సంవత్సర కాలంలో 21వేల కుక్కకాటుకేసులు నమోదవుతున్నాయి. ఆసుపత్రులు అందించిన సమాచారంప్రకారం 2022లో 8124 కేసులు నమోదుకాగా వాటిసంఖ్య 2023 నాటికి రెండురెట్లు అధికంగా పెరిగి 16,387కి పెరిగింది. ఒక్కభోపాల్‌లోనే రోజుకు సగటున 55 కేసులునమోదవుతున్నాయి. దీనిపై ప్రభుత్వం కమిటీ వేయడాన్ని విపక్షం విమర్శించింది. ఇది ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తిచూపుతున్నదని విపక్షం పేర్కొంది. అయితే జంతు సంరక్షణ సంస్థలు ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించాయి. ఉన్నతాధికారులు మంచి నిర్ణయాలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరాయి. ఇదే విషయంపై రాష్ట్ర పశుసంవర్ధకశాఖమంత్రి లఖన్‌పటేల్ మాట్లాడుతూ సమాచారాన్ని క్షుణ్ణంగాపరిశీలించాకనే ఈ నిర్ణయం తీసుకున్నామని ప్రజల ప్రాణాలు రక్షించడమే మా బాధ్యత అందుకే ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు.

# అధికమరణాల నివేదికపై కేంద్రం ధ్వజం

### అధ్యయన నివేదిక తప్పు అన్న ఆరోగ్యశాఖ



**న్యూఢిల్లీ,జులై 20:** నాలుగేళ్లక్రితం యావత్‌ప్రపంచాన్ని వణికించిన కొవిడ్ మహమ్మారి కారణంగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. భారత్‌లోనూ ఈ వైరస్ కారణంగా 5.3 లక్షలమంది మృతిచెందారు. అయితే కొవిడ్ సమయంలో భారత్‌లో మరణాలసంఖ్య నివేదించిన దానికన్నా చాలా ఎక్కువగా ఉన్నట్లు ఒక అంతర్జాతీయ అధ్యయనం తాజాగా వెల్లడించింది. 2020లో 11.9 లక్షల అధికమరణాలు చోటుచేసుకున్నట్లు వెల్లడించింది. ఈ అధ్యయనంపై కేంద్ర ఆరోగ్యశాఖ తీవ్రంగా మండిపడింది. ఇది తప్పుదోవ పట్టించే నివేదిక అని కొట్టిపారేసింది. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ సహా పలు విశ్వవిద్యాలయాలకు చెందిన పరిశోధకులు ఈ అధ్యయనం నిర్వహించారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5ను విశ్లేషించి భారత్‌లో కరోనా విజృంభణ సమయంలో అత్యధిక మరణాలు చోటుచేసుకున్నట్లు నివేదికలో వెల్లడించారు. కొన్ని మీడియా కథనాలు ఈ అధ్యయనం ప్రచురించడంతో కేంద్రారోగ్య మంత్రిత్వశాఖ దీన్ని ఖండిస్తూ ప్రకటన విడుదలచేసింది. ఆ అధ్యయనంచేసిన అంచనాలు తప్పుదోవ పట్టించేవిగా ఉన్నాయని లోపభూయిష్టమైన పద్ధతిలో వారు చేసిన అధ్యయనం ఆమోదయోగ్యం కాదని ప్రకటించింది. జాతీయ కుటుంబ ఆరోగ్య ర్వే నుంచి సేకరించిన సమాచారం మొత్తం దేశానికి ఆపాదిం చలేమని, అంతేకాక దేశంలోని సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ అత్యంత విశ్వసనీయమైనదని వెల్లడించింది. దేశంలో 99శాతం మరణాలు ఇందులో రికార్డు అవుతాయని దీనిప్రకారం 2019తో పోలిస్తే 2020లో మరణాలు 4.74 లక్షలుపెరిగాయి. అంతకుముందు రెండేళ్లలోను అంటే 2018లో 4.86 లక్షలు, 2019లో 6.90 లక్షలు పెరిగినట్లు తేలింది. మరణాల్లో ఇలాంటి అత్యధిక పెరుగుదల నమోదయిందని, అయితే అధికంగా నమోదయిన మరణాలన్నింటికీ కొవిడ్‌మహమ్మారి కారణమని చెప్పలేమని, ఇతరత్రా ఆరోగ్య సమస్యలూ ఉంటాయని ఆరోగ్యశాఖ వెల్లడించింది.



# రష్యాతో యుద్ధాన్ని ముగిస్తా

### జెలెన్‌స్కీకి ట్రంప్ హామీ

**వాషింగ్టన్, జులై 20 :** చర్చల ద్వారా రష్యాతో జరు గుతున్న ఘర్షణ ఆగేలా చూస్తానని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి డొనాల్డ్ ట్రంప్ భరోసా ఇచ్చారు. తమ మధ్య మంచి సంభాషణ జరిగిందని వెల్లడించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 'జెలెన్‌స్కీ, నేను ఫోన్‌లో మాట్లాడుకున్నాం. రిపబ్లికన్ పార్టీ జాతీయ సదస్సు విజయవంతమైనందుకు ఆయన నాకు అభినందనలు తెలిపారు. అలాగే నాపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు' అని తెలిపారు. నవంబర్‌లో జరిగే ఎన్నికల్లో గెలిస్తే జనవరిలో అధికారం చేపట్టక ముందే ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగిస్తానని ట్రంప్ వెల్లడించారు. 2022లో తాను అధికారంలో ఉండి ఉంటే, అసలు ఈయుద్ధం జరిగేది కాదన్నారు. చర్చల ద్వారా యుద్ధాలను ముగించి, శాంతిని తీసుకువస్తానని తెలిపారు. జెలెన్‌స్కీ కూడా ఈ ఫోన్‌కాల్ గురించి పోస్టు పెట్టారు. రష్యా ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు అమెరికా అందిస్తోన్న సహకారంపై కృతజ్ఞతతో ఉంటా మన్నారు. అయితే తమ నగరాలపై రష్యా దాడులు కొనసాగుతున్నాయని చెప్పారు. శాంతి చర్చలకు తాము సుముఖంగా ఉన్నామని తెలిపారు.

### చైనాలో ఆకస్మిక వరదలు..

# వంతెన కూలి 11 మంది మృతి

**బీజింగ్, జులై 20:** ఆకస్మిక వరదల కారణంగా హైవేపై ఉన్న వంతెన కూలిన ఘటన చైనాలోని షాంగ్సీ ప్రావిన్స్‌లో చోటుచేసుకుంది. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం ఇటీవల కురుస్తున్న ఆకస్మిక వర్షాలు, వరదల కారణంగా షాంగ్లా నగరంలోని ఝూషుయ్ కౌంటీలోని హైవేపై ఉన్న వంతెన శుక్రవారం కూలిపోయింది. వంతెన పాక్షికంగా కూలిపోవడంతో దానిపై ప్రయాణిస్తున్న 11 మంది మరణించినట్లుగా శనివారం అధికారులు పేర్కొన్నారు. కాగా, మరికొంత మందికి తీవ్ర గాయాల య్యాయి. వంతెన కింద ఉన్న నదిలో గల్లంతైన వారిని కనుగొనడానికి 736 మంది రెస్క్యూ సిబ్బంది, 76 వాహనాలు, 18 పడవలు, 32 డ్రోన్‌లను ఏర్పాటు చేసినట్లుగా అధికారులు పేర్కొన్నారు. ఇప్పటి వరకు నదిలో పడిన ఐదు వాహనాలను రెస్క్యూ బృందాలు స్వాధీనం చేసుకున్నాయని, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని శనివారం అధికారులు పేర్కొన్నారు.



# హర్యానా ఎన్నికల కోసం ఆప్ కేజ్రీవాల్ గ్యారంటీలు!

**పంచకుల(హర్యానా), జులై 20:** ఉచిత హామీలతో పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలప్రచారానికి ఆమ్ ఆద్మీ పార్టీ శనివారం శ్రీకారంచుట్టింది. ఉచిత విద్యుత్, 24 గంటల నిరంతర విద్యుత్, ఉచిత వైద్యచికిత్స, ఉచిత విద్య మహిళలకు వెయ్యి రూపాయలు చొప్పున ప్రతినెలా ప్రోత్సాహకాలు, యువకులందరికీ ఉద్యోగం వంటి ఐదు హామీలనుప్రకటించింది. ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ తరపున ఆయన భార్య సునీత కేజ్రీవాల్ ఢిల్లీ సీఎం గ్యారంటీస్ పేరుతో ముందస్తుప్రచారాన్ని ప్రారంభించారు. మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌జైలులో ఉండటంతో హర్యానాలో పార్టీ గెలుపు బాధ్యతను సునీత తీసుకున్నారు. పంచకుల టౌన్ హాలులో జరిగిన కార్యక్రమంలో కేజ్రీవాల్ గ్యారంటీలను ఆమె ప్రకటించారు.



పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఆప్ జాతీయ ప్రధాన కార్యదర్శి సందీప్ పాఠక్, రాజ్య సభ ఎంపి సంజయ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు. కాగా హర్యానాలోని మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు ఒంటరిగానే పోటీచేస్తామని ఆప్ ఇప్పటికే ప్రకటించింది. జులై 20వతేదీ అరవింద్‌కేజ్రీవాల్ ఆప్ ప్రవేశపెడుతున్న కేజ్రీవాల్ గ్యారంటీలనుప్రకటిస్తామన్నారు. ఈ ఏడాది చివరిలో హర్యానా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగాల్సి ఉంది.

# నీట్ యుజి ఫలితాలు విడుదల

**న్యూఢిల్లీ, జులై 20:** నీట్ యూజి 2024 పరీక్షలో పేపర్ లీకేజి, అవకతవకల వ్యవహారంపై దుమారం కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నగరాలు, పరీక్ష కేంద్రాల వారీగా నీట్ యూసి ఫలితాలు జాతీయ పరీక్షల సంస్థ శనివారం వెల్లడించింది. ఫలితాలను వెల్లడించేటప్పుడు విద్యార్థుల గుర్తింపు బహిర్గతం కాకుండా జాగ్రత్త పడింది. నీట్‌యూజి పరీక్షలో అవకతవకలు జరిగాయంటూ దాఖలైన 40కిపైగా పిటిషన్లపై ఇటీవల భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వైచంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఈ క్రమంలోనే నగరాలు, పరీక్ష కేంద్రాల వారీగా ఫలితాలను శనివారం మధ్యాహ్నం 12 గంటల్లోగా విడుదల చేయాలని ఎన్టీఎను ఆదేశించింది. మిగతా కేంద్రాలతో పోలిస్తే అనుమానిత పరీక్ష కేంద్రాల్లో రాసిన వారికి ఎక్కువ మార్కులు వచ్చాయా లేదా అని తెలుసుకోవడానికే ఈ జాబితాను కోరుతున్నామని తెలిపింది. ఫలితాలను ఎన్టీఎ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని, అయితే విద్యార్థుల గుర్తింపు బయటపకుండా చూడాలని సూచించింది. ఈ క్రమంలోనే ఎన్టీఎ నేడు ఫలితాలను విడుదల చేసింది. ఈ వ్యవహారంపై జులై 22న ధర్మాసనం తదుపరి విచారణ చేపట్టనుంది. ఈ యేడాది మే 5న నీట్‌యూజీ పరీక్ష జరిగింది. 571 నగరాల్లోని 4,750 సెంటర్లలో నిర్వహించిన ఈ పరీక్షకు 24లక్షల మందికి పైగా హాజరయ్యారు. ఇందులో 14 కేంద్రాలు విదేశాల్లో ఉన్నాయి.




# యూపిఎస్సీ చైర్మన్ అనూహ్య రాజీనామా!

**న్యూఢిల్లీ, జులై 20:** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మనోజ్ సోని తన పదవికి రాజీనామా చేసినట్లు సమాచారం. వ్యక్తిగత కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారి వర్గాలు వెల్లడించాయి. గతేడాది ఏప్రిల్ నెలలోనే బాధ్యతలు చేపట్టిన ఆయన ఇంకా అయిదేళ్ల పదవీ కాలం ఉండగానే అనూహ్యంగా రాజీనామా చేయడం గమనార్హం. ప్రొబెషనరీ ఐఎఎస్ అధికారి పూజాఖేడ్కర్ వివాదం వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే ఈ వివాదంతో మనోజ్ సోనీ రాజీనామాకు ఎటువంటి సంబంధం లేదని అధికారిక వర్గాలు వెల్లడించాయి. దాదాపు పదిహేను రోజుల క్రితమే ఆయన తన రాజీనామాను రాష్ట్రపతికి సమర్పించినట్లు పేర్కొన్నాయి. అయితే దీన్ని ఇంకా ఆమోదించలేదని సదరు వర్గాలు తెలిపాయి. 2017లో యూపిఎస్సీ కమిషన్‌లో సభ్యుడిగా చేరి గతేడాది మే నెలలోచైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేశారు. 2029 మే 15 వరకు ఆయన పదవీకాలం ఉంది. అయితే చైర్మన్ పదవి చేపట్టడానికి ఆయన ముందునుంచి సుముఖంగా లేరని సమాచారం. తనను ఈ బాధ్యతల నుంచి రిలీవ్ చేయాలని గతంలోనే ఓ సారి అభ్యర్థించినట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఇకపై ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణించాలని సోనీ కోరుకుంటున్నట్లు తెలిపాయి. యూపిఎస్సీ చైర్మన్ పదవికిముందు ఆయన గుజరాత్‌లోని డా.బాబా సాహెబ్ అంబేద్కర్ ఓపెన్ యూని వర్సిటీలో వరుసగా రెండుసార్లు విసిగా సేవ లందించారు. అఖిలభారత సర్వీసులైన ఐఎఎస్, ఐఎఫ్ఎస్, ఐపిఎస్ తదితర ఉద్యోగులను ఎంపిక చేసేందుకు యూపిఎస్సీ ఏటా సివిల్స్ సర్వీసెస్ పరీక్ష నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ పరీక్షతోనే ఐఎఎస్‌కు ఎంపికైన ప్రొబెషనరీ ఐఎఎస్ అధికారిణి పూజాఖేడ్కర్ ఇటీవల అధికార దుర్వినియోగం, అవకతవకలకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలు తీవ్ర దుమారం రేపాయి. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేపట్టిన యూపిఎస్సీ ఆమెకు షోకాజ్ నోటీసు జారీ చేసింది.



# ప్రమాదస్థాయిలో యనమదుర్రు డ్రైన్



అత్తిలి ప్రభాతవార్త: గణపవరం మండలం, పిప్పర గ్రామంలో ఎనమధుర్రు డ్రైన్ ప్రమాద స్థాయిలో ప్రవహిస్తున్నది. దీంతో పిప్పర లంక ప్రాంతం, సబ్ స్టేషన్ ప్రాంతం కోమట్లపాలెం కొత్తపేట నీట మునిగాయి.. డ్రైన్ నీటిమట్టం 15 అడుగులు దాటి ప్రమాద స్థాయికి చేరుకుంది. డ్రైన్ గట్లు కొన్నిచోట్ల బలహీనంగా ఉన్న కారణంగా మొయ్యరు సరిహద్దు వద్ద గండిపడే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.మండలంలో కోమర్రు, ఎస్ కొందేపాడు గ్రామాలలో వరి చేలు పూర్తిగా నీట మునిగాయి.పిప్పర గ్రామంలో మండల టిడిపి అధ్యక్షులు ఇందుకూరి రామకృష్ణరాజు నీట మునిగిన ప్రాంతాలను సందర్శించి ప్రజలనుఅప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిస్థితిని స్థానిక అధికారులకు తెలియజేసి సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. గణపవరం తాసిల్దార్ రాంబాబు, ఎంపీడీవో సత్యనారాయణ, ఇరిగేషన్ అధికారులు వచ్చి పరిస్థితిని పరిశీలించి ముంపు ప్రాంతాలను గుర్తించారు. పిప్పర ఎనమధుర్రు డ్రైన్ గట్టు వద్ద రామకృష్ణ రాజు ఆధ్వర్యంలో ముందు జాగ్రత్త చర్యగాఇసుక బస్తాలను సిద్ధం చేస్తున్నారు. డ్రైన్ సరిహద్దు గ్రామాల రైతులు గట్లపై పహార కాస్తున్నారు.






పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

## భారీ వర్షాలు, వరదల పట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి



భీమవరం జూలై 20 ప్రభాతవార్త : వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, ఎటువంటి దుర్ఘటనలు సంభవించరాదని స్పష్టం చేశారు. రెవెన్యూ మున్సిపల్, పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖల, విద్యుత్, ఫైర్, తదితర శాఖల నిరంతరం వరద పరిస్థితులను పర్యవేక్షించాలాన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు సమాచారం అందించాలని సూచించారు. లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, రాకపోకలకు యిబ్బందులు రాకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, కాలువలు, డ్రైయిన్లు, చెరువులలో ఎవరు దిగకుండా సూచనలు చేయాలని తెలిపారు. పంట పొలాలు ముంపుకు గురి కాకుండా సాగునీటి కాలువలు, డ్రైయిన్స్ లో గుర్రపు డెక్కను వెంటనే తొలగించాలని జల వనరుల శాఖ అధికారులను ఆదేశించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులను, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. వర్షాల పట్ల జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ, అవసరమైన చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. వరదల సమయంలో ప్రజలు పాము, తేలు

7వ పేజీలో

# వరద బాధిత కుటుంబాల ఇంటివద్దకు భోజనం అందించాలి

- బాధితులకు మెరుగైన సేవలందించాలి
- సహాయక చర్యలలో అలసత్వాన్ని సహించం
- రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి





వేలేరుపాడు, ప్రభాతవార్త : వరద బాధిత కుటుంబాలకు ఇంటివద్దకు భోజనం అందించాలని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు. వేలేరుపాడు మండలంలో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన అనంతరం మేడేపల్లిలోని గ్రామ సచివాలయంలో శాసనసభ్యులతో కలిసి వరద సహాయక చర్యలపై అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ జిల్లాలో వర్షాలు మరో రెండురోజుల పాటు కురిసే అవకాశం ఉన్న దృష్ట్యా అధికారులు వరద సహాయక చర్యలపై పూర్తి స్థాయి దృష్టి కేంద్రీకరించి, బాధ్యతతో నిర్వహించాలన్నారు. వరదల కారణంగా బాధితుల ఇళ్ళు దెబ్బతిని, సామానులు వరద నీటిలో కొట్టుకుపోయాయన్నారు. బాధిత కుటుంబాలకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి బోజనాలను వారి ఇంటివద్దకు అందించాలన్నారు. అందుకు అవసరమైన నిత్యావసర సరుకులను వంట చేసే ఏజెన్సీ వాళ్లకి అందించాలన్నారు. ఆహారాన్ని బాధితులకు సక్రమంగా అందించే విషయం పరిశీలించేందుకు ప్రతీ గ్రామంలోను ఆ గ్రామానికి చెందిన వి ఆర్ ఓ , పంచాయతీ సెక్రటరీ, గ్రామంలోని ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థల వారితో కమిటి ఏర్పాటుచేయాలన్నారు. ప్రతీ బాధిత కుటుంబానికి ఎటువంటి ఫిర్యాదులు లేకుండా ఆహారాన్ని అందించడం ఈ కమిటీల బాధ్యతన్నారు. ఉదయం అల్పాహారంతో పాటు టీ కూడా అందించాలన్నారు. చిన్న పిల్లలు ఉన్న ఇళ్లకు పాలు సరఫరా చేయాలన్నారు. త్రాగునీరు కొరత లేకుండా ప్రతీ ఇంటికి వాటర్ ప్యాకెట్ల బస్తాను అందించాలని, అంతేకాక ట్యాంకర్ల ద్వారా మంచినీటి ప్రతీ గ్రామంలోనూ అందించాలన్నారు. పూర్తి స్థాయిలో దెబ్బతిన్న ఇళ్ల వారికి టార్పాలిన్లు అందించాలన్నారు. ప్రసవ సమయానికి దగ్గరగా ఉన్న గర్భిణీలను అత్యవసరంగా దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని, పిల్లలు,



వృద్ధులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. పశువులకు అవసరమైన పశుగ్రాసం అందించాలని పశుసంవర్ధక శాఖాధికాలను మంత్రి ఆదేశించారు. గ్రామాల మధ్య రోడ్లు దెబ్బతిన్న కారణంగా రాకపోకలకు అంతరాయంతో సహాయ చర్యలకు ఆటంకం కలగుండా కనెక్టివిటీ రోడ్లను అత్యవసరంగా మరమత్తులు నిర్వహించాలన్నారు. వరద ప్రభావిత గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డీఎంహెచ్ ఓ ను మంత్రి ఆదేశించారు. సహాయక చర్యలు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రువర్యులు ఆదేశించారని, సహాయక చర్యలలో సిబ్బంది ఎటువంటి అలసత్వాన్ని వహించినా తీవ్రంగా పరిగణించడం జరుగుతుందని మంత్రి హెచ్చరించారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యావేణి, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఎం. సూర్యతేజ, శాసనసభ్యులు చిర్రి బాలరాజు, చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్ కుమార్, జంగారెడ్డిగూడెం ఆర్డీఓ కె. అద్దయ్య , జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాధ్, జిల్లా పౌర సరఫరాల



శాఖాధికారి ఆర్.ఎస్.సత్యనారాయణ రాజు, జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ మంజుభార్గవి, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ సత్యనారాయణ, ప్రభృతులు పాల్గొన్నారు.

## నేడు వేలేరుపాడులో పర్యటించనున్న ఏలూరు ఎంపీ

**ఏలూరు సిటీ, ప్రభాతవార్త :** ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ ఈనెల 21వ తేదీ ఆదివారం వేలేరుపాడు మండలంలో పర్యటించనున్నారు. ఉదయం 6 గంటలకు ఏలూరు నుండి బయలుదేరి ఉదయం 7.30 గంటలకు జంగారెడ్డిగూడెం చేరుకుంటారు. అనంతరం ఉదయం 8.30 గంటలకు జంగారెడ్డిగూడెం నుండి బయలుదేరి ఉదయ 9.30 గంటలకు వేలేరుపాడు మండలం కమ్మవారిగూడెం చేరుకుని వరద బాధిత ప్రాంతాలను పరిశీలించి బాధితులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తారు. తిరిగి ఉదయం 11.30 గంటలకు కమ్మవారిగూడెం నుండి బయలుదేరి మధ్యాహ్నం 12.30 గంటలకు జంగారెడ్డిగూడెం చేరుకుంటారు. తిరిగి మధ్యాహ్నం 2.00 గంటలకు జంగారెడ్డిగూడెం నుండి బయలుదేరి మధ్యాహ్నం 3.00 గంటలకు ఏలూరు చేరుకుంటారు.

## ఆసుపత్రిలో నెంబర్ వన్‌గా సేవలందించాలి

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి చింతలపూడి, పోలవరం, గోపాలపురం నియోజకవర్గాలకు అందుబాటులో ఉన్న ఆసుపత్రిగా ఉండటంతో ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఉత్తమ సేవలందిస్తూ రోగులకు సరైన వైద్యం అందించాలని, ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలని, జిల్లాలోనే నెంబర్ వన్ ఆసుపత్రిగా సేవలందిస్తూ గుర్తింపు పొందాలని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ కోరారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఎమ్మెల్యే రోషన్ సందర్శించిన సందర్భంగా వైద్య సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బేబి కమల వైద్యులను పరిచయం చేశారు.

## ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేసిన పెద్దవాగు. వరద లో చిక్కుకుని పశువులు మృతి

వేలేరుపాడు, జులై 19 ప్రభాత వార్త : ఇటీవల కురిసిన వర్షానికి కాలువలు, ప్రాజెక్ట్ లు నిండాయి.దీంతో పేదవాగులోకి భారీగా నీరు చేరడంతో పెద్దవాగు ప్రాజెక్ట్ గేట్ లు తెరచి నీరు కిందికి వదిలారు.రహదారులు అన్ని వరదనీటిలో కొట్టుకుపోయాయి.దీంతో ఇటుగా వెళ్తున్న కారు అదుపుతప్పి కొట్టుకు పోయిన ఐదుగురు కోసం గ్రామస్థులు ప్రవాహాన్ని కొంతసేపు అవి కాపాడుదాం అనుకున్నారు.పెద్దవాగు గేట్ లు మూసి వేశారు. గ్రామస్థులు అందరు వారిని కాపాడారు. ఈ లోగా మూసుకున్న పెద్దవాగు గేట్ లు తెరుచుకోకుండా స్థంభించాయి. కొంత సమయానికి గేట్ ల పై నుండి వరదనీరు ప్రవహించి మూడు చోట్ల పెద్దవాగు గండి పడింది. ఈ





విషయం తెలుసుకున్న, అల్లూరి నగర్, మేడేపల్లి, కమ్మరిగూడెం, వూటగుంపు, కోయ మాదారం, రాళ్లపూడి గ్రామాల ప్రజలు పెట్టి బేడా సర్దుకుని ఇంటి పై కప్పులపై తల దాచుకుని భయం గుప్పెట్లో రాత్రంతా గడిపారు.ప్రవాహానికి పలు గ్రామాల్లో మూగ జీవులు వున్నచోటే మరణించాయి.ఆసి లక్ష్మయ్య, కరటం రమేష్ అనే రైతుల పశువులు కట్టేసిన చోటే మరణించాయి.మరి కొన్ని గ్రామాల్లో ఇల్లు నామరూపాలు లేకుండా పునాధులతో కొట్టుకుపోయాయి.రహదారులు, కరెంట్ స్థంబాలు, మోటర్ లు ఇలా ఆస్థి నష్టం ఎక్కువగానే ఉందని చెప్పవచ్చు. రాత్రంతా భయం గుప్పెట్లో బ్రతికాం అని మాకు పునరావాసం,నష్టం పరిహారం ఇవ్వాలని ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

## వాగు గండి వల్ల 12 గ్రామాలకు నష్టం

### మంత్రి పార్థసారథి

వేలేరుపాడు, ప్రభాతవార్త : పెదవాగు కు ఆకస్మిక వరదల కారణంగా ఏలూరు జిల్లాలో 12 గ్రామాల తీవ్రంగా దెబ్బతిన్నాయని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. వేలేరుపాడు మండలంలో శనివారం వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి, వరద సహాయక చర్యలపై అధికారులతో సమీక్షించిన అనంతరం పాత్రికేయులతో మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ పెదవాగు ప్రాజెక్ట్ ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాలలో ఉన్నదని, ప్రాజెక్ట్ నిర్వహణ తెలంగాణా ప్రభుత్వం . సాధారణ వర్షపాతం కంటే మూడింతలు ఎక్కువ వర్షపాతం నమోదైందన్నారు. గత మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రాజెక్ట్ లో అధికంగా వరద నీరు నీరు చేరుకోవడంతో పెదవాగు ప్రాజెక్ట్ 200 మీటర్ల మేర దెబ్బతినడంతో, వరదనీరు వేలేరుపాడు, కుక్కునూరు మండలంలోని 7 గ్రామ పంచాయతీలకు చెందిన 12 గ్రామాలు వరద తీవ్రతకు దెబ్బతిన్నాయన్నారు. ప్రాధమిక అంచనాల ప్రకారం వరదల కారణంగా 7 వేల 450 ఎకరాలలో వరి పంట దెబ్బతిన్నదని, 290 ఎకరాల్లో వరి నారుమళ్లు దెబ్బతిన్నాయన్నారు. 106 ఎకరాల్లో ఉద్యానవనాలు పంటలు దెబ్బతిన్నాయన్నారు. రోడ్లు భవనాల శాఖకు సంబంధించి 5 కిలోమీటర్ల మేర 126 ప్రదేశాలలో రోడ్లు దెబ్బతిన్నాయని, 4 కోట్ల రూపాయలు నష్టం వాటిల్లిందన్నారు. త్రాగునీటి వనరులకు సంబంధించి 32 మోటార్లు



దెబ్బతిన్నాయని 23 లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందన్నారు. వరద నీరు తగ్గిన వెంటనే నష్టాలపై గణన చేపట్టడం జరుగుతుందన్నారు. వరదలలో నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు. గత 3 రోజులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి వరద పరిస్థితిపై జిల్లా యంత్రాంగాన్ని, ప్రజాప్రతినిధులను ఎప్పటికప్పుడు వివరాలను అడిగి తెలుసుకుంటున్నారన్నారు. బాధితులకు పూర్తి స్థాయిలో సహాయ కార్యక్రమాలు అందించాల్సిందిగా అధికారులను, సిబ్బందిని ఆదేశించడం జరిగిందన్నారు. బాధిత కుటుంబాలకు కార్యకర్తల సహాయంతో సేవలు అందిస్తున్నందుకు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజును ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి అభినందించారు. శాసనసభ్యులు చిర్రి బాలరాజు, చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్ కుమార్, ప్రభృతులు పాల్గొన్నారు

## బాబా ఆలయంలో సత్కారం



ప్రభాతవార్త నరసాపురం : నర్సాపురం నియోజకవర్గ శాసనసభ్యునిగా బొమ్మిడి నాయకర్ విజయం సాధించాలని బేతపూడి గ్రామం ఏలుబండి సాయిబాబు మరియు సత్య దంపతులు భీమవరం మండలం యనమదురు గ్రామంలో ఉన్న శ్రీ శక్తిశ్వర స్వామి వారిని మొక్కుకున్నారు.ఈరోజు నర్సాపూరం శాసనసభ్యులు లిబొమ్మిడి నాయకర్ సమక్షంలో ఆలయాలంలో 108 కొబ్బరికాయలు కొట్టి మోక్కుబడి ని చెల్లించుకున్నారు. అనంతరం నాయకర్ గారికి ఘనంగా సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు

## కట్ట తెంచుకున్న పెద్దవాగు, కొట్టుకుపోయిన జీవితాలు.

### మూడు రోజుల నుండి అంధకారంలోనే అల్లూరినగర్, కమ్మరిగూడెం కోయమాదారం గ్రామాలు.



వేలేరుపాడు, జులై 20 ప్రభాత వార్త : కట్ట తెంచుకున్న పెద్దవాగు ప్రజల జీవితాల్లో వెలుగు లేకుండా చేసింది.పూర్తిగా గత మూడు రోజులనుండి పది గ్రామాల ప్రజలు కరెంట్, తిండి తిప్పలు లేక అంధకారంలోనే వుంటున్నారు. ఈ వాగు చేసిన ఆస్థి నష్టం కొన్ని వేల ఎకరాల్లో వుంది. అల్లూరినగర్, మేడేపల్లి కోయ మాధవరం గుల్లవై గ్రామాల వాగు పక్క పొలాలు చాలా వరకు నామరూపాలు లేకుండా పోయాయి. కొన్ని ఇసుక మేటలు వేసాయి. ఈ ఇసుకని తీయటానికి ఒక రైతుకి లక్ష రూపాయలు వరకు పడుతుందని అంచనా. కొన్ని చోట్ల ఇల్లు నామరూపాలు లేకుండా పోయాయి. రహదారులు, కరెంట్ స్థంబాలు ఊహించని స్థాయి లో కొట్టుకుపోయాయి.ఒక పక్క అధికారులు కరెంట్ ని పునరుద్దరణ చేయటానికి నానా తంటాలు పడుతున్నారు. భోజనాలు, మంచినీటి ట్యాంకర్ లు కూడా ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నారు.కమ్మరి గూడెం, వూటగుంపు కు రాకపోకలు లేకపోవడంతో తెలంగాణ నుండి సహాయ సహకారాలు అందుతున్నాయి. ఎంత నష్టపరిహారం ఇచ్చినా కూడా తీరని నష్టం జరిగిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## గుండె రోగులకు సేవలందించడం సంతోషం - ఎమ్మెల్యే రోషన్‌కుమార్




**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** పీవీఆర్ గుండె, మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వారు గుండె రోగులకు జంగారెడ్డిగూడెం ప్రభుత్వాసుపత్రిలో ప్రతీ సోమవారం ఉచితంగా రోగులకు వైద్య సేవలందించడం చాలా సంతోషంగా ఉందని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో శనివారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, పీవీఆర్ గుండె, మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వారి గుండె వ్యాధుల అవుట్ పేషెంట్ విభాగానికి ఎమ్మెల్యే రోషన్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాకటర్ బేబి కమల అధ్యక్షతన సభ జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రోషన్‌కుమార్ మాట్లాడుతూ ఇది చాలా శుభపరిణామమని పేర్కొన్నారు. వారం రోజుల కిందట చింతలపూడిలో పీవీఆర్ ఆసుపత్రి వారు ఇదే విధంగా ఉచిత వైద్య సౌకర్యాలను ఏర్పాటు చేశారన్నారు. ఈ ఆసుపత్రి వారు ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యం అందించాలని కోరారు. పీవీఆర్ ఆసుపత్రి అధినేత పీవీఆర్.చౌదరి మాట్లాడుతూ రోగులకు అత్యుత్తమ సేవలందించడమే తమ ఆసుపత్రి లక్ష్యమన్నారు.అవసరమైన రోగులకు విజయవాడలోని ఆసుపత్రిలో వైద్య సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రముఖ కార్డియాక్ సర్జన్ డాక్టర్ గుంటూరు వరుణ్ మాట్లాడుతూ గుండెవ్యాధి రోగులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణ, చెరుకూరి శ్రీధర్, కౌన్సిలర్లు వలవల తాతాజీ, కరుటూరి రమాదేవి, డాక్టర్ దండమూడి ప్రసాద్, పరిమి సత్తిపండు, అలుగు ఆనంద్ శేఖర్, పాలపర్తి శ్రీనివాస్, ఆర్ఎం డాక్టర్ రాము తదితరులు ప్రసంగించారు. ఆసుపత్రిలో వివిధ వైద్య విభాగాలను ఎమ్మెల్యే రోషన్‌కుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బేబి కమల ప్రారంభించారు. గుండె వ్యాధుల రోగులకు ఎమ్మెల్యే రోషన్ పలకరించారు.

## ఆదమరిస్తే అంతే సంగతులు - తృటిలో తప్పిన ప్రమాదం



పాలకోడేరు ప్రభాత వార్త ( జూలై 20 ): పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరు మండలం గొల్లలకోడేరు గ్రామానికి మరియు పాలకోడేరు గ్రామానికి మధ్యన ఉన్న వంతెన పెను ప్రమాదంగా ఉన్నది. వంతెనపైన గుంతలు ఉండడంతో వర్షాలు రావడంతో ఆ గుంతలు కనిపించక చాలామంది వాహనదారులు ఆ గుంతలలో పడి తీవ్ర గాయాలు పాలవుతున్నారు. ఇప్పటికైనా స్థానిక నేతలు మరియు అధికారులు వెంటనే ఆ గుంతలు పూడ్చి చర్యలు తీసుకోవాల్సిందిగా వాహనదారులు కోరుతున్నారు.

## ఘనంగా బ్యాంక్ ఆఫ్ బరోడా ఆవిర్భావ దినోత్సవం



జీలుగుమిల్లి-ప్రభాతవార్త : మండల కేంద్రం జీలుగుమిల్లి బ్యాంక్ ఆఫ్ బరోడా 117వ ఆవిర్భావ దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ ఆర్ పి రాజు మాట్లాడుతూ వినియోగదారులకు అందించే సేవలో భాగంగా పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని కాగిత రహిత సేవలకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. తమ బ్యాంకు ద్వారా వినియోగదారులకు నాణ్యమైన బ్యాంకు సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అంతకుముందు బ్యాంకు వ్యవస్థాపకులు సాయాజీరావు గైక్వాడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు స్వీట్లు అందించి, స్టీల్ వాటర్ డ్రమ్ములు అందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్యాట్ మేనేజర్ వీర బ్రహ్మం, డి వేణుగోపాల్, బ్యాంకు సిబ్బంది కే కిషోర్, సత్యనారాయణ, కృష్ణ బాబు, ఉపాధ్యాయులు వి శాంతకుమారి, జీ పేరమ్మ, పి అంజలీదేవి, గంగ చెల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అత్తిలి మండలం లో 2600 ఎకరాలు నీటమునక



అత్తిలి - జులై 20 (ప్రభాత వార్త )అత్తిలి మండలం వరిగెడు, తిరుపతిపురం, ఆరవల్లి, దంతుపల్లి గ్రామాల లో వరిచేలు ను వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారు. అధిక వర్షాల వలన అత్తిలి మండలంలో 2600 ఎకరాలు ఊడ్చిన వారి పంట నీటిలో మునిగిపోయిందని , 120 ఏకరాలలో నారుమడులు నీరముని గాయని వ్యవసాయాధికారి టికె రాజేష్ తెలిపారు. నీట మునిగిన 5 రోజుల లోపు వరి నారు మడి నుండి నీటిని పూర్తిగా బయటకు తీసి, 5 సెంట్ల నారుమడికి ఒక కిలో యూరియా, ఒక కిలో యమ్ ఓ పి వేసుకోవడం వలన కొత్త ఆకు వచ్చి నాట్లు వేయడానికి అంది వస్తుందని తెలిపారు. మొక్క నిలదొక్కుకున్న తరువాత 1 గ్రా కర్బెండిజమ్ లేదా 2 గ్రా కర్బెండిజమ్ మాంకొజేబ్ మిశ్రమము పై పాటుగా పిచికారీ చేసినచో తెగుళ్ళ బెడద తగ్గుతుందని చెప్పారు.

## మహిళలకు అండగా మిషన్ శక్తి



మండవల్లి జూలై 20 (ప్రభాతవార్త): మండవల్లిమహిళలకు అండగా మిషన్ శక్తి ఉంటుందని, దీనిపై అందరూ అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగలక్ష్మి తెలిపారు. బాలికా సంరక్షణ కార్యక్రమాలలు 100 రోజుల కార్యక్రమాలు లో బాగంగా ఇంగిలి పాకాలంక సచివాలయం పరిధిలోని మూడుతాళ్ల పాడు పంచాయితీ కార్యాలయం లో శనివారం మిషన్ శక్తిపై మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుపర్ వైజర్ నాగలక్ష్మి మహిళలు, బాలికల సంరక్షణ, రక్షణ కోసం మిషన్ శక్తి ద్వారా అనేక సేవలు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. మిషన్ శక్తి,1 స్టాప్ సెంటర్,ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన వీటిని అందరూసద్వినియోగపరచుకోవాలని కోరారు. తక్కెళ్ల పాడు పి హెచ్ సి వైద్యాధికారి డా.సుమ, ఏం ఎల్ హెచ్ పి శైలజ, ఏ ఎన్ ఎం పద్మజ,అంగన్ వాడి కార్యకర్తలు కే.చెల్లెమ్మ, మేరి వజ్రం,బిడిపి జ్యోతి,ఎస్.అరుణ జ్యోతి,ఆశా కార్యకర్త జ్యోతి , కిషోర బాలికలు,తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు, వరదలు తగ్గుముఖం పట్టేవరకు అప్రమత్తంగా ఉండాలి...

### - సహాయక చర్యల్లో ఉదాసీనతకు తావులేదు...

### - జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.




ఏలూరు ప్రభాతవార్త :.భారీ వర్షాలు, వరదలు మూలంగా తలెత్తే పరిణామాలను ముందస్తు ప్రణాళికతో సమర్ధవంతంగా ఎదుర్కొంటూ ఎటువంటి ప్రాణ, పశు నష్టం జరుగకుండా పటిష్టమైన చర్యలతో మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ బంగ్లా నుండి శనివారం జిల్లాలో భారీ వర్షాలు, వరదలు అంశాలకు సంబంధించి పునరావాస కార్యక్రమాలు తదితర అంశాలపై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి వరదకు సంబంధించి భద్రాచలం వద్ద ప్రస్తుతం 35 అడుగులు వుందని,మొదటి ప్రమాధ హెచ్చరిక(43 అడుగుల) వెలువడే ముందు 40 అడుగలకు చేరుకునే సమయంలోనే సంబంధిత ముంపుకు గురయ్యే గ్రామాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. ఆదే విధంగా ఒక వేళ రెండవ, మూడవ ప్రమాధ హెచ్చరికల వెలువడే ముందు ఇదేమాదిరి ఆయా ముంపుకు గురయ్యే గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే ముందుస్తు కార్యాచరణ అమలు జేసేందుకు సిద్ధంగా ఉడాలన్నారు. ఆయా పునరావాస కేంద్రాల్లోఅవసరమైన బియ్యం, నూనె, పప్పు, కొవ్వొత్తులు, తదితర వాటిని అందుబాటులో ఉంచాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా జనరేటర్లను సిద్ధం చేసుకోవాలన్నారు. గోదావరి వరద, ఎర్రకాలువ, తమ్మిలేరు, కొల్లేరు నీటి ప్రవాహాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ఏదైన సమస్య ఉత్పన్నమైతే ఎటువంటి సంకోచం లేకుండా ఏ సమయంలోనైనా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కొండవాగు పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. బాధితులకు త్రాగునీటి సమస్యలేకుండా అవసరమైన వాటర్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. గోదావరి వరద మొదటి భద్రాచలం వద్ద 41 అడుగులకు చేరుకునే లోపులోనే గుమ్మిగూడెం వాసులను, దాచారం లోని పునరావాస కేంద్రానికి తరలించే ఏర్పాట్లు చేయాలన్నారు. అదే విధంగా గోదావరి వరద సమయంలో కొండపైకి వెళ్లతామని చెప్పేవారికి టార్పాలిన్లు అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. పునరావస కార్యక్రమంలో బాగంగా ప్రతి హ్యాబిటేషన్, ప్రతి పునరావాస కేంద్రానికి నియమించిన నోడల్ అధికారుల వివరాలను అందించాలన్నారు. ఎక్కడా త్రాగునీరు, భోజన ఏర్పాట్లు కు లోటులేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గోదావరి వరదే కాకుండా జిల్లా వ్యాప్తంగా వర్షాలు పడుతున్న దృష్ట్యా అన్ని మండలాల తహశీల్దార్లు కూడా నిరంతరం ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. వర్షాలు మూలంగా సంభవించే పరిస్థితులను అంచనావేస్తూ దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో బాధ్యతగల సిబ్బందిని లైజన్ అధికారిగా నియమించాలన్నారు. మండలంలో సిబ్బందికి నిర్దేశించిన విధుల ప్రొసీడింగ్స్ ను సమర్పించాలని ఆదేశించారు. నూజివీడు డివిజన్ కు సంబంధించి వర్షాకాల సీజన్ లో ఎక్కువ విద్యుత్ షాక్ కు గురౌతున్న సంఘటనలు తలెత్తుతున్నాయని ఇందుకు సంబంధించి ఎపిఇపిడిసిఎల్ అధికారులతో సమన్వయం చేసుకొని అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, ఐటిడిఎ పివో యం. సూర్యతేజ తదితరులు పాల్గొన్నారు.

## నూజివీడుకు కృష్ణాజలాలు

### రాష్ట్ర మంత్రి పార్థసారథి చొరవతో త్రాగునీటి సమస్య పరిష్కారం.

నూజివీడు,జూలై20 ప్రభాతవార్త: నూజివీడు పట్టణ వాసులకు శుభ్రపరచిన, సురక్షితమైన కృష్ణానది నీరును శుక్రవారం నుంచి అందిస్తున్నట్లు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పార్థసారథి తెలిపారు. గత 3 సంవత్సరాల నుండి కృష్ణానది త్రాగునీటి స్టోరేజ్ ట్యాంక్ శుద్ధి యంత్రాలను శుభ్రం చేయకుండా, గత పాలకులు అశుభ్రమైన నీటిని నగర ప్రజలకు అందిస్తున్నారని, తద్వారా ప్రజలకు మురిగి నీరు కలుషితమైన నీరు , త్రాగడంతో జ్వరాలు, దగ్గు, పలు రకాల జబ్బుల బారిన పడి ఎంతో ఇబ్బంది పడుతున్నామని , ఈ మురికి నీటిని త్రాగ లేకపోతున్నామని మంత్రి దృష్టికి తీసుకురాగా సమస్యను విన్న తక్షణమే మున్సిపల్ అధికారులను పిలిపించి తక్షణ చర్యలు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. శుద్ధి చేసిన తరువాతే త్రాగునీటిని ప్రజలకు వదలాలని మున్సిపల్ కమీషనర్ ని హెచ్చరించారు . హెచ్చరించిన 24 గంటల్లో శుభ్రం చేసిన స్వచ్ఛమైన నీరు అందడంతో నగర ప్రజలు తమ హర్షాన్ని, ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇక నుండి మాకు ఎటువంటి రోగాలు రాకుండా ఆరోగ్యకరమైన జీవనం కొనసాగిస్తూ సంతోషంగా జీవితాన్ని గడిపే విధంగా నగర ప్రజలు అడిగిన వెంటనే పరిశుభ్రమైన మంచి నీరుని అందించిన మంత్రివర్యులకు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు.

## ఉప కారాగారాన్ని తనిఖీ చేసిన అధనపు సివిల్ జడ్జి





నరసాపురం ప్రభాతవార్త: నర్సాపురం : అధనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కె . శ్రీనివాస్ శనివారం స్థానిక ఉప కారాగారాన్ని తనిఖీ చేశారు. ముందుగా వంటశాల ను , ఆహార పదార్థాలను, జైల్ ప్రాంగణాన్ని పరిశీలించారు. ముద్దాయిల కేసు వివరాలు, వారి ఆరోగ్యం పై ఆరా తీశారు. న్యాయవాదిని నియమించుకొలేని వారు జైల్ విజిటింగ్ లాయర్ ని సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చునని, సెప్టెంబర్ 14 న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను రాజీ పడతగిన క్రిమినల్ కేసులలో ఉన్న జైల్ ముద్దాయిలు కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. . బెయిల్ పై బయటకు వెళ్లిన వారు కేసు పూర్తి అయ్యేవరకు ప్రతీ వాయిదాకు హాజరు కావాలన్నారు. జైల్ విజిటింగ్ లాయర్ కె. శిరీష, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ కె. చిట్టి పద్మజ, ఉప కారాగారం పర్యవేక్షణ అధికారి టి. అప్పారావు, జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైనేజీల మరమ్మత్తుపై నాయకర్ చర్యలు



ప్రభాతవార్త నరసాపురం :నర్సాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ భీమవరం జాయింట్ కలెక్టర్ కలిసేందుకు కాళీపట్నం-భీమవరం మార్గనా వెళ్తుండగా రోడ్డు పరిస్థితి చూసి భీమవరం మున్సిపల్ పరిధికి చేరుకోగా డ్రైనేజీ క్లియరెన్స్ పనులు చూస్తూ వాటి పనితీరును ప్రశ్నించారు. సమన్వయంతో రెండు నియోజకవర్గాల డ్రెయినేజీల సమీక్ష చేసుకునేలా ఉడాలని చిన్నచిన్న పనులు సకాలంలో చేపించుకుంటే పెద్ద సమస్యలు తలెత్తకుండా ఉంటాయని అధికారులకు సూచించారు. మున్సిపల్ పరిధి డ్రైనేజీలనీరు నిల్వ ఉడకుండా ఎప్పటికప్పుడు వెళ్లేలా కింద రూరల్ డ్రైనేజీస్ అనుసంధానం జరగాలని ఎప్పటికప్పుడు పుడికలు తీసేలా ఉండాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు

## మండలంలోవరి పొలాలను పరిశీలించిన ఏవో



నిడమర్రు ప్రభాత వార్త : నిడమర్రు మండలం మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ముంపుకు గురైన వరి పంట పొలాలను శనివారం వ్యవసాయ శాఖ అధికారిని గీతా దేవి. పరిశీలించారు మండలంలో వరి నా రుమళ్ళు 178 ఎకరాల్లో వేయగా వర్షాలకు 90 ఎకరాల్లో నారుమళ్లు ముంపునకు గురైన నారుమల్లు ప్రస్తుతానికి బాగానే ఉన్నాయని అలాగే వరి ఉడిచిన పొలాలు 12 16 వరి ఉడచడం జరిగిందని 1133 ఎకరాల్లో నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్నదని నీరు బయటకు వెళ్లే మార్గం ఉన్నదని మురుగు కాలువల్లో చెత్త గు ర్రపు డెక్క ఉండటంతో స్లోగా వెళ్లటం జరుగు తుందని రెండు రోజుల్లో నీటి ఎద్దడి తగ్గుతుందని వరి ఊ డిచిన గ్రామాలు చానమిల్లి ఎన్నికేపల్లి బాబాయి పాలెం అడవి కొలను భువనపల్లి గ్రామాల్లో వరి నాట్లు వేశారని మండలంలో మిగిలిన గ్రామాలు ఆక్వా సాగులో ఉంది వాటికి వర్షా ప్రభావం లేదన్నారు ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం విలేజి అసిస్టెంట్లు పి. శ్రావణి ఎస్ హనుమంతు జి జాబేద్ కే సాయిబాబు మరియు రైతులు ఉన్నారు

## విష జ్వరాలురాకుండా ముందు జాగ్రత్త చర్యలు తహసిల్దార్

నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాతావరణం మార్పులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి ప్రజలు జాగ్రత్తలు పాటించాలని నిడమర్రు తహసిల్దార్ బి బోసు బాబు అ న్నారు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు విష జ్వరాలు రాకుండా ముందు జాగ్రత్త చర్యగా వేడి వేడి ఆహార పదార్థాలు తినాలని మరగ కాశి చల్లార్చిన మంచినీళ్లు తాగాలని ముఖ్యంగా స్కూలుకు వెళ్లే పిల్లలకు కాచి చల్లార్చిన నీళ్లను వాటర్ బాటిల్లో నింపి పంపాలని ఆహార పదార్థాలు వేడివేడిగా ఉండేలా చూసుకోవాలని పిల్లలను తడవకుండా జాగ్రత్తలు తిసుకోవాలని అలాగే లోతట్టు ప్రాంతంలో ఉన్నవారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని మీకు ఏ అవసరం వచ్చినా గ్రామాలలో పంచాయతీ సెక్రటరీలు గ్రామ రెవిన్యూ అధికారులు మరియు సచివాలయ అలాగే ఆర్ ఐ.తాసిల్దార్ అందుబాటులో ఉంటారని మీకు సమస్యలు వచ్చి వారికి తెలియజేయాలని తాసిల్దార్

## పెరవలి మండలం లో 4కోట్లతో అభివృద్ధి పనులు

- మండలంలో చేపట్టిన పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించండి
- నష్టపోయిన రైతాంగానికి ఇన్పుట్ సబ్సిడీ అందించే దిశగా చర్యలు.
- ఇప్పటికే ఎకరాకు రు. 20 వేలు పెట్టుబడి పెట్టిన రైతాంగం
- మంత్రి కందుల దుర్గేష్



ప్రభాతవార్త. పెరవలి : ప్రభుత్వ ఆలోచనా విధానాన్ని అర్థం చేసుకుని ప్రభుత్వాధికారులు పనిచేయాలని కొద్దిమంది అధికారులు ఒక రకమైన భావజాలంలో ఉండిపోయారని వారు పని చేసే విధానాన్ని మార్చుకోవాలని రాబోయే కాలంలో మనం కలిసి పనిచేయాలి పేదవాళ్లకు టాప్ ప్రయారిటీ ఇవ్వాలి అని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండల స్థాయి సమీక్షసమావేశం శనివారం పెరవలి మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను ప్రత్యేక కార్యాచరణప్రణాళికతో క్షేత్రస్థాయిలో అర్హులైన అందరికీ చేరేలాహొ అధికారులుసమన్వయంతో పనిచేయాలని అన్నారు. పెరవలి మండల స్థాయి సమీక్ష సమావేశానికి తొలిసారిగా హాజరైన మంత్రి కందుల దుర్గేష్ వివిధ ప్రభుత్వ శాఖల పనితీరుపై క్షుణ్ణంగా సమీక్షించారు.అనంతరం మంత్రి కందులహొ దుర్గేష్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని సమ పాళ్లలో అందిస్తూ పరిపాలన కొనసాగించేలా అధికారులు దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతల ప్రకారం అధికారులు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇరిగేషన్ పనులను యుద్ధ ప్రాతిపదికన నిర్వహిస్తామని, అంతర్గత రహదారుల అభివృద్ధిని త్వరలో చేపట్టే విధంగా కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. జల్ జీవన్ మిషన్ పనులలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు అందించవలసిన బాధ్యత ఉద్యోగులపై ఉందన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేస్తూ నిరంతరం ప్రజలకుఅందుబాటులో ఉంటూహొ ప్రభుత్వానికి మంచి పేరును తెచ్చే బాధ్యత మనపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రాధాన్యత క్రమంలో అమలు చేస్తుందని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఏరియర్స్ తోపాటు జులై మాసంలోరు. 7 వేల రూపాయలను లబ్ధిదారులకు అందించామన్నారు. భవన నిర్మాణ కార్మికులకు పనులను కల్పించేందుకు, పేదవాళ్లు సొంతిల్లు నిర్మించుకునేందుకు ఎంతో ముఖ్యమైన ఇసుకను ప్రభుత్వం ఉచిత ఇసక విధానాన్ని అమలు చేసిందన్నారు. గత ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకుసంబంధించి రైతులకు 1600 కోట్లు చెల్లించాల్సినసొమ్మును చెల్లించలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రు. 1000 కోట్లు మంజూరు చేయడం జరిగిందని త్వరలో మరో 600 కోట్ల రూపాయలు కూడా ప్రభుత్వం మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.అల్పపీడన ప్రభావం వలన గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగాహొ నిడదవోలు మండలంలోని కొన్ని గ్రామాలోని పంట పొలాలు ముంపుకు గురయ్యాయి అన్నారు. నిడదవోలు మండలంలోహొ సుమారు 16 వేల ఎకరాలు సాగు భూమి ఉంటే అందులో 12వేల ఎకరాల వరకు వరి పంట వరద ముంపు కారణంగా నష్టం వాటిల్లేహొ పరిస్థితి ఉందన్నారు. రైతాంగంహొ ఇప్పటివరకు ఎకరాకు రు. 20 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టడం జరిగిందని, వాటికి కేవలం సీడ్ సబ్సిడీ మాత్రమే కాకుండా రైతులకు ఇన్పుట్ సబ్సిడీ రు. 6 వేల రూపాయలుహొ అందించే విధంగాహొ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇప్పటికే కలెక్టర్ కుహొ సూచించడం జరిగిందని తెలిపారు. ప్రకృతి విపత్తులు, వరదలు, భారీ వర్షాలు కారణంగాహొ ఎర్రకాలువ ముంపుహొ ముంపుకు గురికాకుండా శాశ్వత పరిష్కారం దిశగా ఆధునీకీకరణ పనులనుహొ చేపట్టే దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాబోయే కాలంలో గండ్లు పడకుండాహొ ఎర్ర కాలువహొ ఏటిగట్టు పటిష్టతకు దీర్ఘకాలికహొ ప్రణాళికతోహొహొ చర్యలుహొ చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ సమీక్షసమావేశంలోశాసనమండలి సభ్యులు వంక రవీంద్ర నాథ్, జడ్పిటిసి సభ్యులు కొమ్మిశెట్టి రామాంజని కిచ్చు, ప్రత్యేక అధికారి మార్కెటింగ్ శాఖ, పెరవలి మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ ఎం, సునీల్ వినయ్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకరరావు, యంపిడిఓ కె. హిమమహేశ్వరి, ఎంపీపీ కార్చెర్ల సీతారామ ప్రసాద్, మండల రెవన్యూ అధికారి డి. సుధ వివి ధ శాఖల మండల స్థాయి అధి కారులు, సర్పంచులు, ఎంపీటీ సీలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పొంగి ప్రవహిస్తున్న యనమదురు డ్రైన్.

- ఇళ్లల్లోకి చేరిన వరద నీరు.
- బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్న యండగండి వాసులు.
- నీట మునిగిన వరి నాట్లు. ఆకుమడులు



ఉండి. జులై 20.ప్రభాతవార్త.: మండల పరిధిలోని యనమదూరు డ్రైన్ ఉగ్రరూపం దాల్చింది. పొంగి ప్రవహిస్తుంది. గట్లు అంచులను తాగుతూ ప్రవహిస్తూ భయానక వాతావరణ సృష్టించింది. పైనుండి వరద నీరు పోటెత్తడంతో వంతెనలుమునిగి, ఇళ్లల్లోనికి నీరు చేరింది. ఎక్కడ చూసినా వరి నాట్లు, ఆకు మడులు నీట మునిగాయి. యనమ దూరు డ్రైన్ గట్లు బలహీనంగా ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ఎండగండి వాసులు బిక్కు బిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు . ఇప్పటికి గ్రామంలో వరదనీరు చేరి గ్రామాన్ని అతలాకుతలం చేసింది . గ్రామంలో ఎక్కడ చూసినా వరద నీరుతో దర్శనమిస్తుంది. ఎండ గండి నుండి కమ్మర, ఎస్. కొండేపాడు వెళ్లే వంతెన పూర్తిగా జలమయం అయ్యింది . గ్రామ పరిధిలోని ఆయకట్టంతా జలమయం అయింది. అధికారులు యుద్ధ ప్రాతిపదిన సహాయక చర్యలు ముమ్మరం చేశారు. గట్టు బలహీనంగా ఉన్న చోట ఇసుక, గ్రావిల్ బస్తాలతో గట్టును బలోపేతం చేస్తున్నారు. ఉగ్రరూపం దాల్చిన డ్రైన్ ఏ సమయంలో ఏ విధంగా ఉంటుందో అనేది అంతు చిక్కటం లేదు. గట్లు బలహీనంగా ఉండటంతో గ్రామస్తులు రాత్రి సమయాల్లో కూడా మెలకువగా ఉండాలని సందేశం ప్రజలలో ప్రచారం సాగుతుంది. ఏది ఏమైనా యనమదూరు డ్రైన్ ఎండిగండి వాసులు కు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది.





## భారీ వర్షాలు, వరదల పట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

కాట్లుకు గురయ్యే ప్రమాదం ఉందని, వ్యాధులు ప్రభలుటకు అవకాశం ఉందని వాటి చికిత్సకు కావలసిన మందులు సిద్ధం చేసుకోవాలని ఆరోగ్యశాఖ అధికారులను అదేశించారు. ఆసుపత్రులలో విద్యుత్ అంతరాయం వలన చికిత్సలకు ఆటంకం లేకుండా ముఖ్యంగా అత్యవసర శస్త్ర చికిత్సలకు ఇబ్బంది కలగకుండా జనరేటర్లను సిద్ధం చేయాలని ఆదేశించారు. బలహీనంగా ఉన్న విద్యుత్ స్తంభాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్తుకు అంతరాయం లేకుండా పడిపోయిన స్తంభాలను పునరుద్ధరణ చేసే విధంగా ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్ సౌకర్యం తక్షణం పునరుద్దరణకు సిబ్బంది, విడి పరికరాలు సిద్ధం చేయాలని సూచించారు. వర్షాల అనంతరం పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మునిసిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. బ్లీచింగ్, క్లోరినేషన్ నిల్వలు సిద్దంగా ఉంచాలని, తాగు నీటిని ఇంజినీరింగ్ సహాయకులు ద్వారా టెస్టింగ్ చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో పారిశుధ్యం పక్కాగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విపత్తులు సంభవించే అవకాశాలు ఉన్న ప్రదేశాలు గుర్తించాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. డ్రైన్స్ పొంగి ఆకస్మికంగా వరద వచ్చే సమయంలో వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురి అవుతారని పేర్కొన్నారు. గతంలో జరిగిన విపత్తుల పరిస్థితిని గ్రామాల్లో తెలుసుకుని పక్కా ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని అన్నారు. వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండి గ్రామాల్లో కాలువలు, పంట పరిస్థితి ఎలా ఉందో పర్యవేక్షించాలన్నారు. అవసరమైనన్ని రేషన్ సరుకులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. రక్షిత మంచినీటి పథకాలకు ఎలాంటి అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. రోడ్లపై పడిపోయిన చెట్లను వెంటనే తొలగించే విధంగా అవసరమైన రంపాలు, ఇతర సామాగ్రిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బలహీనంగా ఉన్న కాలువలు, చెరువు కట్టలను నిరంతర పర్యవేక్షణ చేసి, ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.

# అలసత్వం సహించేది లేదు

## - జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి.

ఏలూరు ప్రభాతవార్త : .భారీ వర్షాలు, వరద సహాయ కార్యక్రమాల విధి నిర్వహణలో ఎటువంటి అలసత్వాన్ని సహించేదిలేదని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి హెచ్చరించారు. శనివారం వివిధ శాఖల అధికారులతో పునరావాస కార్యక్రమాల అమలు తీరును టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోదావరి వరద పెరుగుతున్న దృష్ట్యా ఏ ఒక్కరూ సాదా సీదాగా వ్యవహరించకుండా ప్రతిక్షణం అప్రమత్తంతో వ్యవహరించి పునరావస సహాయ చర్యల ముందస్తు ప్రణాళికను అమలు చేయాలన్నారు. లొకేషన్ పేరును ట్యాగ్ చేస్తూ గ్రూపులో ఆహార తయారీ, పంపిణీ ఫొటోలను పోస్టు చేయాలని ఆదేశించారు. ప్రతి శాఖావారీగా రోజువారీ నిర్వహించిన కార్యక్రమాల పర్యవేక్షణలో భాగంగా సంబంధిత ఫొటోలను పంపాలన్నారు. పారిశుధ్యం నిర్వహణ విషయంలో ఎక్కడా అపరిశుభ్రానికి తావులేకుండా చర్యలు తీసుకోవలాన్నారు. త్రాగునీటికి సంబందించి ముందురోజుకు సరిపడే వరకు కూడా వాటర్ ప్యాకెట్లు,



త్రాగునీటిని అందుబాటులో ఉంచాలన్నారు. వినియోగించిన వాటర్ ప్యాకెట్లను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్య శిబిరాల సక్రమంగా నిర్వహించి మందులను అందుబాటులో ఉంచాలన్నారు.

# ముంపుకు గురైన వరి చేలను సందర్శించిన శాస్త్రవేత్తలు

పెనుమంట్ర– ప్రభాతవార్త : మండలంలోని మారుటేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, ఏరువాక కేంద్రాలు, కెవికె మరియు వ్యవసాయ శాఖాధికారులతో కూడిన బృందాలు, పశ్చిమ, తూర్పు గోదావరి, ఏలూరు, డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ మరియు కాకినాడ జిల్లాలలో ముంపుకు గురైన వరి చేలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రిసెర్చ్ డా. టి.శ్రీనివాస్ మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లాలో 50 హెక్టార్లలో నారుమడి, 8,420 హెక్టార్లలో ప్రాధన పొలం, పశ్చిమ గోదావరి జిల్లాలో 600 హెక్టార్ల నారుమడి, 6765 హెక్టార్ల ప్రధాన పొలం, కాకినాడ జిల్లాలో 79.81 హెక్టార్ల నారుమడి, 1545.7 హెక్టార్లలో ప్రధాన పొలం, కోనసీమ జిల్లాలో 86.64 హెక్టార్ల నారుమడి, 27.10 హెక్టార్ల ప్రధాన పొలం, ఏలూరు జిల్లాలో 97 హెక్టార్ల నారుమడి, 16.95 హెక్టార్లలో ప్రధాన పొలం ముంపుకు గురైనట్లుగా తెలిపారు. ఈ ఐదు జిల్లాలలో ఎం.టి.యు 1318, ఎం.టి.యు 7029, సంపద, పి.ఎల్.ఎ 1100 రకాలు ఎక్కువగా సాగుచేస్తున్నారని, ప్రస్తుతం పంట నారుమడి దశ నుండి నాట్లువేసే దశలో ఉన్నదని అన్నారు. ముందుగా నాట్లు వేసిన ప్రాంతాలలో పంట పిలకలు కట్టే దశలో ఉన్నదని తెలిపారు. గత మూడు రోజులుగా కురుస్తున్న ఎదదతేరపిలేని వర్షాలకు నారుమళ్ళ మరియు ప్రధాన పొలాలలోని వరి చేలు నీట మునిగాయని తెలిపారు. విత్తనం చల్లిన 7 నుండి 30 రోజులలోపు 5 రోజుల కన్నా ఎక్కువ మునిగితే నారు దెబ్బతినే అవకాశం ఉన్నందున వీలైనంత తొందరగా నీటిని బయటకు తీసివేసి 5 సెంట్ల నారుమడికి 1 కిలో యూరియా ం 1 కిలోల పోటాష్ పైపాటుగా వేయాలని తెలిపారు. వర్షాలు తగ్గిన తరువాత లీటరు నీటికి 1 గ్రా కార్బెన్డిజిమ్ లేదా 2 గ్రా కార్బెన్డిజిమ్ం మాంకోజెబ్ కలిపి పిచికారీ చేయడం ద్వారా తెగుళ్ళు రాకుండా నివారించవచ్చని తెలిపారు. పిలకలు కట్టే పంట మునిగితే నీటిని బయటకు తీసివేసిన తరువాత ఎకరానికి 20 కిలోల యూరియాం 20కిలోల పొటాష్ అదనంగా వేసుకొని, వర్షాలు తగ్గాక పైన సూచించిన మందులను పిచికారీ చేయాలని కోరారు. అధిక వర్షాల వల్ల ముంపుకు గురై పూర్తిగా దెబ్బతిన్న ప్రాంతాలలో స్వల్పకాలిక రకాలైన ఎం.టి.యు 1156, ఎం.టి.యు 1153,



మధ్యకాలిక రకాలైన ఎం.టి.యు 1210, ఎం.టి.యు 1239, ఎం.టి.యు 1232, రకాలను వేసుకోవాలని తెలిపారు.

# మత్స్యకారులకు అండగా ఉంటా

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం లో మత్స్యకారుల సమస్యను పరిష్కరించాలని తమకు జీవో ఉన్నప్పటికీ పంచాయతీ చెరువులను మత్స్యకారులకు కాకుండా వైసీపీ ప్రభుత్వంలో ఎటువంటి .టామ్ టామ్ లేకుండా వైసీపీ ప్రభుత్వం లో పంచాయతీ తీర్మానాలతో వైసీపీ నాయకులకు చెరువులను కట్టబెట్టారని మత్స్యకారులు అన్ని జీవోలు ఉన్నప్పటికీ ఎన్నిసార్లు ధర్నాలు చేసిన తమకు న్యాయం జరగలేదని లోకేష్ యువగళం పాదయాత్రలో తమ సమస్యను చెప్పుకున్నామని అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని మంత్రి నారా లోకేష్ ఆ సమయంలో హామీ ఇచ్చారని ఇప్పుడు మా మత్స్యకారులకు చింతలపూడి శాసనసభ్యులు న్యాయం చేయాలని మత్స్యకారులు వారి సమస్య ఆయన దృష్టికి తీసుకు వెళ్ళగానే. 20 రోజుల సమస్య పరిష్కరించాలని చెరువులను మత్స్యకారులకు వారికున్న జీవో ప్రకారం వారికి ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.



దీంతో మత్స్యకారుల కుటుంబ సభ్యులు చింతలపూడి శాసనసభ్యులకు మత్స్యకార కుటుంబ మహిళలు ఎమ్మెల్యేకు హారతులతో అదే సమయంలో రోడ్డుపై వెళున్న ఎమ్మెల్యేకు రోడ్డుపై ఆపి మత్స్యకార మహిళలు స్వాగతం పలికారు

# ద్విచక్రవాహనంపై ఎమ్మెల్యే రోషన్ పరిశీలన

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం మండలం లక్కవరంలో భారీ వర్షాలకు కరాటం కృష్ణమూర్తి జలాశయం నుంచి నాలుగు గేట్లు ద్వారా నీటిని విడుదల చేయడంతో లక్కవరం, పంగిడిగూడెం గ్రామాల్లోని పంటలు ధ్వంసమయ్యాయి. ఈ పంట భూములను చింతలపూడి ఎమ్మెల్యే రోషన్‌కుమార్ శనివారం అధికారులతో కలిసి పర్యటించి, పరిశీలించారు. లక్కవరం నుంచి పంగిడిగూడెం వరకు వరదల కారణంగా రోడ్డు మార్గం పూర్తిగా పాడైపోవడంతో ఎమ్మెల్యే రోషన్‌కుమార్ మోటారు సైకిల్‌పై మోకాలు లోతు నీటిలో పర్యటించి పరిశీలించారు. రైతులతో ఆయన మాట్లాడారు. పంట నష్టాల వివరాలు, రోడ్ల దుస్థితి, వరద ప్రవాహం గురించి ఎమ్మెల్యే రోషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పంట నష్టపోయిన రైతాంగం దుస్థితిని తాను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని



ఆయన రైతులకు తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు తహసీల్దార్ స్లీవ జోజి, ఎంపీడీవో కే.వరప్రసాద్, మండల వ్యవసాయాధికారి కేవీఎన్.పోశారావు తదితరులు పాల్గొన్నారు.

# అన్నాక్యాంటీన్ ప్రారంభానికి శ్రీకారం

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం పురపాలక సంఘ కార్యాలయం సమీపంలో గతంలో ఉన్న అన్నా క్యాంటీన్ పున: ప్రారంభానికి, నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.14లక్షలు, మున్సిపాల్టీ రూ.15లక్షల మంజూరు చేశారని, అన్న క్యాంటీన్ ప్రారంభించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ నరేంద్రకుమార్ తెలిపారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం సమీపంలో శనివారం అన్నా క్యాంటీన్ నూతన భవన నిర్మాణ కార్యక్రమాన్ని పలువురు ప్రముఖులు సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ నరేంద్రకుమార్ మాట్లాడుతూ అన్నా క్యాంటీన్ భవనం సెకండ్ ఫేజ్‌లో వచ్చిందని, ఇది పూర్తయితే ఆగస్టు 15న లేదా సెప్టెంబరు మొదటి వారంలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు రావూరి కృష్ణ, టీడీపీ నాయకులు చెరుకూరి శ్రీధర్, పరిమి సత్యనారాయణ, కౌన్సిలర్లు కరుటూరి రమాదేవి, తెలగారపు జ్యోతి, వలవల తాతాజీ, కొండ్రెడ్డి కిషోర్, షేక్ యాకూబ్, గుమ్మడి ప్రసాద్, కొంతేటి షణ్ముఖరావు, మున్సిపల్ మేనేజర్ కేవీ.రమణ, ఏఈ సంధ్య, బొబ్బర రాజ్‌పాల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి తిరిగి అయిన వెంటనే అన్నాక్యాంటీన్‌లను ప్రారంభిస్తున్నందుకు ఆయనకు అందరూ అభినందనలు తెలిపారు.

### ఆరుదల కోడు గట్టు పటిష్టం చేస్తున్న అధికారులు



. అత్తిలి – జులై 20 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం తీరుపతిపురం వెంబడి ప్రవహిస్తున్న ఆరుదలకోడు డ్రైన్ మురుగు నీరు గ్రామం లోకి రాకుండా ఉండేందుకు అధికారులు ఇసుక బస్తాలతో గట్టును పటిష్టం చేస్తున్నారు. ఆరుదల కోడు తిరుపతిపురం వద్ద యనమదుర్రు డ్రైన్ లో కలుస్తుంది. యనమదుర్రు పొంగితే ఆరుదలకోడు మురుగు నీరు వెనక్కి తన్నుతుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని గట్టును పటిష్టం చేస్తున్నారు. తిరుపతిపురం లో పడిపోయిన విద్యుత్ స్తంభాల స్థానే కొత్త స్తంభాలను ట్రాన్స్కో అధికారులు ఏర్పాటుచేస్తున్నారు.

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

ప్రభాతవార్త కొయ్యలగూడెం జులై 20 : నియోజకవర్గంలో కొయ్యలగూడెం మండలనికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు వచ్చే విధంగా కృషి చేస్తానని శాసనసభ్యులు చెర్రీ బాలరాజు అన్నారు ఈ సందర్భంగా శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు ఆరోగ్య కేంద్రంలో ఉన్నటువంటి సిబ్బంది పలు రికార్డులను,ఫార్మర్స్ , విధులను లేబరేటరీ పరిశీలన చేశారు. విధులను నిర్వర్తిస్తున్న డాక్టర్, స్టాఫ్ నర్స లను పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ రోగుల పట్ల బాధ్యతారహితంగా ప్రవర్తించిన ఎడల సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని రోగులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని చారవాణి ద్వారా గుర్తించిన సమస్యలపై డి అండ్ ఎం హెచ్ ఓ కి తెలియజేశారు ఆరు పడకల తో ఉన్న హాస్పటల్ ను 30 పడకల హాస్పిటల్ గా పునరుద్ధించాలని హాస్పిటల్ కు పూర్వ వైభవాన్ని తీసుకురావాలని చుట్టుప్రక్కల ఉన్న గ్రామాలకు ఈ హాస్పటల్ మీదే ఆధారపడి ఉన్నారని తెలియజేశారు సిబ్బందికి గత



ప్రభుత్వంలో జరిగినటువంటి తప్పిదాలు పునరావృతం కాకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షుడు తోట రవి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పారేపల్లి నరేష్, జేష్ఠ రామకృష్ణారావు, మాదేపల్లి శ్రీనివాస్,తాడికొండ మురళీకృష్ణ, మట్ట శ్రీనివాస్, చెప్పుల మధుబాబు, టిడిపి మహిళా నాయకురాలు నలపర్తి ఝాన్సీ రాణి, సంకు మధుబాబు, జనసేన టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# రెండు వారాల్లో ఆసుపత్రి అడ్వయిజరీ కమిటి నియామకం

## - ఎమ్మెల్యే రోషన్‌కుమార్

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి, రోగులకు సౌకర్యాలు మెరుగుదలకు కృషి చేస్తానని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే రోషన్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ బేబి కమల ఆసుపత్రికి కావలసిన సౌకర్యాలను వివరించారు. రోగుల మంచాలకు కనీసం బెడ్ షీట్లు అందజేయడానికి టీడీపీ, జనసేన నాయకులకు తెలపగా పలువురు ముందుకొచ్చి బెడ్ షీట్లు అందజేస్తామని తెలిపారు. పీవీఆర్ ఆసుపత్రి అధినేత పీవీర్.చౌదరి రూ.50వేలు ఆర్థిక సాయం అందజేస్తానని తెలిపారు. రెండు వారాల్లో ఆసుపత్రి అడ్వయిజరీ కమిటి నియామకానికి చర్యలు తీసుకోవాలని




సూపరింటెండెంట్ డాక్టర్ బేబి కమలకు తెలిపారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణ, కార్యదర్శి తూటికుంట రాము, టీడీపీ నాయకులు అబ్బిన దత్తాత్రేయ, చెరుకూరి శ్రీధర్, కౌన్సిలర్లు కరుటూరి రమాదేవి, తెలగారపు జ్యోతి, వలవల తాతాజీ, పరిమి సత్తిపండు, పట్టణ జనసేన ఉపాధ్యక్షుడు బాదరాల నరేష్, గొల్లమందల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సీసలి సాయిబాబా ఆలయం వారిచే విద్యార్థులకు

## రూ.3,00,000లు స్కాలర్షిప్లు పంపిణీ

**కాళ్ల జూలై 20(ప్రభాతవార్త): ప్రతిభాగల పేద విద్యార్థులకుగురు పౌర్ణమి సందర్భంగా రూ.3,00,000లు ఉపకార వేతనాలు అందజేసినట్లు ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ తోరం అనంతలక్ష్మి సత్యవతి దేవి తెలిపారు. మండలంలోని సీసలి షిరిడి సాయిబాబా వారి దేవాలయంలో గురు పౌర్ణమి మహోత్సవాలు సందర్భంగా సుమారు 150మందికి పైగా విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించారు. ఈ సందర్భంగా సత్యవతి దేవి మాట్లాడుతూ 21వ తేదీ తెల్లవారుజాము నుండి విశేష పూజలు అభిషేకాలు నిర్వహిస్తారన్నారు. గురు సత్కారం కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. ఆలయ వ్యవస్థాపకులు తోరం త్రినాధ బాబు ఆశయమేరకు దేవాలయంలో అన్ని కార్యక్రమాలు భక్తులు, దాతల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నామన్నారు. ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న దాతలకు భక్తులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.**



# పంట పొలాలను పరిశీలించిన అధికారులు



చాట్రాయి, జులై 20, ప్రభాతవార్త : గత నాలుగు రోజులుగా విస్తారంగా వర్షాలు పడుతున్నందున పంట పొలాల పరిస్థితిని మండల తహసీల్దార్ మహమ్మద్ మసూద్ అలీ, మండల వ్యవసాయ అధికారి శివశంకర్ లు మండలంలో పలు గ్రామాలలో పరిశీలించారు. నాటు వేసిన పొలాలలో కూడా మీరు అధికంగా ఉండకూడదని నిల్వ ఉండకుండా చూసుకోవాల్సిన బాధ్యత రైతులు మీద ఉందని చెప్పారు. పొలాలలో నీరు ఎక్కువగా ఉంటే తొలగించాలని వారు సూచించారు. వర్షం ప్రభావం ఇంకా రెండు రోజులు ఉండే అవకాశం ఉన్నందున రైతులు ఎప్పటికప్పుడు పంటను పరిశీలించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# వర్జీనియా పొగాకు కిలో రూ.400లు

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** గతంలో ఎన్నడూ లేని విధంగా శనివారం జరిగిన టుబాకో బోర్డు వేలం కేంద్రాల్లో అత్యధిక ధర కిలో రూ.400లు రికార్డు స్థాయి ధర లభించడంతో వర్జీనియా పొగాకు రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని గోపాలపురం వేలం కేంద్రంలో కిలోకు రూ.400లు ధర రాగా, జంగారెడ్డిగూడెం–1, 2, కొయ్యలగూడెం దేవరపల్లి కేంద్రాల్లో కిలోకు రూ.399లు ధర నమోదైంది. అంతర్జాతీయంగా ఉన్న డిమాండ్ దృష్ట్యా ధర రూ.400లకు పైగా పెరిగే అవకాశాలు ఉన్నాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# ముంపు సమస్య పరిష్కరానికీ కృషి.

## మెంటే పార్థసారథి.

భీమవరం జులై ప్రభాతవార్త : భీమవరం పట్టణం దుర్గాపురం మెంటేవారితోటలోని ముంపుకు గురైన ప్రాంతాలలో భీమవరం టిడిపి జనసేన నాయకులు పర్యటించారు.స్థానికుల సమస్యలను తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా వరదలతో నదులు కాలువలు ప్రమాద స్థాయిలో ప్రవహిస్తున్నాయని యనమదుర్రు డ్రైన్ కీ ఇరువైపులా ఉన్న లోతట్టుప్రాంతా నివాసాలలో వరదనీరు చేరడంవల్ల వారికి పునరావస కేంద్రంలు ఏర్పాటు చేయడం జరిగిందని ముంపు లేకుండా శాశ్వత పరిష్కారానికి భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ రాష్ట్రమంత్రి నిమ్మల రామానాయుడు ఎన్డీఏ ప్రభుత్వం దృష్టికి ముంపు ప్రాంతాల సమస్యలను వివరించి ముంవు నమన్య వరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో భీమవరం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఇందుకురి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు టిడిపి జనసేన నాయకులు ఎద్దు ఏసుపాదం మెంటే గోపి పామర్తి వెంకటరామయ్య



గంటా త్రిమూర్తులు మద్దుల రాము మాదాసు కనకదుర్గ సయ్యద్ నసీమా బేగం ఎండి షబీనా గంధం రాధ బొక్క శ్రీను నేదునూరి గంగాధర్ మద్దుల మావుల్లయ్య దొంగ వెంకటేశ్వరరావు కోరిపల్లి శ్రీనివాసరావు చోడిశెట్టి నారాయణస్వామి బాతు నరేష్ మెంటే మనోజ్ తోట సురేష్ నక్క బేన్నీ మేడిశెట్టి లోవరాజు రాంబాబు పులపర్తి మోహన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి అనగానిని కలసిన రెవెన్యూ సంఘం నాయకులు

పెనుమంట్ర–ప్రభాతవార్త : రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను శుక్రవారం రాత్రి విజయవాడ లో మంత్రి గారి క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ పార్ట్ టైం గ్రామ రెవెన్యూ అధికారులకు, వారి యొక్క కుటుంబ ఆర్థిక పరిస్థితులు అర్థం చేసుకుని వారికి ఇచ్చే రూ.4000 గౌరవ వేతనం రూ.15.00 వేల పెంచాలని కోరారు. రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేయాలన్నారు. ఇందుకు మంత్రి



సానుకూలంగా స్పందించి రిటైర్డ్ పార్ట్ టైం గ్రామ రెవెన్యూ అధికారులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

# ఎం.ఎల్.ఎ.అంజిబాబు ద్వారా మావుళ్లమ్మ కు బంగారం విరాళం

భీమవరం జులై 20 ప్రభాతవార్త :శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారికి భీమవరం కి చెందిన టి.వెంకట సత్యనారాయణ పద్మావతి దంపతులు 20 గ్రాముల బంగారం విరాళంగా భీమవరం శాసన సభ్యులు పులపర్తి రామాంజనేయులు చేతుల మీదగా అందచేసారు . ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కోళ్లనాగేశ్వరరావు, జనసేన టీడీపీ నాయకులు పాల్గొన్నారు.వీరికి ఆలయ ప్రధానార్చకులు బ్రహ్మ శ్రీ మద్దిరాల మల్లికార్జున శర్మ పూజలు నిర్వహించారు. ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ శేషవస్త్రం ఫోటో ప్రసాదాలు అందచేసారు.



# దేవస్థానం అభివృద్ధి పనులకు విరాళం



పెనుమంట్ర–ప్రభాతవార్త : మండలంలోని మార్టేరు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మరియు శ్రీ వరాహ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధి పనులు కోసం స్థానిక పాలిటెక్నిక్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ కొప్పిసెట్టి సూర్య నారాయణ వెంకన్న బాబు గుడికి రూ.10,116, వరాహ లక్ష్మి నరసింహ గుడికి రూ.10,116 విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా కొప్పిసెట్టి సూర్య నారాయణను వెంకన్న బాబు దేవస్థానం కమిటీ చైర్మన్ చినబాబు పురోహితులు తో వేదమంత్రాలు మధ్య శాలువా తో సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నార్కెడిమిల్లి దీపక్, గాదె రామనాథం తదితరులు పాల్గొన్నారు.

# ముంపు బాధితులకు సహాయం అందించాలి

భీమవరం జులై 20 ప్రభాతవార్త : ముంపు బాధితులకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలను అందించాలని శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి అన్నారు. దుర్గాపురం, లంకపేటలో 38వ వార్డులో కొన్ని నివాసాలు నిరశ్రయులయ్యారని విఆర్ఓ తెలిపారని, వెంటనే 40 మందికి భోజనాలు అందించాలని, పగలు రాత్రి కూడా అందిస్తామని అన్నారు. అలాగే మున్సిపల్ కమిషనర్ శ్యామల మెంటే వారి తోటలోని షెల్టర్ బాధితుల గురించి తెలిపారని, 64 మంది కుటుంబిలకు 3 రోజులపాటు భోజనాలు అందివ్వడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి లయన్స్



క్లబ్ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ, కట్టా నరసింహస్వామి సహరిస్తున్నారని, వైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

# రోడ్డు అడ్డంగా పడిన తాటిచెట్టు

## - రాకపోకలకు అంతరాయం

చాట్రాయి, జులై20, ప్రభాతవార్త : మండలంలోని చనుబండ నరసింహారావు పాలెం ఆర్ అండ్ బి రోడ్ లో తాడిచెట్టు విరిగిపడటంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. శనివారం సాయంత్రంసుమ నాలుగు గంటల ప్రాంతంలో విస్తృతంగా గాలి వీచటంతో తాడిచెట్టు పడినట్లు స్థానికులు చెబుతున్నారు. రాత్రి వేళలో వాహనదారులకు కనపడని పక్షంలోప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయి.



# మండల పరిషత్ సమావేశంలో ప్రోటోకాల్ రగడ

## అధికారుల తీరుపై ఆగ్రహించిన ఎంపీపీ,జడ్పిటిసి

చాట్రాయి, జూలై 20, ప్రభాతవార్త : చాట్ ట్రై మండల పరిషత్ సమావేశంలో ప్రోటోకాల్ రగడ తో హెూరెత్తింది. ప్రజా ప్రతినిధులను పిలవకుండా ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఎంపీపీ లంకా నిర్మల, జడ్పిటిసి చెలికాని అనూష అధికారులు తీరుపై తీవస్థాయిలో ధ్వజమెత్తారు. గ్రామాలలో ప్రభుత్వ కార్యక్రమాలు జరుగుతుంటే కనీసం ప్రజా ప్రతినిధులకు సమాచారం కూడా ఇవ్వడం లేదని ప్రోటోకాల్ ఎందుకు పాటించరని నిలదీశారు. పెన్షన్లు పంపిణీ జరుగుతుంటే స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు గాని మండల స్థాయిలో ఉన్న జడ్పిటిసి ఎంపీపీ లకు కనీస సమాచారం ఇవ్వటంపై మండిపడ్డారు. దీనిపై జనార్ధన వరం ఎంపిటిసి పోతిరెడ్డిపల్లి కృష్ణ, కృష్ణారావు పాలెం ఎంపీటీసీ చింతకుంట్ల వెంకటేశ్వరరావు జోక్యం చేసుకొని ప్రోటోకాల్ విధానాన్ని తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. ఉపాధి హామీ పనులపై ఇటువంటి సమాచారం ఇవ్వడం లేదని ఉద్యానవన శాఖ తరపున వస్తున్న స్కీములను కూడా ఎవరికి చెప్పడం లేదని



పలువురు సభ్యులు దుయ్యబట్టారు. ఫారెస్ట్ వీఆర్వో హరి గోపాల్ మాట్లాడుతూ అటవీ భూమి 50 శాతం పైగా అన్యాక్రాంతం అయిందని దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి నివేదిక అందిస్తామని చెప్పారు. వివిధ శాఖల అధికారులు పాల్గొని మాట్లాడుతూ ఆ శాఖల ద్వారా జరిగే పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ మంగాకుమారి, తహసిల్దార్ మహమ్మద్ మసూద్ అలీ , మండల వైద్యాధికారిణి డాక్టర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఒలింపిక్స్‌లో మొదటి తెలుగమ్మాయి !

**ఇప్పుడెక్కడ చూడూ ఒలింపిక్స్ గురించిన కబుర్లే! ఇంతకీ మన తెలుగు అమ్మాయిలు ఈ పోటీల్లో పాల్గొనడం ఎప్పుడు ప్రారంభమైంది అన్న సందేహం ఎప్పుడైనా వచ్చిందా? 1956లోనే తొలి తెలుగమ్మాయి ఒలింపిక్స్‌లో పోటీ పడింది. ఆమెవరంటే..**





మేరీ లీలా రావ్..స్వస్థలం మచిలీపట్నం. పదహారేళ్లకే ఒలింపిక్స్ ట్రాక్‌పై పరుగు తీశారామె. పరుగుపై ఆసక్తికి కారణం మాత్రం నాన్న ఎంకె రావ్. ఈయన అప్పట్లోనే విదేశాల్లో ఇంజినీరింగ్ చేశారు. ఆ సమయంలోనే బృంద పరుగులో సభ్యులయ్యారు. తరవాత భారత్‌కి తిరిగొచ్చారు. ఆయన ఆసక్తే చిన్న కూతురు మేరీకి వచ్చింది. ఓసారి ఆ ట్రాక్‌లు, వాటిల్లో పరుగు తీయడం చూపించమని కోరితే అమెరికా తీసుకెళ్లారు. ఆమెను ఆకర్షించడంతో అక్కడి స్నేహితుడితో శిక్షణ ఇప్పించారు. అలా 12 ఏళ్ల వయసులో స్ప్రింటర్‌గా మారారామె. ఉదయం 4.30కే సాధన మొదలుపెట్టేవారు. కాలిఫోర్నియాలోని శాన్ జోస్ స్టేట్ కాలేజీలో చదువుకున్నారు. తెలుగుదనం ఉట్టిపడేలా చీరలో ఉండే ఆమె.. పరుగు సమయంలో మాత్రం షార్ట్స్‌కి మారేవారు. 100మీ. పరుగు, 80మీ. హార్డిల్స్‌లో శిక్షణ తీసుకుని ఒలింపిక్స్‌లో పోటీపడ్డారు. 1956 మెల్‌బోర్న్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో పోటీపడిన ఏకైక భారతీయ మహిళ మేరీ. తొలి రౌండ్‌లోనే వెనుదిరిగినా ఆసియాలోనే అత్యంత వేగంగా పరుగెత్తే మహిళల్లో ఒకరిగా నిలిచారు. 1958 ఆసియన్ గేమ్స్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. ఫుట్‌బాల్, గోల్ఫ్ క్రీడాకారిణి కూడా. □

# జుట్టుకి ముల్తానీ మాస్క్!

**తక్కువ ఖర్చుతో తొందరగా తాజా మెరుపుని పొందాలంటే మనందరి మొదటి ఎంపిక ముల్తానీ మట్టే. దీన్ని ఎక్కువగా ముఖానికి మాస్క్ వేసుకునేందుకు వాడతారనే తెలుసు. కానీ ఇది జుట్టుకీ బోలెడన్ని** ప్రయోజనాలు ఇస్తుందట.



★. ముల్తానీ మట్టి జుట్టకి ఉన్న మురికినీ, చుండ్రునీ వదలిస్తుంది. మాడుపై అదనంగా విడుదలయ్యే నూనెల్ని నియంత్రిస్తుంది. కండిషనర్‌గా పనిచేసి కురులను మృదువుగా, మెరిసేలా చేస్తుంది. ఇందుకు ముల్తానీ మట్టి, బియ్యప్పిండి సమాన భాగాలుగా తీసుకుని కప్పు పెరుగు, ఓ గుడ్డులోని తెల్లసొన కలిపి మెత్తని పేస్టులా చేయాలి. దీన్ని మాడు నుంచి చివర్లకు పట్టించాలి. అరగంటాగి గాఢత లేని షాంపూతో తలస్నానం చేస్తే సరి.

★ నాలుగుచెంచాల మల్తానీ మట్టికి రెండుచెంచాల నిమ్మరసం, చెంచా పెరుగు చేర్చి పేస్ట్‌లా చేయాలి. దీనినన కుదుళ్ల నుంచి చివర్ల వరకు పట్టించాలి. అరగంటాగి రసాయనాలు లేని షాంపూతో తలస్నానం చేస్తే సరి. కురులు నిగనిగలాడతాయి. ఇందులోని యాంటీబ్యాక్టీరియల్, యాంటీ మైక్రోబయాల్ లక్షణాలు చుండ్రుని తగ్గిస్తాయి. □


# ఉబకాయాన్ని నివారించే యోగర్ట్

**అనేక వంటల్లో యోగర్ట్ ఉపయోగిస్తుంటాం.** ఇంతకీ యోగర్ట్ రుచికి మాత్రమేనా అంటే కాదు.. ఇది మంచి పోషకాహారం. ఇందులో క్యాల్షియం, విటమిన్లు, రైబోఫ్లావిన్, భాస్వరం, మెగ్నీషియం, పొటాషియం విస్తారంగా ఉన్నాయి. ఆరోగ్యనిపుణులు దీన్ని ఇమ్యూనిటీ బూస్టర్ అంటారు. యోగర్ట్‌లో ఎన్ని ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయో చూడండి. రక్తంలో చెక్కెర స్థాయిని క్రమబద్ధం చేస్తుంది. ఎముకలను దృఢంగా ఉంచుతుంది. చర్మాన్ని ఆరోగ్యంగా, మృదువుగా ఉంచుతుంది. అరుచి, ఆకలి మందగించడం లాంటి సమస్యలను నివారిస్తుంది. ఆహారం త్వరగా జీర్ణమయ్యేలా చేస్తుంది. జీవక్రియను మెరుగుపరుస్తుంది. కడుపుబ్బరం, డయేరియా, మలబద్ధకం లాంటి సమస్యలను నివారిస్తుంది. ఊబకాయం రానివ్వదు. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నందున వాపు, దద్దుర్లు లాంటివి తగ్గిస్తుంది.




హైబిపి రాకుండా కాపాడుతుంది. ఇందులో ఉన్న మంచి కొలెస్ట్రాల్ గుండెజబ్బులను నివారిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. కనుక జలుబు, జ్వరం లాంటి సాధారణ అనారోగ్యాలు దరిచేరవు. యోగర్ట్‌లో మంచి ప్రొటీన్లు ఉన్నందున తీసుకున్నది సరిపోయినట్లవుతుంది. ఇంకా తినాలనే తృష్ణ ఉండదు. దాంతో బరువు తగిన స్థాయిలో నిలకడగా ఉంటుంది. □


# వ్యాస మహర్షి పుట్టిన రోజే 'గురుపూర్ణిమ'



**ప్రతి సంవత్సరం ఆషాడశుద్ధ పౌర్ణమి రోజున గురుపూర్ణిమ జరుపుకుంటారు. ఈరోజున గురుపూజోత్సవం జరిపి గురువులకు కానుకలు బహుమతులు సమర్పించి వారిని సత్కరించి వారి ఆశీర్వాదాలు తీసుకుంటారు. తమ జీవితానికి దిశానిర్దేశం చేసి, ముక్తివైపు నడిపించినందుకు ప్రతిఫలంగా ఇలా చేస్తారు. ఈరోజు వ్యాసమహాముని పుటిన రోజు కాబట్టి దీనికంత ప్రాముఖ్యత ఉంది.** ఈరోజు చాలా మంది ప్రజలు రోజంతా ఉపవాసం ఉంటారు. సూర్యోదయం వేళ ఉపవాసం ఆరంభించి, చంద్రోదయం వేళకు ఉపవాసం ముగుస్తారు. గురువును భగవంతునికి భక్తుకుని మద్య సంధాన కర్తగా భావిస్తుంటారు. వేదవ్యాసుని మానవజాతి కంతటికీ మంచి ఆధ్యాత్మిక వారసత్వాన్ని మిగిల్చివెళ్లాడు. కాబట్టి ఆయన్న మానవవాలికంతటికీ గురువుగా భావిస్తుంటారు. వేదవ్యాసుని పూర్వనామం కృష్ణద్వైపాయనుడు. వేదకాలపు సంస్కృతినంతా నాలుగు వేదాల్లో ఆయన సంకలం చేసిన తర్వాత ఆయన్ను వేదవ్యాసుడిగా పిలవడం ప్రారంభించారు. వేదాలతో పాటు మహాభారతం, మహాభాగవతంతో పాటు అష్టాదశపురాణాలు రచించాడు వ్యాసుడు. వ్యాసుడు సప్తచిరంజీవుల్లో ఒకడు. దక్షిణభారతదేశంలో కొన్ని ప్రాంతాల్లో పూర్ణిమ వ్రతాన్ని ఆదిశక్తి పేరిట ఆచరిస్తుంటారు. ఈపర్వదినం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. పూర్ణిమనాడు కొంతమంది సత్యనారాయణవ్రతాన్ని లేదా పూజను నిర్వహిస్తుంటారు. షిరిడీ సాయినాధుని ఆలయాల్లో నేటి నుంచి మూడు రోజుల పాటు గురుపూర్ణిమ వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. చరిత్ర..



వ్యాసులు మహాభారత రచయిత. పరాశర ఋషి మరియు ఓ మత్స్యకారుని కుమార్తె సత్యవతికి జన్మించిన రోజు కాబట్టి ఈరోజును వ్యాసపూర్ణిమగా కూడా జరుపుకుంటారు. వేద వ్యాసుడు తన కాలంలో ఉన్న అన్ని వేద స్తోత్రాలను సేకరించి వాటి లక్షణాలను మరియు ఆచారాలలో ఉపయో గించడం ఆధారంగా వాటిని నాలుగు భాగాలుగా విభజించడం ద్వారా వేద అధ్యయనాల కారణానికి గొప్పసేవచేశాడు. తర్వాత వాటిని తన నలుగురు ముఖ్య శిష్యులైన పైల. వైశంపాయన, జైమిని మరియు సమంతులకు బోధించాడు. ఈ విభజించడం మరియు సవరించడం వలన ఆయనకు గౌరవ ప్రదమైన 'వ్యాస' లభించింది. ఆయన వేదాలను ఋగ్, యజుర్, సామ, మరియు అధర్వ అని నాలుగు భాగాలుగా విభజించారు. గురుపౌర్ణమి సందర్భంగా హిందూమతం, బౌద్ధమతం, జైనమతంలో వివిధ రకాలుగా గురుపౌర్ణమి వేడుకలను నిర్వహించుకోవడం సంప్రదాయం. నేపాల్‌లో ట్రీనోక్ గుహపూర్ణిమ పాఠశాలల్లో పెద్దరోజు. ఈరోజు నేపాలీలకు ఉపాధ్యాయ దినోత్సవం. విద్యార్థులు తమ ఉపాధ్యాయులను రుచికరమైన వంటకాలు,దండలు మరియు స్వదేశీ బట్టతో తయారు చేసిన టోపి అని పిలచే ప్రత్యేక టోపీలను అందజేస్తారు. ఉపాధ్యాయులు చేసిన కృషిని అభినందించేందుకు విద్యార్థులు తరచూ పాఠశాలల్లో ఫ్యాన్‌ఫేర్‌లను నిర్వహిస్తారు. భారతీయ విద్యావేత్తల్లో వారి కులమతా లకు అతీతంగా భారతీయ విద్యావేత్తలు తమ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈరోజును జరుపుకుంటారు. వ్యాసపౌర్ణమిరోజు పూజా విధానం..కొత్త అంగవస్త్రం మీద (నేలమీద పరచి) బియ్యం పోస్తారు. ఆ బియ్యంపైన నిమ్మకాయలు ఉంచుతారు. శంకరులు అతని నలుగురు శిష్యులు వచ్చి దానిని అందుకుంటారని నమ్మకం. పూజ అయ్యాక ఆ బియ్యం తీసుకెళ్ళి పిడికెడు చొప్పున తమ ఇండ్లలో బియ్యంలో కలుపుతారట. బియ్యం, కొత్త వస్త్రం లక్ష్మి చిహ్నం. నిమ్మపళ్ళు కార్యసిద్ధికి సూచన. నిమ్మపళ్ళు లక్ష్మి కటాక్షానికి చిహ్నం. దక్షిణాదిన కుంభకోణంలో శృంగేరిలో శంకర మఠాలలో వ్యాసపూర్ణిమ ఎంతో వైభవంగా జరుపుకుంటారు. అయితే ఈరోజున దేశంలోని మహర్షులంతా వ్యాసుని రూపంలో ఉన్న తమ గురువుని కొలుస్తారని పండితులు చెబుతారు.



వైష్ణవపురాణం ప్రకారం దానం చేస్తే ఆషాడ పూర్ణిమనాడు విష్ణులోకం పొందుతారట. వ్యాసుడు సకల కళానిధి. సకలశాస్త్రవేత్త, శస్త్ర చికిత్స వేది, మేధానిధి, వైద్యపరుడు, ఆత్మ విద్యానిధి, ఈరోజున అష్టాదశ పురాణ నిర్మాత అయిన వ్యాసుని తప్పక పూజించాలి.

**సి.మెహర్ కుమార్**

# కీమా రుచులు

**మటన్ ముక్కలో సింగిల్ ఎముక లేకుండా కీమా కొట్టడం అంటే మామూలు ముచ్చట కాదు. అంత పద్ధతిగా కొట్టిన కీమా..చేయి తిరిగిన వంటవాడి చేతిలో పెడితే.. ఎలా ఉంటుంది చెప్పండి? మసాలా దట్టించుకొని.. నూనెలో మునిగి.. కూరలో తేలి..బిర్యానీలో కుదిరి.. సమెసాలో చేరి.. పళ్లెంలోకి వచ్చేస్తుంది. ముదముద్దనూ ఆస్వాదిస్తూ లాగించేయడమే మన పని. కాదంటారా! అయితే వెరైటీలు చేసి చూడండి. కీమా కథ క్లైమాక్స్‌లో ఆహా, ఓహోలు తప్ప మరే మాటలూ వినిపించవు !**


## కీమా సమోసా..



**కావాల్సినవి :** కీమా - అరకిలో, అల్లం వెల్లుల్లి పేస్ట్- చెంచా, గరంమసాలాపొడి-చెంచాన్నర, సన్నగా తరిగిన పుదీనా- రెండు చెంచాలు, పచ్చిమర్చి- నాలు, నూనె- అరకప్పు, మైదా 300గ్రా, లవంగాలు- మూడు, కత్తిమీర తరుగు-రెండు చెంచాలు, ఉల్లిపాయ- ఒకటి, పెరుగు-చెంచా, ఉప్పు- తగినంత.

**తయారీ :** మైదాలో తగినంత ఉప్పు, కొద్దిగా నూనె వేసి చపాతీపిండిలా గట్టిగా కలుపుకోవాలి. వీటిని చపాతీల్లా ఒత్తుకుని ఒకవైపు మాత్రం పెనంపైన కాల్చుకోవాలి. వీటిని సగానికి చాకుతో కోస్తే సమోసాలు చేయడానికి వీలుగా ఉంటాయి. ఒక కడాయిలో నూనె పోసి వేడిచేసి అందులో ఉల్లిపాయముక్కలు, పచినచమర్చి, అల్లంవెల్లుల్లి పేస్ట్ వేసి వేయించుకోవాలి. అప్పుడు కీమా, ఉప్పు వేసి తక్కువమంట మీద ఉంచి మూతపెట్టేయాలి. కీమా ఉడికిన తర్వాత గరంమసాలా, పెరుగు కొత్తిమీర, పుదీనా ఆకులు వేసి మరికాసేపు మగ్గించుకోవాలి. ఈ మిశ్రమం చల్లారిన తర్వాత సగానికి కోసిన చపాతీలను కోన్ మాదిరిగా మలుచుకుని అందులో ఈ కీమా మిశ్రమం ఉంచి అంచులని మూసేయాలి. వీటిని నూనెలో వేయించుకుని పుదీనా చట్నీతో తింటే ఆ రుచి అదుర్స్.

## కార్జం-కీమా ...



**కావాల్సినవి :** కీమా-300గ్రా, నూనె-నాలుగు చెంచాలు, ఉల్లిపాయ-ఒకటి, అల్లం-రెండు అంగుళాల ముక్క, వెల్లుల్లి రెబ్బలు-పది, టమాటా గుజ్జు - నాలుగు చెంచాలు, పసుపు- అరచెంచా, కారం- అరచెంచా, ధనియాలపొడి-రెండు చెంచాలు, గరంమసాలా పొడి- అరచెంచా, ఉప్పు-రుచికి తగినంత, కార్జం-200 గ్రా, కొత్తిమీర కొద్దిగా.

**తయారీ :** ఒక కడాయిలో నూనె పోసి వేడిచేసుకోవాలి. తరిగిన ఉల్లిముక్కలని నూనెలోవేసిగోధుమరంగులోకి వచ్చేంత వరకూ వేయించుకోవాలి. మిక్సీలో అల్లం,వెల్లుల్లి రెబ్బలువేసి మెత్తగా మిక్సీ పుట్టుకోవాలి. ఈ మిశ్రమాన్ని వేగిన ఉల్లిపాయముక్కల్లో వేసి మూడు నిమిషాలపాటు వేయించుకోవాలి. ఆ తర్వాత టమాటా గుజ్జు కూడా వేసి పచ్చివాసన పోయేంతవరకూ వేయించుకోవాలి. ఇప్పుడు పసుపు, కారం, ధనియాలపొడి, గరంమసాలాపొడి,ఉప్పు కూడా వేసుకోవాలి. ఇవన్నీ ఉడుకుతూ నూనెపైకి తేలుతుంది. అప్పుడు కీమా వేసి మూతపెట్టి పావుగంటపాటు ఉడికించు కోవాలి. చివరిగా కార్జం కూడా వేసి మరో పది నిమిషాలపాటు ఉడికించుకుంటే రుచకరమైన కీమాకార్జం సిద్ధమవుతుంది.

## కీమా బిర్యానీ...



**కావల్సినవి :** బాస్మతి బియ్యం-350, పెరుగు-3 చెంచాలు, అల్లం పేస్ట్-చెంచా, నెయ్యి-100గ్రా, కుంకుమపువ్వు- చిటికెడు, కారం-చెంచా నిమ్మరసం-చెంచా, కీమా-400 గ్రా, ఉల్లిపాయ-ఒకటి, వెల్లుల్లి పేస్ట్ - చెంచా, పాలు-అరకప్పు, దాల్చినచెక్క-ఒకటి, లవంగాలు-నాలుగు, చికెన్ ఉడికించిన నీళ్లు- కప్పు, ఉప్పు-తగినంత.

**తయారీ:** ముందుగా బాస్మతి బియ్యాన్ని ఉప్పు వేసిన నీళ్లలో పలుకుగా ఉడికించి వార్చి పక్కన పెట్టుకోవాలి. పాలల్లో కుంకుమపువ్వు కలిపి పక్కనపెట్టుకోవాలి. కడాయిలో నెయ్యి వేడి చేసుకుని అందులో ఉల్లిపాయ ముక్కలు ముదురు గోధుమరంగులోకి వచ్చేంతవరకూ వేయించుకోవాలి. ఇందులోనే దాల్చినచెక్క, లవంగాలు వేసి వాటి పరిమళం బయటకు వచ్చేంతవరకూ ఉండాలి. ఇందులోనే కీమా వేసి గరిటెతో కలియతిప్పి.. అల్లంవెల్లుల్లి పేస్ట్ కూడా వేసి పచ్చివాసన పోయేంతవరకూ వేయించి ఉప్పు కలుపుకోవాలి. కీమా పూర్తిగా వేగిన తర్వాత.. పెరుగు, కారం వేసి తక్కువ మంట మీద మగ్గించుకుని పక్కన పెట్టుఓవాలి. కుక్కర్ కానీ, మూత ఉన్న మందపాటి పాత్రను కానీ తీసుకుని ముందుగా పలుకుగా ఉడికించిన అన్నాన్ని ఒక పొరలా వేసుకోవాలి. దానిపై ఉడికించిన కీమాని వేసుకోవాలి. ఆపైన కుంకుమపువ్వు కలిపిన పాలను సగం పోసుకుని, ఆపై కొద్దిగా నిమ్మరసం వేసుకోవాలి. ఇదే పద్ధతిలో మళ్లీ పలుకుగా ఉడికించిన అన్నం, కీమా, పాలు వేసి చివరిగా తగినంత చికెన్ ఉడికించిన నీళ్ల పోసుకోవాలి. ఆవిరి బయటకు పోకుండా మూతపెట్టేసి తక్కువమంట మీద పదిహేను నిమిషాల పాటు ఉడికించుకుని దింపుకోవాలి. కుక్కర్‌ని నేరుగా మంట మీద పెట్టకుండా ఒక పాన్ పెట్టుకుని దానిమీద పెట్టుకుంటే అడుగు మాడకుండా బిర్యాని చక్కగా పొడిపొడిగా వస్తుంది.

## తవా కీమా...



**కావాల్సినవి :** కీమా-పావుకేజీ, ఉల్లిపాయ-ఒకటి, టమాటాలు-రెండు, కసూరీమేథీ-అరచెంచా, కారం-చెంచా, పసుపు-పావుచెంచా, అల్లంవెల్లుల్లి పేస్ట్- చెంచా, సన్నగా తరిగిన అల్లం-చెంచా, పిచ్చిమిర్చి-రెండు, జీలకర్ర-చెంచా, ఉప్పు తగినంత, గరంమసాలా-అరచెంచా, నూనె-.నాలుగు చెంచాలు.

**తయారీ:** పెనంగానీ, వెడల్పుగా, మందంగా ఉండే పాన్‌గానీ తీసుకుని అందులో రెండు పెద్ద చెంచాల నూనె పోసుకోవాలి. అది వేడెక్కిన తర్వాత అల్లం వెల్లులి పేస్ట్ వేసి అది పూర్తిగా వేగిన తర్వాత కీమా కూడా వేసి రంగు మారేంతవరకూ వేయించుకోవాలి. ఆ తర్వాత టమాటా ముక్కలు వేసి మూతపెట్టేసి మరో ఐదు నిమిషాల పాటు ఉడికించుకోవాలి. ఇప్పుడు ఉప్పు, పసుపు, కారం, కసూరిమేథి, జీలకర్రపొడి, గరంమసాలా పొడి వేసి పూర్తిగా కలిసేంతవరకూ వేయించుకోవాలి. ఆ తర్వాత ఉల్లిపాయముక్కలు, పచ్చిమిర్చి వేసి వేయించుకుని తగినన్ని నీళ్ల పోసి సన్నమంట మీద ఉంచి కీమాని పూర్తిగా ఉడికించుకోవాలి. చివరిగా సన్నగా తరిగిన అల్లం ముక్కలు పైన అలంకరించుకుంటే తవా కీమా రెడీ. పావ్ బ్రెడ్‌లకి కొద్దిగా బటర్ రాసి పెనంపై వేడిచేసి కీమాతో కలిపితింటే చాలా రుచిగా ఉంటాయి. ముంబయి స్ట్రీట్‌ఫుడ్ పావ్‌కీమా చాలా ప్రసిద్ధి. □

# మౌనంగా ప్రార్థించు చాలు

'**నన్ను పంపిన తండ్రి వానిని** ఆకర్షించితేనే గాని యెవడును నా యొద్దకు రాలేడు, అంత్యదినమున నేను వానిని లేపుదును' (యోహాను 6:44). నేటి భారతసమాజంలో క్రైస్తవులు మతమార్పిడులకు పాల్పడుతున్నారంటూ వారిని హింసిస్తూ, వేధింపులకు గురిచేస్తున్నారు. అక్రమ కేసులను పెట్టి, బెయిల్ రాకుండా చేస్తున్నారు. ప్రత్యేకంగా ఉత్తరభారతదేశంలో క్రైస్తవులు ఎన్నో హింసలగుండా పయనిస్తున్నారు. యేసుక్రీస్తు మతాన్ని స్థాపించేందుకు ఈలోకానికి రాలేదుకానీ, మార్గాన్ని, అనగా పరలోకరాజ్యాన్ని తెలిపేందుకు వచ్చాడు. అందుకే ఆయన 'మారుమనసు' పొందమని, అప్పుడు 'పరలోకంలో' మీకు చోటు లభిస్తుందని బోధించేవాడు. మతాన్ని స్థాపించేందుకు రాలేదు కానీ, జీవమార్గాన్ని తెలిపేందుకు వచ్చాడు.



ఇదే సూత్రాన్ని క్రైస్తవులు పాటిస్తున్నారు. యేసుక్రీస్తు మరణించి, పునరుత్థానమైన తర్వాత చివరిగా పరలోకానికి ఆరోహణమైవెళ్తున్నప్పుడు ఒకేఒక్క ఆజ్ఞను ఇచ్చాడు. 'మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి, తండ్రియొక్కకు, కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు...వారికి బోధించుడి' (మత్తయి 28:19,20) అన్నాడు. ఈ కార్యాన్ని దేవుడే జరిపి స్తున్నాడు. ప్రభువు తన 11మంది శిష్యుల ద్వారా ప్రపంచవ్యాప్తంగా సువార్తను వెదజల్లాడు. ఆనాటి నుంచి నేటివరకు, ఇక ముందు కూడా యేసుక్రీస్తు సత్యసువార్త ప్రకటించబడుతూనే ఉంటుంది. ఈ ప్రయత్నంలో క్రైస్తవులు ఎన్నో హింసలు అనుభవించక తప్పదు. క్రైస్తవులు ప్రభువు నిమిత్తం హతసాక్షులు కూడా అవుతున్నారు. భవిష్యత్తులో మరెన్ని కష్టాలు అనుభవించాలో తెలియదు. అన్నింటికీ సిద్ధపడే ఉండాలి. విశ్వాసులు హింసించబడే వారు తప్ప హింసలకు పాల్పడేవారు కాదు. దాడికి ప్రతిదాడి చేసేవారు కాదు. ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడేవారు క్షమించబడి, రక్షించబడాలనే తప్పన, ప్రార్థన ప్రతి క్రైస్తవుడిలోనూ ఉంటుంది. ఎక్కడ జీవం ఉంటుందో అక్కడ పోరాటం ఉంటుంది. యేసుక్రీస్తు, ఆయన వాక్యం రెండూ 'జీవం'గలవి కాబట్టే ఆదికాండం ఏదెనుతోటలో ఆదాముతో మొదలైన పోరాటం ప్రభువు రెండవరాకడవరకు కొనసాగుతూనే ఉంటుంది. కాబట్టి క్రైస్తవులు, విశ్వాసులు దాడికి ప్రతిదాడులకు పాల్పడకుండా, అన్నింటినీ భరిస్తూ మౌనంగా ప్రార్థించాలి. ప్రతివాడు 'రక్షించ'బడాలనే తప్పన మనలో ఉండాలి. అందుకు వారిపై మనకు ప్రేమ, సహనం అవసరం. ఇట్టి మనసుతో ముందుకు సాగిపోదాం.

**-పి.వాణిపుష్ప**

అంతర్వాణి

# తేలిగ్గా తరగొచ్చు..

ఉల్లి పాయ లేకుంటే ఒక్కరోజు గడవదు. కానీ ఉల్లిముక్కలను వేగంగా కోయాలంటే.. కొంచెం బెసికిపోతుంటుంది కదూ! అలా కదలకుండా ఉండేందుకు రూపొందించిందే 'ఆనియన్ కటర్ హోల్డర్'.కింద సూదులు, పైన హ్యాండిల్ ఉన్న ఈ చిన్న సాధ నాన్ని ఉల్లిపాయకు మధ్యలో గుచ్చితే.. స్థిరంగా ఉంటుంది. అప్పుడిక ముక్కలు చకచకా తరగొచ్చు.



**స్ట్రాస్పూన్ కావాలా...** కొబ్బరిబొండం, కూల్‌డ్రింక్ ఏది తాగాలన్నా స్ట్రా కావాల్సిందే. ప్లాస్టిక్‌తో తయారైన ఇవన్నీ పర్యావరణాన్ని పాడుచేసేవే. మరి స్ట్రా లేకుండా ఎలా తాగాలంటారా? స్టీల్ స్ట్రా కొనుక్కుంటే సరిపోతుంది. ఎంచక్కా కడిగి, మళ్లీ వాడుకోవచ్చు. ఇప్పుడు మరింత ఉపయోగపడేలా 'స్ట్రా కమ్ స్పూన్' కూడా వచ్చేసింది. ఇది పండ్లరసానికీ పనికొస్తుంది. అందులో పంచదార, నిమ్మరసం లాంటివి కలిపి మరీ తాగొచ్చు. ఇది చూసేందుకు ఆకుట్టుకునేలానూ ఉంది. □



# మేజర్ లీగ్‌లో వాషింగ్టన్ జైత్ర యాత్ర

## 42 పరుగుల తేడాతో టెక్సాస్ ఓటమి

## ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్ అద్భుత ప్రదర్శన

**ఢిల్లీ:** మేజర్ లీగ్ క్రికెట్-2024 టోర్నీలో వాషింగ్టన్ ఫ్రీడమ్ తమ జైత్ర యాత్రను కొనసాగిస్తోంది. డల్లాస్ వేదికగా శనివారం జరిగిన టెక్సాస్ సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 42 పరుగుల తేడాతో వాషింగ్టన్ ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వాషింగ్టన్ ఫ్రీడమ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 206 పరుగుల భారీ స్కోరు సాధించింది. వాషింగ్టన్ బ్యాటర్లలో కెప్టెన్ స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్ అద్భుతమైన హాఫ్ సెంచరీలతో చెలరేగారు. హెడ్ కేవలం 22 బంతుల్లోన 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 53 పరుగులు చేయగా, స్మిత్ 40 బంతుల్లోన 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 57 రన్స్ చేశాడు. వీరిద్దరితో పాటు, మాక్స్‌వెల్ 34 పరుగులు, ఫియోనార్ 33 పరుగులతో రాణించారు. సూపర్ కింగ్స్ బౌలర్లలో నూర్ అహ్మద్ మూడు వికెట్లు, బ్రావో రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం 207 పరుగుల భారీ లక్ష్య ఛేదనతో బరిలోకి దిగిన టెక్సాస్ సూపర్ కింగ్స్ 164 పరుగులకే ఆలౌట్ అయింది. వాషింగ్టన్ బౌలర్లలో రచిన్ రవీంద్ర 4 వికెట్లతో సత్తా చాటాడు. ఇక జస్‌దీప్ సింగ్, గ్లెన్ మాక్స్‌వెల్ తలా మూడు వికెట్లు పడగొట్టి సూపర్ కింగ్స్ పతనాన్ని శాసించారు. సూపర్ కింగ్స్ బ్యాటర్లలో కెప్టెన్ డుప్లెసిస్ 32 బంతుల్లో 55 పరుగులు, 5 ఫోర్లు, 5 సిక్స్‌లతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అలాగే క్లావెన్ సావాగ్ 23 బంతుల్లో 35 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో రాణించాడు. ఇక ఈ జట్టులో డెవాన్ కాన్వే 10 బంతుల్లోన 16 పరుగులు, అరోన్ హార్డై 13 బంతుల్లో 19 పరుగులు, జోషు ట్రంప్ 7 బంతుల్లోన 2 పరుగులు, మెర్క్యుస్ స్టోనీస్ 15 బంతుల్లో 16 పరుగులు, మిలింద్ కుమార్ 4 బంతుల్లో 2 పరుగులు, డ్వానే బ్రోవ 2 బంతుల్లోన 1 పరుగు, మహ్మద్ మోహసిన్ 7 బంతుల్లో 8 పరుగులు, నూర్ అహ్మద్ 5 బంతుల్లో 1 పరుగుతో పేలవ ప్రదర్శన చేశారు. చివరిగా జియా ఉల్ హక్ నాటౌట్‌గా 1 పరుగుతో నిలిచాడు. దీంతో సూపర్ కింగ్స్ 10 వికెట్లు నష్టానికి 164 పరుగులకే పరిమితమై చేతులెత్తేసింది.





# టీమిండియాకు అసిస్టెంట్ కోచ్‌లకై వేట

## నైట్ రైడర్స్ అభిషేక్, నెదర్లాండ్స్ టెన్‌కు అవకాశం

**ఢిల్లీ:** శ్రీలంక పర్యటనతో టీమిండియా ప్రధాన కోచ్‌గా మాజీ క్రికెటర్ గౌతం గంభీర్ ప్రస్థానం మొదలు కానుంది. శ్రీలంక పర్యటనలో భాగంగా అతడు భారత్ జట్టుకు మార్గనిర్దేశం చేయనున్నాడు. ఈ నెల 27వ తేదీ నుండి ఆరంభం కానున్న ద్వైపాక్షిక సిరీస్ నేపథ్యంలో గంభీర్‌కు సహాయక సిబ్బంది కూడా బాధ్యతలు చేపట్టనున్నారు. కోల్‌కతా నైట్ రైడర్స్‌లో గంభీర్‌తో కలిసి పనిచేసిన అభిషేక్ నాయర్, నెదర్లాండ్స్ మాజీ క్రికెటర్ టెన్ డస్కాటే టీమిండియా అసిస్టెంట్ కోచ్‌లుగా పనిచేయనున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా రాహుల్ ద్రవిడ్ హయంలో ఫీలింగ్ కోచ్‌గా పనిచేసిన టి దిలీప్ రీ ఎంట్రీ ఇవ్వనున్నట్లు సమాచారం. అయితే బౌలింగ్ కోచ్ విషయంలో మాత్రం ఇంకా చర్చలు కొలిక్కి వచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. దక్షిణాఫ్రికా మాజీ పేసర్ మోర్నే మోర్కెల్ భారత్ బౌలింగ్ కోచ్‌గా నియమితులయ్యే ఛాన్స్ ఉండటంతో అతని పేరు పరిశీలనలో ఉంది. కాగా మోర్నే మోర్కెల్ సైతం గౌతమ్ గంభీర్‌తో గతంలో కలిసి పనిచేశాడు. ల్నో సూపర్ జెయింట్స్ మెంటార్‌గా గౌతమ్ రెండేళ్లు సేవలు అందించాడు. ఆ సమయంలో మోర్నే మోర్కెలన కూడా లక్నో సిబ్బందిలో ఉండటం గమనార్హం. ఇక శ్రీలంక పర్యటనకు వెళ్లనున్న భారత్ జట్టుతో గంబీర్‌తో పాటు, దిలీప్, నాయర్ కూడా సోమవారం బయలు దేరనున్నట్లు తెలియవచ్చింది. టెన్ డష్కాటి మాత్రం తర్వాత జట్టుతో చేరనున్నాడు. కాగా టీమిండియా శ్రీలంకతో మూడు టీ 20, మూడు వన్డే మ్యాచ్‌లు ఆడనుంది. టీ 20 జట్టుకు సూర్యకుమార్ యాదవ్, వన్డే జట్టుకు రోహిత్ శర్మ సారథ్యం వహించనున్నారు.

# డబ్ల్యూ టెన్నిస్ టోర్నీ క్వార్టర్ ఫైనల్స్‌లోకి సహజ

**ఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య డబ్ల్యూ 75 టోర్నీలో భారత్ తరపున ఆడుతున్న తెలంగాణ క్రీడాకారిణి యామలపల్లి సహజ సింగిల్స్‌లో క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. అమెరికాలో జరిగిన ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో ప్రపంచ 318వ ర్యాంకర్ సహజ 6-3, 7-6 (7/5)తో ప్రపంచ 177వ ర్యాంకర్ అమెరికాకు చెందిన రెండో సీడ్ ఎలిజబెత్ మాండ్లిక్‌పై అద్భుతమైన ఆట తీరుతో విజయం సాధించింది. డబుల్స్‌లో భారత్ నుండి సహజ, జపాన్‌కు చెందిన మీరోకో కువాటా జోడీ సెమీ ఫైనల్స్‌లోకి చేరింది.

# ఒలింపిక్స్‌లో వీరిపైనే ఆశలు

## 10 పార్ (పతకాలు) నినాదంతో భారత్

## 3 విభాగాల్లో శిక్షణకై రూ.210 కోట్లు ఖర్చు

## ఒక్క నీరజ్ చోప్రాపై రూ.5.72 కోట్లు వ్యయం

**ఢిల్లీ:** ప్రపంచంలోనే అతి పెద్ద క్రీడా సంగ్రామానికి కౌంట్ డౌన్ మొదలైంది. ఇంకో ఐదు రోజుల్లో పారిస్ ఒలింపిక్స్ పోటీలు ప్రారంభం కానున్నాయి. ఆసియా క్రీడలు 2022లో కేంద్ర ప్రభుత్వం "ఈసారి 100 పార్' (ఈసారి 100 పతకాలు) అనే నినాదాన్ని ఇచ్చింది. ఇప్పుడు 2024 పారిస్ ఒలింపిక్స్ వంతు వచ్చింది. ఈ ఒలిపిక్స్ కోసం 'ఈసారి 10 పార్' అనే నినాదంతో పాల్గొంటోంది. టోక్యో ఒలింపికన్స్‌లో 7 పతకాలతో రికార్డు సృష్టించిన తర్వాత ఇప్పుడు భారత్ అథ్లెటిక్స్



లక్ష్యం 10 పతకాలు. ఈ నేపథ్యంలో తాజాగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఒక నివేదికను విడుదల చేసింది. దీనిలో టోక్యో ఒలింపిక్స్ తర్వాత పారిస్ సైకిల్ తయారీకి వివిధ క్రీడలు, ఆటగాళ్ల కోసం ఎంత ఖర్చు చేశారో వెల్లడించింది. దీని ప్రకారం అథ్లెటిక్స్ కోసం అత్యధికంగా రూ.96 కోట్లు ఖర్చు చేయగా, బ్యాడ్మింటన్‌కు రూ.72 కోట్లు, హాకీ ప్లేయర్లకు రూ.41.81 కోట్లు ఖర్చు చేసింది. ఈ మొత్తంతో పారిస్ ఒలింపిక్స్‌కు రెడీ అవుతున్న 5 గురు అథ్లెట్ల శిక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. ఒలింపిక్స్ సన్నద్ధత కోసం గత 3 ఏళ్లలో దాదాపు ప్రతీ అథ్లెట్‌పై భారత ప్రభుత్వం కోట్లు, లక్షలు ఖర్చు చేసింది. ఇందులో టోక్యో ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా అగ్రస్థానంలో ఉన్నాడు. ఇతనిపై మరోసారి భారీ అంచనాలు ఉన్నాయి. ఒలింపిక్స్ తర్వాత జరిగిన అనేక పెద్ద ఈవెంట్లలో పతకాలు సాధించాడు. అందుకే ఈ బల్లెం వీరుడిపై మరోసారి పెద్ద పెద్ద ఆశలు పెట్టుకుంది. ఈ మూడేళ్లలో నీరజ్‌కు విదేశాల్లో శిక్షణ, విదేశీ కోచ్, ఇతర అవసరాల కోసం రూ.5.72 కోట్లను వెచ్చించింది. ఇక బ్యాడ్మింటన్‌లో భారత్‌కు అతి పెద్ద ఆశాకిరణంగా నిలిచిన పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టిలకు పెద్ద మొత్తంలో ఖర్చు చేసింది. తాజాగా బీడబ్ల్యూఎఫ్ ర్యాంకింగ్స్‌లో నవంబర్-1 జోడీగా నిలిచి చరిత్ర సృష్టించిన సాత్విక్, చిరాగ్‌లకు విదేశాల్లో శిక్షణ, టోర్నీల్లో పాల్గొనడమే కాకుండా, విదేశీ కోచ్‌ల కోసం ఖర్చు చేసిన మొత్తం రూ.5.62 కోట్లు. అలాగే వరుసగా రెండు ఒలింపిక్స్‌లో రజతం, కాంస్య పతకాలు సాధించి అద్భుతాలు చేసిన స్టార్ షట్లర్ పీవీ సింధుకు ప్రభుత్వం భారీగానే ఖర్చు చేసింది. వరుసగా మూడో ఒలింపిక్స్‌లో పతకం సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా అవతరించాలని భావిస్తున్న ప్రభుత్వం జర్మనీలో శిక్షణ సౌకర్యాలతో పాటు, విదేశీ కోచ్, సహాయక సిబ్బందిని కూడా నియమించింది. ఇందు కోసం ప్రభుత్వం రూ.3.13 కోట్లను ఖర్చు చేసింది. కాగా గత ఒలింపిక్స్‌లో రజత పతకంతో దేశం ఒలింపిక్స్‌లో పతకాల పట్టికలో ఖాతా తెరచిన వెటరన్ వెయిట్ లిఫ్టర్ మీరాబాయి దాసుపై ఈ సారి కూడా పతకం సాధిస్తుందనే నమ్మకాలు ఉన్నాయి. అందుకే మీరాబాయికి అమెరికాలో శిక్షణతో పాటు, బయోమెకానికల్ పరికరాల వంటి ఖర్చుల కోసం ప్రభుత్వం రూ.2.74 కోట్ల రూపాయలు వ్యయం చేసింది. అలాగే 21 ఏళ్ల షూటర్ అనీష్ భన్వాలా ద్వారా గత రెండు వరుస ఒలింపిక్స్‌లో షూటింగ్ జట్టు వైఫల్యానికి ముగింపు పలకాలని భావిస్తోంది. ఒలింపిక్స్‌లో అరంగ్టేం చేయనున్న అనీష్‌కు వ్యక్తిగత కోచ్‌తో జర్మనీలో శిక్షణతో పాటు, మందుగుండు సామాగ్రి కొనుగోలులో సహాయంగా భారత్ ప్రభుత్వం రూ.2.41 కోట్ల రూపాయలను వెచ్చించింది. మరి ఈ ఒలింపిక్స్‌లో వీరంతా ఏ మేరకు పతకాలు తెస్తారనేది యావత్ భారత్ ఆతృతతో ఎదురు చూస్తోంది

# అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ లీగ్ ఖరారు

## 8 జట్లు 23 మ్యాచ్‌లు

**ఢిల్లీ:** అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ (యూటీటీ) లీగ్‌కు వేళయింది. దీనికి సంబంధించిన షెడ్యూల్



ఖరారైంది. చెన్నై జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం వేదికగా అగస్టు 22వ తేదీ నుండి సెప్టెంబరు 7వ తేదీ వరకూ ఈ అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ టోర్నీ జరగనుంది. ఈ టోర్నీలో మొత్తం ఎనిమిది జట్లు పాల్గొంటుండగా, 23 మ్యాచ్‌ల్లో ఇవి తలపడనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ గోవా ఛాలెంజర్స్ తమ తొలి మ్యాచ్‌లో జైపూర్ ప్యాట్రియాట్స్‌ను ఎదుర్కోనుంది. లీగ్‌లో స్టార్ ప్యాడర్లు శరత్‌కమల్, మనికా బత్రా, ఆకుల శ్రీజతో పాటు, బెర్నాండెటె, నినా మిత్లెహామ్, ఖాద్రి అరున లాంటి విదేశీ స్టార్లు పోటీ పడనున్నారు. కాగా ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. ఒక్కో పోరులో ఐదు మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇందులో పురుషుల, మహిళల సింగిల్స్ రెండేసి మ్యాచ్‌లు, ఒక మిక్స్‌డ్ డబుల్స్ మ్యాచ్‌లు జరగనున్నాయి.







Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.